## సాధారణ సర్వ సభ్య సమావేశపు నోటీసు

విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకుగాను **ది.13-11-2014 గురువారం** ఉదయం గం.10.30 ని.లకు విజయవాడ నగరపాలక సంస్థ సభా హాలు నందు జరుగును. కావున సభ్యులందరు హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము,
విజయవాడ, తేది: 05-11-2014.

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

## ఎ జెం డా

1/301- ది.06-08-2014 మరియు ది.07-08-2014న జరిగిన సాధారణ సర్వ సభ్య సమావేశము, ది.14-08-2014 ఉదయం గం.11.00లకు మరియు గం.11.30 ని.లకు జరిగిన ప్రత్యేక సర్వ సభ్య సమావేశము (కో- ఆప్టెడ్ మెంబర్ల ఎన్నిక) మరియు ది.24-09-2014న ఉదయం గం.10.30ని.లకు జరిగిన ప్రత్యేక సర్వ సభ్య సమావేశము (వార్డు కమిటీల నియామకము) మరియు గం.11.30 ని.లకు ప్రత్యేక సర్వ సభ్య సమావేశము (ప్రత్యేక కమిటీల నియామకము) ల తీర్మానములను ధృవీకరించుట గురించి.

2/302- విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని 122వ సెక్షన్ ననుసరించి వార్డు మెంబర్లచే వేయబడిన ప్రశ్నలు.

3/303- నగరపాలక సంస్థకు చెందిన గాంధీజీ మున్సిపల్ హైస్కూలు బిల్డింగ్ మొదటి అంతస్థు నందు గల 3720 చ.మీల స్థలములో గల 23 రూములు మరియు 6020 చ.మీల ఖాళీ స్థలమును B.R.G.K.S.V. Educational Society వారికి మహిళా కళాశాల నిర్వహించుటకుగాను ది.31-01-1991 నుండి 30-01-2016 వరకు 25 సంవత్సరముల లీజుకు కేటాయించబడినది (జి.ఓ.యం.యస్. నెం.299, ది.29-04-1993). సంవత్సరమునకు అద్దె రూ.27,020/-లుగా నిర్ణయింపబడి ప్రతి మూడు సంవత్సరములకు 33 1/3% పెంపుదలతో ప్రతి సంవత్సరము మార్చి 31 నాటికి చెల్లించవలసియున్నది. సొసైటీ వారు సకాలములో అద్దెలు చెల్లించుచున్నారు.

దరిమిలా ది.10-02-2011 తేదీ గల లేఖ నందు సెక్రటరీ B.R.G.K.S.V. Educational Society వారు నగరపాలక సంస్థకు చెందిన గాంధీజీ మున్సిపల్ హైస్కూలు బిల్డింగ్ మొదటి అంతస్థును 25వ సంవత్సరముల కాలమునకు వారికి లీజుకు కేటాయించి నారనియు, సదరు మొదటి అంతస్థు నందు 'గాంధీజీ మహిళా కళాశాల' ను 1991వ సంవత్సరములో ఏర్పాటు చేసినామనియు, జూనియర్ కాలేజిగా ప్రారంభించి తదుపరి డిగ్రీ మరియు పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సులను కూడా మహిళల కొరకు ప్రారంభించుట జరిగినదనియు తెలియజేయుచూ, సదరు కళాశాల లీజు ది.30-01-2016తో 25 సంవత్సరములు పూర్తి అగుచున్నందున, సదరు లీజు కాలము ముగియుచున్నది. కనుక, సదరు కళాశాల నిర్వహణ నిమిత్తము, సదరు లీజు కాలము ముగిసిన తదుపరి నుండి లీజుకాలమును మరియొక 25 సంవత్సరముల కాలమునకు పొడిగించవలసినదిగా కోరియున్నారు. సదరు అర్జీని అనుసరించి, నగరపాలక సంస్థ కౌన్సిలు వారు వారి తీర్మానము నెం.38, ది.04-03-2011 ద్వారా సదరు లీజు యింకనూ అమలులో ఉన్నందున మరియు కమీషనరుగారు కూడా కమిటీలో ఉన్నందున, మార్కెట్ విలువను దృష్టిలో ఉంచుకొని 2012 నుండి సంవత్సరమునకు లీజు అద్దెను రూ.5 లక్షలకు పెంచుటకు, మరియు మరియొక

25 సంవత్సరముల లీజు కొనసాగింపు కోరిన వారి వినతిని ప్రభుత్వము వారికి పంపుటకు తీర్మానించియున్నారు. అదేవిధముగా, సదరు తీర్మానము ననుసరించి ది.16-03-2011న గల లేఖ ద్వారా ప్రభుత్వము వారిని కోరుట జరిగినది. కానీ, సదరు తీర్మానములో నిర్ణయించిన విధముగా సదరు లీజుదారులు పెంచబడిన సంవత్సరపు అద్దె రూ.5 లక్షలు చెల్లించక, సదరు పెంపుదల వారి లీజు అగ్రిమెంటునకు విరుద్దమని, అగ్రిమెంటు ప్రకారము ప్రతి 3 సంవత్సరములకు 33 1/3% పెంపుదల చేయవలసియున్నదని, ఆ ప్రకారముగా వారు సంవత్సరము రూ.2,03,500/- మాత్రమే చెల్లించవలసియున్నదని, అభ్యంతరము తెలిపియున్నారు.

అందుమీదట, పై తీర్మానము ప్రకారము రూ.5 లక్షల అద్దెపై, చెల్లించవలసిన బకాయిలను చెల్లించవలసినదిగా నోటీసులు జారీ చేసిన మీదట, సదరు లీజుదారులు సమర్పించిన వివరణపై వ్యక్తిగత విచారణ జరిపిన మీదట, సదరు లీజుదారుతో జరిగిన అగ్రిమెంటు ప్రకారము 33 1/3% వంతు పెంపుదల మాత్రమే చేయవలసియున్నందున మరియు సదరు లీజుదారుడు అగ్రిమెంటు ప్రకారము వారి కళాశాలలో నగరపాలక సంస్థ పాఠశాలలో చదివిన విద్యార్ధులకు కేటాయించుటకు మరియు అగ్రిమెంటు ప్రకారము యివ్వవలసిన 25 శాతమునకు మించి కూడా సీట్లు కేటాయించుటకు అంగీకారము తెలిపియున్నారు. సదరు విషయమై సమగ్రముగా పరిశీలించిన మీదట, కౌన్సిలు తీర్మానము నెం.38, ది.04-03-2011 మరియు కౌన్సిలు తీర్మానము నెం.16, ది.20-12-2013 నందు నిర్ణయించబడిన సంవత్సరపు అద్దె రూ.5,00,000, అగ్రిమెంటు నందలి కండీషన్ నెం.4 నకు విరుద్దముగా ఉన్నందున, ఈ విషయమై అనవసరపు వివాదాలకు తావిచ్చినట్లు అవుతున్నందున, మరియు ప్రస్తుతము అమలులో ఉన్న జి.ఓ.యం.యస్.నెం.120 MA, 31-03-2011 ప్రకారము 25 సంవత్సరములు దాటి, లీజు కొనసాగింపునకు అవకాశము లేనందున మరియు సదరు ప్రస్తుత లీజు కాలపరిమితి ది.30-01-2016తో ముగియుచున్నందున, ఈ పరిస్థితులలో విషయము వివాదగ్రస్థం కాకుండా ఉండటానికిగాను, సదరు లీజు అద్దెను సంవత్సరమునకు ది.31-01-2012 నుండి ది.30-01-2015 వరకు అమలులో ఉండే విధముగా 33 1/3% పెంపుదల అమలుచేసి, రూ.2,03,500/-లుగా నిర్ణయించుటకుఊగాను, అనుమతి కోరుచున్న ఆఫీసు వారి సూచన చదవడమైనది.
(ఆర్.సి.ఎన్5-2632/91).

(కార్పోరేషన్ వారి తీర్మానము నెం.294, తేది: 07-08-2014 నందు వాయిదా వేయడమైనది)

4/304- శ్రీ జి.వి. నరసింహారావు, 23వ డివిజన్ కార్పోరేటరు గారు డా. బి.ఆర్. అంబేద్కర్ పార్కులో నిరుపయోగముగా పడి వున్న షెడ్‌ను ప్రజల అవసరార్ధం కర్మల భవనంగా ఉపయోగించుటకు మరియు స్దానిక ప్రజల అవసరాల కొరకు కేటాయించుట వలన కార్పోరేషన్‌కు ఆదాయం మరియు స్దానిక పేద ప్రజలకు అందుబాటులో వుండునని ప్రతిపాదించగా అందుపై కౌన్సిలు వారు తీర్మానము నెం.267, ది.07-08-2014 ప్రకారము ఆఫీసు రిమార్కులు కోరియున్నారు

అందుపై తెలియచేయునది ఏమనగా డా. బి.ఆర్. అంబేద్కరు పార్కునకు ప్రవేశ రుసుము ద్వారా పెద్దలకు రూ.10/- రూపాయలు పిల్లలకు రూ. 5/- రూపాయలుగా ప్రవేశము కల్పించుట జరుగుచున్నది. సదరు పార్కునందలి కోట ప్రత్యేక ఆకర్షణగాను మరియు ఒక సాంస్కృతిక కట్టడముగాను నిర్మించడమైనది. ఆ కోట ప్రారంభములో చిత్ర ప్రదర్శన శాలగా ఉండేది కాలక్రమేణా చిత్తర్వులు పాడైపోయి తీసివేయడమైనది. యిట్టి సాంస్కృతిక ప్రాధాన్యత కలిగిన కోటను కర్మల భవనముగా ఉపయోగించుట కాకుండా,

సందర్శకులకు మరింత ఆహ్లాదమును పిల్లలకు వినోదము కల్గించు నిమిత్తము పిల్లల ఆట పరికరములు ఏర్పాటు చేయవచ్చును

అందుపై తెలియచేయునది ఏమనగా గౌరవ హైకోర్టు మరియు సుప్రీమ్ కోర్టు వారి తీర్పుల ప్రకారము ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జి.ఓ.ఎమ్. ఎస్.No.72 ఎమ్.ఎ. ది: 20-02-2002 నందలి ఆదేశముల ప్రకారము పార్కు మరియు ఆట స్థలములుల కొరకు కేటాయించబడిన స్థలములను యితర ఉపయోగముల కొరకు మార్పు చేయరాదని ఉత్తర్వులు జారీచేసియున్నారు. తదుపరి గతములో కౌన్సిలువారు కూడా విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన పార్కు స్థలాలను కమర్షియల్ కాంప్లెక్స్‌ల నిర్మాణాలకు, బార్ రెస్టారెంట్ల నిర్మాణాలకు మరియు వ్యాపార సంబంధమైన లీజులకి కేటాయించరాదని కౌన్సిలు వారి తీర్మానం నెం.313, ది: 02-07-2010. ప్రకారము అమోదించియున్నారు

కావున సదరు పార్కునందలి కోటను కర్మలభవనంగా కేటాయించుటకు ప్రభుత్వ నిబంధనల ప్రకారము అవకాశము లేదని కౌన్సిలు వారి దృష్టినందుంచడమైనది.

ఆ ప్రకారము రిమార్కులతో వ్రాసిన ప్రియాంబులు కౌన్సిల్ వారి నిర్ణయము కొరకు వుంచడమైనది.

(Rc.H1-145257/14)

5/305- శ్రీమతి కె రమాదేవి, 12వ డివిజన్ కార్పోరేటరు గారు పటమట కృష్ణవేణి స్కూలు రోడ్డులో గల పాతూరి నాగభూషణం పార్కును పార్టీషన్‌చేసి షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేయవలసినదిగా ప్రతిపాదించగా అందుపై కౌన్సిలు వారి తీర్మానము నెం.181 ది: 07-08-2014 ప్రకారము ఆఫీసు రిమార్కులు కోరియున్నారు

అందుపై తెలియచేయునది ఏమనగా గౌరవ హైకోర్టు మరియు సుప్రీమ్ కోర్టు వారి తీర్పుల ప్రకారము ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జి.ఓ.ఎమ్. ఎస్.No.72 ఎమ్.ఎ . ది: 20-02-2002 నందలి ఆదేశముల ప్రకారము పార్కు మరియు ఆట స్థలముల కొరకు కేటాయించబడిన స్థలములను యితర ఉపయోగముల కొరకు మార్పు చేయరాదని ఉత్తర్వులు జారీ చేసియున్నారు. తదుపరి గతములో కౌన్సిలు వారు కూడా విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన పార్కు స్థలాలను కమర్షియల్ కాంప్లెక్స్‌ల నిర్మాణాలకు, బార్ రెస్టారెంట్ల నిర్మాణాలకు మరియు వ్యాపార సంబంధమైన లీజులకి కేటాయించరాదని కౌన్సిలు వారి తీర్మానం నెం.313, ది:02-07-2010 ప్రకారము అమోదించియున్నారు.

కావున సదరు గౌరవ సుప్రీమ్ కోర్టు వారి తీర్పు ననుసరించి ప్రభుత్వం వారు జారీ చేసిన ప్రభుత్వ నిబంధనల ప్రకారము పార్కులను షాపింగ్ కాంప్లెక్స్‌ల నిర్మాణమునకు కేటాయించుటకు అవకాశము లేదని కౌన్సిలు వారి దృష్టినందుంచడమైనది.

ఆ ప్రకారము రిమార్కులతో వ్రాసిన ప్రియాంబులు కౌన్సిల్ వారి నిర్ణయము కొరకు వుంచడమైనది. (Rc.H1-145258/2014)

6/306- శ్రీ యం.వి. సుబ్బారావు, సూపరింటెండెంట్‌గా విజయవాడ నగర పాలక సంస్థ యందు పనిచేయుచున్నారు. ది.01-07-2014న దాఖలు పరచిన అర్జీలో శ్రీ యం.వి.సుబ్బారావు, సూపరింటెండెంట్ తన యొక్క ఆరోగ్య పరిస్థితి మరియు వ్యక్తిగత కారణముల దృష్ట్యా విధులను సక్రమముగా నిర్వర్తించ లేకపోవుచున్నాననియూ, కావున ది.30-09-2014 నుండి స్వచ్ఛందముగా పదవి నుండి వైదొలగుటకు అనుమతించవలసినదిగా ఆఫీసువారిని కోరియున్నారు. అతని సర్వీసు పుస్తకము ననుసరించి వీరికి ది.31-12-2014 వరకు సర్వీసు యున్నది. ఆఫీసువారు వీరి యొక్క స్వచ్ఛంధ పదవీ విరమణ గురించి మరియొకసారి పునరాలోచించు కొనవలసినదిగా తెలియజేయట్మైనది. దరిమిలా వారు ది.24-07-2014న ఆఫీసు వారిచ్చిన నోటీసునకు తన స్వచ్ఛంద పదవీ విరమణ చేయుటకు నిశ్చయించుకొనియున్నానని, ది.30-09-2014 సాయంత్రము నుండి స్వచ్ఛంద పదవీ విరమణ చేయుటకు అనుమతించవలసినదిగా కోరియున్నారు.

కావున, కౌన్సిల్ వారి ముందుస్తు అనుమతితో శ్రీ యం.వి.సుబ్బారావు, సూపరింటెండెంట్‌ను ది.30-09-2014 సాయంత్రము నుండి స్వచ్ఛంద పదవీ విరమణ చేయడమైనది. సదరు ఆఫీసు వారు తీసుకొన్న చర్యను ర్యాటిఫై చేయుటకు వ్రాసిన ఆఫీసువారి సూచనను కౌన్సిల్ వారి ముందుంచడమైనది.

(Rc.C1-128699/2014)

7/307- ప్రభుత్వము జారీ చేసిన జి.ఓ.యం.యస్.నెం.198, ది.09-10-2014 లో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు మరియు మున్సిపల్ కార్పోరేషను ఉద్యోగులకు, కరువు భత్యము 71.904% నుండి 77.896% వరకు పెంచుతూ, ది.01-07-2014 నుండి 30-09-2014 వరకు ప్రావిడెంటు పండు ఖాతాలో జమ చేయుటకు మరియు ది.01-10-2014 నుండి నగదు రూపములో జీతముతో పాటు పెంచిన కరువు భత్యమును చెల్లించుటకు గాను సదరు జి.ఓను రికార్డు చేయు నిమిత్తము కౌన్సిలు వారి ముందుంచడమైనది.
(Rc.C1-111204/2010)

8/308- గవర్నమెంటు వారి ఉత్తర్వులు జి.ఓ.యం.యస్. నెం.199, ది.10-10-2014 నందు సూచించినట్లు డియర్‌నెస్ రిలీఫ్ 71.904% నుండి 77.896% వరకు పెంచుతూ, ది.01-07-2014 నుండి 31-08-2014 వరకు అరియర్సు చెల్లించుటకు మరియు సెప్టెంబరు 2014 పింఛనుతో చెల్లించవలసినదిగా సూచించడమైనది.

కావున గవర్నమెంటు వారి ఉత్తర్వులు జి.ఓ.యం.యస్.నెం.199, ది.10-10-2014 నందు సూచించినట్లు డియర్‌నెస్ రిలీఫ్ విజయవాడ నగర పాలక సంస్థలోని సర్వీసు పింఛనుదార్లు మరియు కుటుంబ పింఛనుదార్లకు వర్తింపు చేయుటకుగాను అనుమతి కొరకు మరియు రికార్డు నిమిత్తము కౌన్సిలు వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.C11-16603/2006)

**శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, 37వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-**

9/309- విజయవాడ నగరంలోని ప్రతి డివిజన్‌కు ఒక ప్రాథమిక వైద్య కేంద్రాన్ని ఏర్పాటుచేసి పేద మధ్య తరగతి ప్రజలకు వైద్య సేవలు త్వరితగతిన అందునట్లు తగు చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

10/310- విజయవాడ నగరంలోని ప్రతి డివిజన్‌కు అదనంగా 10 MV / SV ల్యాంపులు ఏర్పాటు చేయుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

11/311- నగరపాలక సంస్థ పరిధిలో మురికివాడల గుర్తింపుకు తాజా సర్వే జరుపుటకు, మురికివాడల అభివృద్ధికి తగు ప్రణాళికలు రూపొందించుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

12/312- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ కార్యక్రమాలు, పథకాలలో లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా జరిగే విధంగా ప్రజలకు బహిరంగంగా తెలిసే విధంగా తగు మార్గదర్శకాలను రూపొందించవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

13/313- నగరపాలక సంస్థ అధికారులకు కార్పోరేటర్లు యిచ్చిన ఫిర్యాదులు, లేఖలపై ఎప్పటికప్పుడు తీసుకొనే చర్యల వివరాలను రికార్డుచేసి ప్రతి రెండు నెలలకు ఒకసారి కార్పోరేటర్లకు తెలియపరిచే యంత్రాంగాన్ని, విధానాన్ని రూపొందించాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి షేక్ బీజాన్‌బీ, 36వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-**

14/314- 36వ డివిజన్ పరిధిలోని S.N.M.C. ఉర్దూ బాయ్స్ స్కూలులో స్లాబు పెచ్చులూడిపోయి కారుతోంది. ఈ వర్షా కాలంలో ఈ సమస్య మరింత పెరిగి పిల్లల చదువులకు తీవ్ర యిబ్బంది ఏర్పడే ప్రమాదముంది. కావున, తక్షణమే స్లాబుకు మరమ్మత్తులు చేయగలరు.

15/315- 36వ డివిజన్‌లో గతంలో మధిరవారి వీధిలోని కార్పోరేషన్ స్థలంలో పన్నుల వసూలు కేంద్రం ఉండేది. దానిని షుమారు ఐదు సంవత్సరముల క్రితం ఖాళీ చేశారు. కావున తక్షణమే స్థానికుల సౌకర్యార్థం ఆ స్థలంలో శాశ్వత పన్నుల వసూలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ప్రతిపాదించుచున్నాను.

16/316- 36వ డివిజన్ ఆరు పంపుల బావి వద్ద గతంలో మలేరియా పరీక్షా కేంద్రం ఉండెడిది. కాని కాలక్రమంలో దానిని తీసివేశారు. పారిశుద్ధ్య సమస్య తీవ్రంగా వున్న ఈ డివిజన్‌లో స్థానికుల ఇబ్బందుల దృష్ట్యా అదే ప్రదేశంలో శాశ్వత మలేరియా కేంద్రాన్ని ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

17/317- నగరంలో వైద్యపరంగా వి.యం.సి. వారు అందిస్తున్న సేవల్లో కీలకమైన ప్రాధమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేస్తున్న ఎ.ఎన్.యం.లు, హెల్పర్లు, ఆశా వర్కర్లు కనీస జీతాలు లేక అల్లాడుతున్నారు. ఎన్నో ఏళ్ళుగా పనిచేస్తున్న వారికి సైతం జీతాలు అత్యంత దిగువున వున్నాయి. కనుక వారికి కనీస వేతనాలు ఇచ్చేందుకు ప్రయత్నించాలని ప్రతిపాదించుచున్నాను.

18/318- 36వ డివిజన్ వించిపేట రెల్లి వీధి కొండ పైభాగమున గల అతి పెద్ద వాటర్ ట్యాంకుకు ఏ మాత్రం రక్షణ లేదు. దీనివల్ల అక్కడ అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయి. వేలాది మంది త్రాగు నీరును అందిస్తున్న ఈ ట్యాంకు నీరు ఈ కార్యక్రమాలవల్ల కలుషితమయ్యే ప్రమాదముంది. కావున, తక్షణమే ఈ వాటర్ ట్యాంకుకు రక్షణ గోడ నిర్మించి, గేటును ఏర్పాటుచేసి సిబ్బంది ఒకరిని ఉంచవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

19/319- 36వ డివిజన్ రెల్లి వీధి కొండ పైన దుర్గ గుడి వీధిలో గతంలో ఎన్నో ఏళ్ళ క్రితం నిర్మించి కాల క్రమేణా వాడుకలో లేక ప్రస్తుతం నిరుపయోగంగా వున్న రెండు వాటర్ ట్యాంకులు మెట్ల మార్గపు రోడ్డుకు అడ్డంగా వుండి స్థానికులకు యిబ్బందిగా వున్నాయి. ప్రస్తుతం ఏ మాత్రం ఉపయోగంలో లేని పై రెండు వాటర్ ట్యాంకులను తొలగించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

20/320- 36వ డివిజన్‌లో కల్వర్టులు అనేకం ధ్వంసమై, పాడైపోవటం వలన మురుగు నీటిపారుదల ఈ కల్వర్టుల వద్ద ఆగిపోతోంది. సదరు మురుగునీటి సమస్య ఈ ప్రాంతంలో కల్వర్టుల వద్దే ప్రారంభమౌతుంది. కావున, కల్వర్టులను మరమ్మత్తులు మరియు పున:నిర్మాణం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

21/321- 36వ డివిజన్ నైజాంగేటు సెంటర్‌లో మసీదు ఎదురుగా అవుట్ ఫాల్ డ్రైన్ ప్రక్కన గల ఖాళీ స్థలంలో గతంలో స్థానికులు షుమారు 20 వరకు బడ్డీకొట్టు పెట్టుకొని జీవనం సాగించేవారు. వాటిని గతంలో తొలగించారు. ప్రస్తుతం ఖాళీగా వున్న ఆ స్థలం ఆక్రమణలకు గురియగుతోంది. కావున ఆ ఖాళీ స్థలంలో మన వి.యం.సి. వారు స్థానికుల భాగస్వామ్యంతో కొట్లు నిర్మిస్తే, మన వి.యం.సి.కి ఆదాయం రావడంతోపాటు స్థానికులకు ఉపాధి దొరుకుతోంది.

**శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్, 14వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-**

22/322- ప్రతి డివిజన్‌లోని మహిళల కొరకు కుట్టు శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

23/323- నగరంలోని ప్రధాన రహదారుల నందు (రోడ్ల నందు) ఏర్పాటు చేసిన యు.జి.డి. మ్యాన్ హోల్స్‌ను రోడ్డులకు సమానముగా వుండే విధంగా తగు చర్యలు తీసుకొనవలసినదిగా ప్రతిపాదించడమైనది.

24/324- నగరంలోని వి.యం.సి. వారి గ్రంధాలయాలన్నింటికి కనీస సౌకర్యాలు కల్పించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

25/325- నగరంలోని వివిధ డివిజన్‌లలో గత కొంత కాలంగా AP Transco వారు మరియు వి.యం.సి. వారు వేసినటువంటి కొత్త విద్యుత్ స్థంభాలకు ఫిర్యాదుల కొరకు నెంబర్లు వేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

26/326- నగర పరిశుభ్రత కొరకు తక్షణం ప్లాస్టిక్ కవర్లు (ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్) వాడకాన్ని నిషేధించుటకు తగిన చర్యలు తీసుకొనవలసినదిగా ప్రతిపాదించడమైనది.

27/327- బంగారు తల్లి పథకంలో నగరపాలక సంస్థ ద్వారా స్వీకరించినటువంటి అర్జీదారులందరికీ త్వరితగతిన వారి బ్యాంకు ఖాతాలలో సొమ్ము జమచేసే విధంగా తగు చర్యలు తీసుకొనవలసినదిగా ప్రతిపాదించడమైనది.

28/328- స్వయం సహాయక సంఘాలలోని మహిళలు ఆర్థిక సుస్థిరత సాధించుటకు నగరపాలక సంస్థ స్వాధీనంలో ఉన్నటువంటి కళ్యాణ మండపాలు, కర్మల భవనాలు, కమర్షియల్ కాంప్లెక్స్‌లో వున్న కొన్ని షాపులు మరియు రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్నటువంటి రైతు బజారుల నందు, ప్రతి సంవత్సరం నిర్వహించుచున్న ఎగ్జిబిషన్‌ల నందు అవకాశం కల్పించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

29/329- నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో మహాప్రస్థానం వాహనం ఒకటి మాత్రమే వున్నది. ఈ వాహనం రోజూ అనాధ శవాలను తరలించడానికి మాత్రమే సమయం సరిపోవుచున్నందున మరో రెండు వాహనాలు (మహాప్రస్థానం) ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

30/330- నగరపాలక సంస్థ వెహికల్ డిపోలో మరుగునపడినటువంటి పాడైపోయినటువంటి వాహనముల స్థానంలో కొత్త వాహనాలు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

31/331- నగరపాలక సంస్థ పరిధిలో వున్నటువంటి కేంద్ర, రాష్ట్ర మరియు అనుబంధ సంస్థలతోపాటు కోర్టు వివాదాలలో వున్న ప్రైవేటు వ్యక్తుల ఆస్తుల నుంచి రావలసినటువంటి పన్నులను తక్షణం వసూలు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

32/332- స్వర్గీయ వై.యస్. రాజశేఖర్ రెడ్డి గారు స్వయం సహాయక సంఘాల మహిళల ఆపద మరియు ఆసరా కొరకు ప్రవేశపెట్టినటువంటి డా. వై.ఎస్.ఆర్. అభయ హస్తం పథకంలో కొత్తగా సంఘాలలో చేరినటువంటి మహిళలకు కూడా అవకాశం కల్పించవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ నగరపాలక సంస్థ ద్వారా తీర్మానంచేసి పంపించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

33/333- నగరంలోని స్లమ్ స్థాయి సమాఖ్యలుగా (S.L.F.) ఏర్పడినటువంటి అన్ని సమాఖ్యలకు సి.ఇ.యఫ్. (కమ్యూనిటీ ఎన్‌హ్యాన్స్‌మెంట్ ఫండ్) త్వరితగతిన వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

34/334- డా. వై.యస్.ఆర్. అభయ హస్తం పథకంలో సభ్యులుగా వున్న 60 సంవత్సరములు నిండినటువంటి మహిళలందరికీ త్వరితగతిన (పెన్షన్ ప్రారంభపు తేది) అభయ హస్తం పెన్షన్లు యిచ్చే విధంగా తగు చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదన.

35/335- 14వ డివిజన్‌లోని యస్.టి.పి. ద్వారా వచ్చేటటువంటి చెడు దర్గంధం మూలంగా గులాబితోట నుండి పుట్ట రోడ్డు వరకు ఉన్నటువంటి నివాసితులు అనారోగ్యబారిన పడుటయేగాక, వెండి, ఇత్తడి, రాగి, అల్యూమినియం సామాన్లు కూడ రంగుమారిపోవడం జరుగుతున్నందున సదరు దుర్గంధం నివారించడానికి మొక్కలు నాటవలసినదిగా ప్రతిపాదించడమైనది.

36/336- 24, 23, 22, 16, 15, 14 డివిజన్‌వాసుల వాడకపు నీరు మరియు రామలింగేశ్వరనగర్‌లోని యస్.టి.పి. నుండి విడుదల చేయబడిన నీరు కృష్ణా నదిలో చేరి చిన్న చిన్న గుంటలుగా ఏర్పడి మురుగు నీరు నిలువ వుండటం వలన అనేక రకాలైన వ్యాధులు ప్రబలుటయే కాకుండా భూగర్భ జలాలు కూడా కలుషితమవుతున్న కారణంగా కృష్ణానది నుండి వదలబడిన నీరు గుంటూరు జిల్లా వైపు పారుతున్నందున ఆ నీటి ప్రవాహాన్ని ఎడమ వైపుగా వున్న (ఉత్తర భాగం వైపు) ప్రాంతానికి పారే విధంగా తగు చర్యలు తీసుకొనవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, 37వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు</u>:-**

37/337- విజయవాడ నగరంలోని మహిళలు స్వయం సమృద్ధి గావించుటకు ప్రతి డివిజన్‌లో ఒక మహిళా కుట్టు మిషన్ శిక్షణా కేంద్రం ఏర్పాటు చేయుటకు, ఒక్కొక్క కేంద్రం నందు 2 కుట్టు మిషన్లు, ఒక టీచరుని నియమించి, టీచరుకి వేతనం నగరపాలక సంస్థ చెల్లించు విధంగా తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

38/338- విజయవాడ నగరంలోని ప్రతి డివిజన్ నందు నగరపాలక సంస్థకు చెందిన రీడింగ్ రూము ఒకటి చొప్పున ఏర్పాటుచేసి కనీసం 5 తెలుగు దిన పత్రికలు సప్లయ్ జరుపునట్లు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీ జాస్తి సాంబశివ రావు, 8వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు</u>:-**

39/339- 8వ డివిజన్ యందు గల న్యూ పి. అండ్ టి. కాలనీ 4వ రోడ్డు, డోర్ నెం.59A-6-11/3, రోడ్డునకు ఆ ప్రాంతమునకు అనేక సేవలు చేయుటయేగాక, ఆ ప్రాంత లేఅవుట్‌వేసి, ఆ ప్రాంత అభివృద్ధికి కృషిచేసిన శ్రీ వీరమాచనేని చంద్రశేఖరరావు గారు ది.16-01-2014న స్వర్గస్థులైనారు. ఆ ప్రాంత ప్రజల కోరిక మేరకు సదరు పి. అండ్ టి. కాలనీ 4వ రోడ్డుకు కీ.శే.వీరమాచనేని చంద్ర శేఖరరావు గారి పేరు పెట్టుటకు ప్రతిపాదించుచున్నాను.

40/340- 8వ డివిజన్ యందు గల గాయత్రీనగర్ ఒకటవ రోడ్డునకు, డోర్ నెం.59-12-6 నెంబరు గల వీధి, రోడ్డునకు ఇప్పటి వరకు ఎటువంటి పేరు లేదు. కావున సదరు రోడ్డునకు, ఆ ప్రాంతములో ప్రప్రధముగా ఇల్లు నిర్మించి, ఆ ప్రాంత అభివృద్ధికి గుణదల పంచాయితీ నుండి కృషిచేసినటువంటి వ్యక్తి అయిన శ్రీ రాయల సూర్య ప్రకాశరావు రోడ్డుగా పేరు పెట్టవలసినదిగా కోరుచున్నాను.

**<u>శ్రీ గుండారపు హరిబాబు, 26వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు</u>:-**

41/341- 26వ డివిజన్ పరిధిలోని నాలుగు స్తంభాల సెంటర్ వద్ద గల " పెరుమాళ్ళ కుటుంబరావు" రోడ్డు యొక్క మొదటి ఎడమ వీధికి గౌ. కీ.శే. శ్రీ గుండారపు సోమయ్య గారి పేరును ప్రతిపాదించుచున్నాను. (డోర్ నెం.1-3-48 టు 1-3-53).

**<u>శ్రీ యేదుపాటి రామయ్య, 28వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన</u>:-**

42/342- 28వ డివిజన్ నేతాజీ స్కూల్ రోడ్డులోని సగ భాగం వరకు మాత్రమే మంచినీటి పైపు లైను వేసినారు. అక్కడ ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. కావున మిగతా భాగం కూడా "మంచినీటి పైపు లైను" వేయాలని ప్రతిపాదన.

**<u>శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, 37వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన</u>:-**

43/343- విజయవాడ నగరపాలక సంస్థ 37వ డివిజన్ గొల్లపాలెం గట్టు మెయిన్ రోడ్డు విశాలంగా వుండుట వలన మోటారు వెహికల్స్ స్పీడుగా వచ్చి స్కూలు విద్యార్థులు ప్రమాదాలకు గురియగుచున్నారు. కావున, గొల్లపాలెం గట్టు ప్రాంతంలోని 1) ఆర్.సి.యం. స్కూలు ఎదుట, 2) అరుణా కాన్వెంట్ వద్ద, 3) సాయిబాబా గుడి వెనుక వైపు రోడ్డు నందు మరియు 4) మరిపిళ్ళ చిట్టి నగరపాలక సంస్థ ప్రాథమికోన్నత పాఠశాల వద్ద 4 ప్రాంతాలలో వెంటనే స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీమతి చోడిశెట్టి సుజాత, 17వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన</u>:-**

44/344- 17వ డివిజన్‌లో ఎక్కువ మంది ముస్లిమ్స్ వున్నారు. కాబట్టి ఈ వార్డులో "షాదిఖానా" ఇంత వరకూ లేదు కాబట్టి "షాదిఖానా" ఏర్పాటు చేయుటకు ప్రతిపాదన చేస్తున్నాను. షాదిఖానా కొరకు రావలసిన స్థలం పైడయ్య వీధి చివర బందరు కాలువ ఒడ్డున ఉన్నటువంటి స్థలము అనుకూలముగా వున్నది. కాబట్టి అధికారులు తనిఖీచేసి "షాదిఖానా" ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీ గుండారపు హరిబాబు, 26వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన</u>:-**

45/345- 29వ, 33వ డివిజన్‌లలో సితార జంక్షన్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వర్యులైన, శ్రీ నందమూరి తారక రామారావు గారి విగ్రహాన్ని ఏర్పాటు చేయటంకోసం, తన సొంత ఖర్చులతో ఏర్పాటు చేయటం కొరకు ఈ ప్రతిపాదనను ఆమోదించవలసినదిగా కోరుతున్నాను.

**<u>శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్, 14వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు</u>:-**

46/346- విజయవాడ నగరపాలక సంస్థలో పనిచేసేటటువంటి డ్వాక్వా, సి.యం.ఇవై. పారిశుద్ధ్య కార్మికులకు ప్రతి నెలా వారి వేతనములను వారి యొక్క వ్యక్తిగత బ్యాంకు ఖాతాలో జమ చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

47/347- 14వ డివిజన్‌లోని బందరు కాలువ కట్టకు ఎడమ ప్రక్కన వున్న గృహముల వారికి త్రాగునీటి కొరకు మంచినీటి పైపు లైను వేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

48/348-విజయవాడ నగరపాలక సంస్థలో పనిచేసేటటువంటి పారిశుద్ధ్య కార్మికులకు J.N.N.U.R.M.లో నిర్మించబడిన గృహములలో సొంత గృహ వసతి కల్పించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

49/349- విజయవాడ నగరంలో వున్నటువంటి వీధి వ్యాపారులకు (Street Vendors) వారి వ్యాపారానికి కావలసిన ఆర్థిక సహాయం అందించేందుకు తగు చర్యలు తీసుకొనవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీ భవకుమార్ బొప్పన, 3వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-**

50/350- క్రీస్తురాజపురం మీదుగా ప్రస్తుతము నడుస్తున్న ఎ.పి.ఎస్.ఆర్.టి.సి. సిటీ బస్సు క్రీస్తురాజపురం, పాత గుణదల పంచాయితీ ఆఫీసు, ఇ.ఎస్.ఐ. హాస్పటల్ మీదుగా రామవరప్పాడు రింగ్ వరకు వెళ్ళి, మళ్ళీ అదే రూటులో తిరిగి కాళేశ్వర రావు మార్కెట్ వరకు వెళ్తున్నందున క్రీస్తురాజపురం, పాత గుణదల పంచాయితీ ఆఫీసు ప్రజలు ఏలూరు రోడ్డులో ప్రయాణం చెయ్యాలంటే రెండు బస్సులు మారి కడు వ్యయ ప్రయాసలకు లోనుకావలసి వస్తున్నందున పై ప్రాంత ప్రజల సౌకర్యార్థం ఒక సిటీ బస్సును క్రీస్తురాజపురం, పాత గుణదల పంచాయితీ ఆఫీసు, ఏలూరు రోడ్డులోని ఎస్.ఆర్.ఆర్. కాలేజి, చుట్టుగుంట మీదుగా మార్కెట్, రైల్వే స్టేషన్‌కు వెళ్లునట్లు విద్యార్థులు మరియు ప్రజల సౌకర్యార్థం సిటీ బస్సు ఏర్పాటు చెయ్యవలసినదిగా విజయవాడ ఎ.పి.ఎస్.ఆర్.టి.సి. వారిని కోరుతూ తీర్మానించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి అవుతు శ్రీశైలజ, 59వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-**

51/351- మన విజయవాడ నగరములో ప్రముఖ కూడలిగా వున్న "ఏలూరు లాకులు" సెంటర్ నందు "శ్రీ లకిరెడ్డి బాలిరెడ్డి" గారి సహాయముతో భారత రాష్ట్రపతిగా సేవలందించిన మన తెలుగుతేజం "శ్రీ నీలం సంజీవ రెడ్డి" గారి విగ్రహం కార్పోరేషన్ వారు ఏర్పాటుచేసి దీనికి "నీలం సంజీవ రెడ్డి సర్కిల్" గా నామకరణం చేసినారు. కాని సరైన నిర్వహణ లేకపోవుట వలన కళాహీనంగా తయారు అయినది. కావున, దీనిని శుభ్రపరచి అందముగా తీర్చిదిద్దవలసినదిగా కోరుచున్నాను. మరియు అందరికీ తెలియజేసే విధముగా సర్కిల్ నందు "శ్రీ నీలం సంజీవ రెడ్డి సర్కిల్" అను బోర్డును ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

52/352- 59వ డివిజను కండ్రిక నందు షుమారు 20 సం.ముల క్రితం కరకట్టల వెంబడి నివసిస్తున్న వారికి పునరావాసం కల్పించుటకు NSC బోస్ నగర్ అను కాలనీని నిర్మించారు. కాలక్రమంలో ఇది శిథిలావస్థకు చేరుకొని నివాసయోగ్యంగా లేవు. వీటికి మరమ్మత్తుల నిమిత్తము హౌసింగ్ కార్పోరేషన్ నుండి రూ.19,500/-లు గవర్నమెంటు వారు శాంక్షన్ ఇచ్చియున్నారు. కానీ, ఎన్నికలు ఉన్నందున అవి నిలిచిపోయినవి. కానీ ఎన్నికలు అయిన తర్వాత కూడా ఇవి లబ్దిదారులకు చేరలేదు. కావున దీనిని మన కౌన్సిల్ నందు తీర్మానించి గవర్నమెంటుకు తిరిగి పంపి లబ్దిదారులకు తగు న్యాయం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ బుల్లా విజయ కుమార్, 50వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-**

53/353- విజయవాడ నగరపాలక సంస్థ 50వ డివిజన్‌లోని శ్రీ వెలగపూడి లక్ష్మణదత్తు నగరపాలక సంస్థ స్కూలు ప్రక్కన ఉన్న ఖాళీ స్థలాలలో ఖాళీగా ఉన్న బిల్డింగు నందు డివిజన్‌లోని మహిళలకు జీవనోపాధికి ఉపయోగపడు విధంగా మహిళా కుట్టు మిషన్ శిక్షణా కేంద్రం ఏర్పాటు చేయుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది.

54/354- విజయవాడ నగరం 50వ డివిజను FCI గోడౌన్ రోడ్డులో చెక్కపెట్టెలు తయారుచేయుచూ కొంతమంది నిరుపేద చేతివృత్తుల వారు జీవిస్తున్నారు. వారు నిత్యం పోలీసు డిపార్టుమెంటు వారిచే ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు. దీనివలన వారి జీవనోభృతికి ఆటంకాలు ఏర్పడుచున్నవి. కావున కేదారేశ్వరపేట రైతుబజారు ప్రక్కన ఖాళీ స్థలములో వారి వృత్తి నిర్వహించుకొనుటకు అవకాశం కల్పించుచూ వారికి అనుమతి ఇవ్వవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

55/355- విజయవాడ నగరపాలక సంస్థ 50వ డివిజన్‌లో ఉన్న అనేక వీధులలో సైడు కాలువలు నిర్మించి చాలా కాలము అయినది. శానిటరీ వర్కర్లు కాల్వలలో మురుగు తొలగించుటకు ఉపయోగించే కర్ర పారలు కూడా ఉపయోగించే వీలుకాని విధముగా చాలా చిన్నవిగా ఉన్నవి. మురుగునీరు సక్రమముగా ప్రవహించడం లేదు. కావున, 50వ డివిజన్‌లోని అన్ని వీధులలో సైడు కాలువలు వెడల్పు చేస్తూ తగిన రిపేరు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీ గోగుల వెంకటరమణా రావు, డిప్యూటీ మేయరు గారి ప్రతిపాదన:-</u>**

56/356- విజయవాడ నగర కార్పొరేషన్‌లో అర్బన్ హెల్త్ సెంటర్స్ 22 ఉన్నవి. అందులో 5 సెంటర్లు నేషనల్ రూరల్ హెల్త్ మిషన్ వారి ఆధ్వర్యములో నడుచుచున్నవి. మిగిలిన 17 సెంటర్లు కూడా N R H M కేంద్ర ప్రభుత్వం టేకప్ చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్, 14వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-</u>**

57/357- ప్రతినెలా ఇచ్చేటటువంటి వృద్ధాప్య, వితంతు, వికలాంగ, అభయహస్తం పెన్షన్లను VMC సిబ్బంది ద్వారా ఇచ్చేటట్లు తగు నిర్ణయం తీసుకొనవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీమతి చోడిశెట్టి సుజాత, 17వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-</u>**

58/358- విజయవాడ రాజధాని కాబోవుతున్న తరుణంలో 17వ డివిజన్‌లో ఉన్నటువంటి వి.యం.సి. గెస్ట్ హౌస్‌ని ఆధునీకరించి కార్పోరేషన్‌కి ఆదాయం వచ్చే విధంగా తగిన చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీమతి పి.ఝాన్సీలక్ష్మి, 18వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-</u>**

59/359- విజయవాడ నగరపాలక సంస్థ 18వ డివిజన్‌లోని B.S.R.K. మున్సిపల్ కార్పోరేషన్ హైస్కూలు నందు మధ్యాహ్నం భోజన పథకం అమలుకు వంట గది నిర్మాణం చేయకపోవడం వలన మరియు ప్రహరీ గోడ లేక తీవ్ర ఇబ్బందిగా ఉన్నది. కావున వెంటనే వంట గది నిర్మాణం మరియు మెయిన్ గేటు ఎదుట ప్రహరీ గోడ నిర్మాణం చేయవలసినదిగాను మరియు గ్రౌండు నందు మెరక చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, 37వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-</u>**

60/360- విజయవాడ నగరంలో ముఖ్యమైన వ్యాపార కూడలి ప్రాంతాలలో మహిళలకు మరుగుదొడ్ల సౌకర్యం ఏర్పాటు చేయాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీ షేక్ ఆసిఫ్, 40వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-</u>**

61/361- 40వ డివిజన్ మహంతీపురం, కృష్ణవేణి మార్కెట్టు వెనుక వైపు వున్న మస్తాన్ వీధి, తదితర వీధులలో సైడు డ్రైన్స్ లోపల వాటర్ పైపు లైన్లు కూడా ఉండుట వలన చెత్త పేరుకుపోయి మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తున్నది. సిల్టు కూడా విపరీతంగా పేరుకున్నది. కావున, వెంటనే పై తెల్పిన వీధులలో సిల్టు తొలగించడంతోపాటు వాటర్ పైపులను సైడ్ డ్రైన్స్ నుండి మార్పు చేయుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి సుకాషి సరిత, 34వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-**

62/362- 34వ డివిజన్‌లో వడ్డివారి వీధి కొండ ప్రాంత పై భాగమున వున్నటువంటి శివకోటి నరసింహాచారి రిజర్వాయరు వద్ద అపరిశుభ్రముగా వున్నది. ఆ రిజర్వాయరు ప్రాంగణములో అసాంఘిక కార్యక్రలాపాలు జరుగుచున్నవి. కావున, రిజర్వాయరుకు వాచ్‌మెన్ ఏర్పాటు చేయుట, వేరొక మోటరు రూము కూడా ఏర్పాటు చేయుట, కాంపౌండ్ వాల్ ఎత్తు పెంచుట, రిజర్వాయరు పరిసర ప్రాంతములలో చెట్లు పెరుగుచున్నందున వాటిని తొలగించి సిమెంటు ఫ్లోరింగ్ చేయవలసినదిగా ప్రతిపాదన.

**శ్రీమతి చెన్నుపాటి ఉషారాణి, కో-ఆప్షన్ మెంబర్ గారి ప్రతిపాదన:-**

63/363- విజయవాడ తూర్పు నియోజక పరిధిలోని అనేక డివిజన్లకు కృష్ణా వాటర్ రావటం లేదు. దాదాపు పటమట, ఎల్.ఐ.సి. కాలనీ, ఫన్ టైమ్స్, గాయత్రీ నగర్ మిగతా పటమట ప్రాంత ప్రజలకు సాల్ట్ వాటర్ (బోర్) డ్రింకింగ్ వాటర్‌గా వస్తున్నందువలన ఇబ్బంది పడుతున్నారు. కావున మనకు గంగిరెద్దుల దిబ్బ దగ్గర వాటర్ ట్యాంక్ త్వరలో ఉపయోగములోనికి రానున్నది. దాని నుండి కృష్ణా వాటర్ (స్వీట్ వాటర్) ఇవ్వవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి పైడిమాల సుభాషిణి, 41వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-**

64/364- విజయవాడ నగరపాలక సంస్థ 41, 48, 50 డివిజన్ల యందు యస్.సి., యస్.టి., పేద వర్గాలకు చెందిన ప్రజలు ఎక్కువగా నివసిస్తున్నారు. ఈ 3 డివిజన్‌ల యందు కూడా స్లమ్ ప్రాంతంగా కూడా వున్నది. పేద ప్రజలు తరచూ అనారోగ్యంనకు గురియగుచున్నారు. హాస్పిటల్స్ కూడా అందుబాటులో లేవు. కావున 41వ డివిజన్ బాపిస్టుపాలెం నగరపాలక సంస్థ స్కూలు వద్ద ఉన్న ఖాళీ బిల్డింగ్ నందు అర్బన్ హెల్త్ సెంటర్ ఏర్పాటు చేయుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

65/365- విజయవాడ నగరపాలక సంస్థ 41వ డివిజన్ సి.కె. రెడ్డి రోడ్డులో నూతనంగా నిర్మించిన ఏలూరు లాకుల వద్ద స్థలంలో నూతనంగా పార్కు నిర్మాణం చేపట్టవలసినదిగా మరియు డివిజన్ ప్రజలకు బట్టలు ఉతికేందుకు ఉపయోగపడు విధంగా బట్టలు ఉతికే రేవుగా దోభిఖానా నిర్మాణం చేయుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీ జాస్తి సాంబశివ రావు, 8వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-**

66/366- సున్నపు బట్టీల సెంటరు నుండి నేషనల్ హైవే ని కలుపు 5 & 13 బస్ రూట్ యందు గల క్రాస్ రోడ్స్ కల్వర్టులు అన్ని లోతు తక్కువ. ఇరుకుగా ఉండటం వలన మురుగు నీటిపారుదల లేక ఏమాత్రం చిన్న వర్షం వచ్చినా రోడ్డు మొత్తం బురదమయం అవుతున్నది. శానిటరీ వర్కర్లు సిల్టు తీయటానికి కూడా వీలులేకుండా వున్నది. కావున, దీనిని పునర్‌నిర్మాణం కావించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి బండి నాగేంద్ర పుణ్యశీల, 48వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-**

67/367- ఒకప్పుడు సందర్శకులతో కళకళలాడుతూ ఉండే నగర పార్కులు (రాజీవ్ గాంధీ పార్కులు, కె.ఎల్. రావు పార్కు, రాఘవయ్య పార్కు, అల్లూరి సీతారామరాజు పార్కు) నేడు ఆహ్లాదవిహీనంగా సందర్శకులను నిరాశకు గురిచేస్తున్నాయి. ప్రస్తుతం నగర పరిధిలో వున్న ఉద్యానవనములు దేనికీ పనికిరాకుండా ఆహ్లాదం పంచలేని స్థితిలో వున్నాయి. సందర్శకుల నుండి టిక్కెట్ల రూపంలో ఆదాయం వసూలు చేస్తున్నాయే గాని పార్కుల అభివృద్ధి విషయంలో నగరపాలక సంస్థ ఏ మాత్రం దృష్టిసారించటం లేదు. కనుక తక్షణమే ఈ పార్కులను పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

68/368- విజయవాడ భవానీపురంలో కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ సంస్థ ఆధ్వర్యంలో రీజనల్ సైన్స్ సెంటర్ నిర్వహిస్తున్నారు. ఈ సెంటర్ నందు థర్డ్ డైమెన్షనల్ (త్రీడీ) థియేటర్ నిర్మించుటకు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేయబడిన రూ.80 లక్షల నిధులున్నవి. రీజనల్ సైన్స్ సెంటర్ 2 ఎకరాల స్థలంలో సుమారు 90 సెంట్ల స్థలం థియేటర్ నిర్మాణమునకు కేటాయించబడినది. కాని నిర్మాణ పనులు చేపట్టకపోవడం వలన నిధులు దుర్వినియోగపడు స్థితి వున్నది.

రాష్ట్రం విడిపోయి రాజధాని ఏర్పాటు అంశం మన విజయవాడ చుట్టూ కేంద్రీకృతమై వున్న సందర్భములో "త్రీడీ థియేటర్" కు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ నిధులు సద్వినియేగపరచుకొని నిర్మాణం పూర్తి చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, 37వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-</u>**

69/369- విజయవాడ భవానీపురంలో కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజి సంస్థ ఆధ్వర్యంలో రీజనల్ సైన్స్ సెంటర్ నిర్వహించబడుచున్నది. ఈ సెంటర్ నందు కేంద్ర ప్రభుత్వ నిధులు రూ.80 లక్షలతో థర్డ్ డైమెన్షనల్ (త్రీడీ) థియేటర్ నిర్మించుటకు కేటాయించినది. పర్యావరణం, శాస్త్ర సాంకేతిక రంగాలకు చెందిన అంశాలతో కూడిన 3D చిత్రాల ద్వారా సాంకేతిక నైపుణ్యం పెంపొందించవచ్చును. రీజనల్ సైన్స్ సెంటర్‌కు చెందిన 2 ఎకరముల స్థలములో షుమారు 90 సెంట్ల స్థలము థియేటర్ నిర్మాణమునకు కేటాయించబడి నిధులు మంజూరు చేయబడియున్నవి. కానీ, నిర్మాణపనులు చేపట్టకపోవడం వలన నిధులు దుర్వినియోగపడు స్థితి ఉన్నది. రాష్ట్రం విడిపోయి రాజధాని ఏర్పాటు అంశం మన విజయవాడ నగరం చుట్టూ కేంద్రీకృతమై ఉన్న స్థందర్భములో 3D కేంద్ర ప్రభుత్వ నిధులు సద్వినియోగపరచుకొని థియేటర్ నిర్మాణం పూర్తి చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీమతి బండి నాగేంద్ర పుణ్యశీల, 48వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-</u>**

70/370- 48వ డివిజను పరిధిలో సి.కె.రోడ్డులో గల తమిళ్ స్కూలు ప్రహరీగోడను ఆనుకొని ఉన్న స్థలం ఆక్రమణల దిశగా అన్యాక్రాంతం అవుతున్నది. ఆ స్థలం నగరపాలక సంస్థదే కాబట్టి అక్కడ చిన్నపాటి షాపింగ్ కాంప్లెక్సు ఏర్పాటు చేస్తే నగరపాలక సంస్థకు ఆదాయం తెచ్చిపెట్టినవారమౌతాము. రోడ్లపై వ్యాపారము నిర్వహించేవారు ఆ షాపులను వినియోగించుకొని పన్నులు మరియు అద్దె రూపములో ఆదాయము అందించగలరు. కావున తక్షణమే అక్కడ జరుగుతున్న ఆక్రమణలు అరికట్టి నగరపాలక సంస్థకు సంబంధించిన స్థలాన్ని అన్యాక్రాంతం కాకుండా తగుచర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించడమైనది.

71/371- విజయవాడ నగర పరిధిలో గల సి.కె.రోడ్డులో ఉన్నటువంటి బాబూజగజ్జీవన్‌రామ్ ఉద్యానవనానికి కేటాయించబడిన స్థలం నిరుపయోగముగా పడి ఉన్నది. 48, 41 డివిజన్ వాసులకు ఆ స్థలములో వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసినట్లయితే ఆ ప్రాంత ప్రజలకు మేలు చేసినవారమవుతాము. ఈ ప్రాంత ప్రజలు BRTS రోడ్డు నందు వాకింగ్ చేయుటవలన పలు ప్రమాదాలు సంభవిస్తున్నాయి. కావున ఈ ఉద్యానవనమును సుందరీకరణ చేసి వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

72/372- విజయవాడ నగరంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేయబడిన BRTS రహదారిని కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మించటం జరిగినది. రహదారులపై సాయంత్రం అవగానే అంధకార పరిస్థితి ఉంది. వీధి దీపములు వెలుగక ప్రయాణీకులు ఇబ్బందులకు గురి అగుచున్నారు. యాక్సిడెంట్లు అవుతున్నాయి. క్షతగాత్రులుగా కొందరు మిగిలిపోతుంటే,

కొందరు మరణిస్తున్నారు. దీనికితోడు BRTS రోడ్డు డ్వైడర్‌ని ఆనుకొని చిన్నచిన్న వ్యాపారాలు పెరిగిపోతున్నాయి. ఫుట్‌పాత్ మీద ప్రజలు నడవడానికి యిబ్బంది మాత్రమే కాక రోడ్డ మీద నడవడం వలన ప్రమాదాలు సంభవిస్తున్నాయి. యింతేకాక నాలుగు రోడ్ల కూడలి (సీతన్నపేట గేటు, ఫుడ్ జంక్షను, రోకళ్లపాలెం జంక్షను, పడవుల రేవు జంక్షను) లలో పోలీసుల పర్యవేక్షణ లేనందువలన పలు దుర్ఘటనలు ఎదురవుతున్నాయి. జీబ్రా లైన్సు, రేడియం స్టిక్కర్లను ఏర్పాటుచేసి ప్రమాదాలు తగ్గించే దిశగా తగు చర్యలు చేపట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, 37వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-**

73/373- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన వివిధ పాఠశాలల్లో మరుగుదొడ్లు సక్రమంగా వినియోగించుటకు తగిన రీతిలో మంచిగా లేకపవడం, కొన్ని పాఠశాలల్లో మరుగుదొడ్లు లేకపోవడం వలన బాల బాలికలు చాలా ఇబ్బందులుపడుచున్నారు. మరుగుదొడ్లు ఉన్నాగాని వాటర్ సదుపాయం లేకపోవడం, సెప్టిక్ ట్యాంకులు సకాలంలో క్లీనింగ్ చేయకపోవడం, ప్రతి రోజు శుభ్రపరచుటకు సిబ్బందిలేని పరిస్థితులు వంటి సమస్యలతో చాలా దయనీయ పరిస్థితులకు బాలికలు గురియగుచున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో బాల బాలికలకు వేరు వేరుగా మరుగుదొడ్లు నిర్మించాలని 2014 మే 9వ తేదీన సుప్రీం కోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.

కావున, నగరపాలక సంస్థకు చెందిన అన్ని రకాల పాఠశాలల్లో కూడా బాల బాలికలకు అవసరమైన మరుగుదొడ్లు నిర్మాణం చేయాలని, పనిచేయని మరుగుదొడక్లు పూర్తి స్థాయిలో రిపేర్లు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి చెన్నుపాటి ఉషారాణి, కో-ఆప్షన్ మెంబర్ గారి ప్రతిపాదన:-**

74/374- మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, అకృత్యాల నివారణకు కేంద్ర ప్రభుత్వము నిర్భయ కేంద్రాలను (50) ఏర్పాటు చేయాలని నిర్ణయించిన సందర్భములో విజయవాడ పార్లమెంటు సభ్యులు, కేంద్ర మంత్రివర్యులను కలసి విజయవాడ నగరములో నిర్భయ కేంద్రమును ఏర్పాటు చేయవలెనని విజ్ఞప్తి చేయగా, దానికి మంత్రివర్యులు ఆమోదము తెలిపి విజయవాడలోనే మొట్టమొదటి నిర్భయ కేంద్రమును ప్రారంభిస్తామని తెలియజేసిన సందర్భముగా విజయవాడ నగరములో నిర్భయ కేంద్రానికి నగరపాలక సంస్థ వారు స్థల సేకరణ అందరికి అంటుబాటులో ఉండే విధముగా స్థల సేకరణ చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి బండి నాగేంద్ర పుణ్యశీల, 48వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-**

75/375- విజయవాడ నగరం రాజధానిగా ప్రకటించిన సందర్భములో నగరాన్ని అభివృద్ధి చేయవలసిన బాధ్యత నగరపాలక సంస్థపై వున్నది. ముఖ్యంగా బహిరంగ మూత్ర విసర్జన నిర్మూలనఅంటూ గతంలో ఏర్పాటు చేయబడిన మొబైల్ టాయిలెట్స్ ఏ విధంగా విఫలం అయ్యాయో ప్రజాధనం ఎంత దుర్వినియోగం చేశామో అధికారులకు ప్రజలకు తెలుసు కాబట్టి తమిళనాడులో అమలవుతున్న "నమ్మా" టాయిలెట్స్ తరహాలో మన నగరంలో "అవర్" టాయిలెట్స్‌గా ఏర్పాటు చేయబోతున్న సందర్భములో వీటినైనా పటిష్టంగా ఏర్పాటుచేసి ప్రజాధనం దుర్వినియోగం అవకుండా చూడాలని ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి చెన్నుపాటి ఉషారాణి, కో-ఆప్షన్ మెంబరు గారి ప్రతిపాదన:-**

76/376- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో గల 59 డివిజన్ల నందు గతంలో నిర్వహించిన విధముగా టైలరింగ్ మరియు డ్రెస్ మేకింగ్ కేంద్రాలను ప్రారంభించుట గురించి ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి గుర్రం కనకదుర్గ, 30వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

77/377- 30వ డివిజనులోని కె.ఎల్.రావు పార్కు వద్ద గల సిండికేట్ బ్యాంక్ కాలనీ నందు గల ప్లాట్లలో పిచ్చి మొక్కలు, చెట్లు విపరీతంగా పెరిగి అసాంఘిక కార్యకలాపాలు జరుగుచున్నవి. ప్లాట్ల యజమానులకు నోటీసులు ఇచ్చి వీటిని తొలగించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, 37వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

78/378- విజయవాడ నగరంలో వీధి వ్యాపారులు, వివిధ చిరు వ్యాపారులు నిర్వహించే వారికి సుప్రీమ్ కోర్టు 2013వ సంవత్సరములో నిర్దేశించిన ఆదేశాల ప్రకారం సర్వేచేసి గుర్తింపు కార్డులు యివ్వాలని చిరు వ్యాపారులు వారి జీవనోపాధికి ఆటంకం లేనివిధంగా వ్యాపార లైసెన్సులు మంజూరు చేయాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీ ఆత్కూరి రవి కుమార్, 45వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

79/379- విజయవాడ నగరములోని ఇంటింటికీ ఉన్న మంచినీటి పంపుల కనెక్షన్స్‌కు ఒక్కొక్క ఇంటిలో ఒక్కటి మాత్రమే పాడ్ వుండగా ఆ కనెక్షను రెండు పాడ్‌లుగా చూపిస్తే వాటర్ బిల్లులను రెండు కనెక్షన్స్ వున్నట్లుగా బిల్లులు పంపుతున్నారు. దీనివలన ప్రజలు పన్నులు కట్టకుండా పెండింగ్ పడుచున్నాయి. అటువంటి కనెక్షన్స్ ఉన్న బిల్లులు ఒక పంపుకు మాత్రమే పన్ను వేయవలసినదిగా కోరినప్పుడు సంబంధిత అధికారి వెరిఫైచేసి దీనిని సరిచేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్, 14వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

80/380- 14వ డివిజను నందు గత 5 సంవత్సరాలుగా ప్రతినెలా పొందుతున్నటువంటి వృద్ధాప్య, వితంతు, వికలాంగ, అభయహస్తం లబ్ధిదారుల జాబితా నుండి అకారణంగా తొలగించినటువంటి వారికి పెన్షన్లు మంజూరు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

81/381- విజయవాడ నగరంలో ప్రతినెలా ఇచ్చేటటువంటి వృద్ధాప్య, వితంతు, వికలాంగ, అభయహస్తం, పెన్షనుదారుల పేర్లు, అడ్రసులు (చిరునామాలు) డివిజనులలో పొరపాట్లు లేకుండా తగు చర్యలు తీసుకొనవలసినదిగా ప్రతిపాదించడమైనది.

82/382- 14వ డివిజను నందు గత 5 సం.లుగా ప్రతినెలా ఇచ్చేటటువంటి వృద్ధాప్య, వితంతు, వికలాంగ, అభయహస్తం పెన్షన్లను యిచ్చే విధంగా తగు చర్యలు తీసుకొనవలసినదిగా ప్రతిపాదించడమైనది.

83/383- విజయవాడ నగరంలోని చిరు మరియు వీధి వ్యాపారులను D&O ట్రేడ్ లైసెన్సుల ఫీజుల నుంచి మినహాయించి గుర్తింపు కార్డులు మంజూరు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

84/384- 14వ డివిజనులో ఉన్నటువంటి మల్టీ పర్పస్ బిల్డింగ్ ఎదురుగా ఉన్న ఖాళీ స్థలం నందు శుభకార్యములు చేసుకొనుటకు వీలుగా షెడ్‌ను నిర్మించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, 37వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

85/385- విజయవాడ నగరపాలక సంస్థ జనన-మరణ రిజిస్ట్రేషన్ చేయబడిన రికార్డు డేటా కొంత తెలుగు, మరికొంత ఇంగ్లీషులలో ఉన్నవి. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు 2013 నుండి జనన-మరణ సర్టిఫికేట్స్ జారీ చేయు విధానమును "మీ సేవ" కేంద్రాల ద్వారా నిర్వహించుచున్నారు. "మీ సేవ" నుండి ప్రతి సర్టిఫికేట్ ఇంగ్లీషులో రికార్డు చేసి ఇవ్వబడుచున్నవి. తెలుగులో డేటా ఉన్న జనన-మరణ సర్టిఫికేట్స్‌ని "మీ సేవ" నందు తీసుకొనుటకు తలిదండ్రుల పేర్లు, హాస్పిటల్ పేరు తప్పుగా రికార్డు అయి ఇవ్వబడుచున్నారు. ఈ తప్పులు దొర్లిన సర్టిఫికేట్స్ మరలా సరిచేయుటకు నోటరీ, అఫిడవిట్, కరక్షన్ అప్లికేషన్‌పై ఇద్దరు గెజిటెడ్ హోదా కలిగిన అధికారులచే అటెస్ట్ చేయించి, ఫీజు చెల్లించాలంటే షుమారు రూ.500/-లు అదనంగా ఖర్చు భరించవలసి వస్తుంది. దీనికి కారణం నగరపాలక సంస్థ జనన-మరణ రికార్డు కొంత తెలుగులో ఉన్న డేటాని ఇంగ్లీషులో అనువాదం చేసి "మీ సేవ" కు అప్రూవల్ చేయకపోవడం లోపంగా ఉన్నది. కావున, జనన-మరణ సర్టిఫికేట్స్ పొందుటకు నగర ప్రజలపై పడుచున్న అదనపు భారం నుండి విముక్తి కొరకు వెంటనే నగరపాలక సంస్థ జనన-మరణ రిజిస్ట్రేషన్ రికార్డులో ఉన్న తెలుగు డేటా మొత్తం ఇంగ్లీషులో మార్పు చేయుటకు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీ సిద్దెం నాగేంద్ర రెడ్డి, కో- ఆప్షన్ మెంబర్ గారి ప్రతిపాదన:-**

86/386- విజయవాడ నగరపాలక సంస్థ నందు గత 24 సం.ముల నుండి ఎన్.ఎం.ఆర్స్.గా పనిచేయుచూ, ప్రభుత్వము వారిచే జారీ చేయబడిన G.O.Ms.No.823 ననుసరించి, టైమ్ స్కేల్సు అనగా పే + డి.ఏ. ది.28-11-2008 నుండి డ్రా చేయుచున్నారు. పై తెల్పిన వారందరూ నేటికి పే + డి.ఏ. మాత్రమే డ్రా చేయుచున్నారు. G.O.Ms.No.10 Finance (P.C.1) Dept., Dt.06-01-2014 ప్రకారము 2010 రివైజ్డ్ పే స్కేల్స్ డ్రా చేయుచున్న వారందరికీ "బేసిక్ పే" పై 27% ఇంటీరియమ్ రిలీఫ్ జనవరి, 2014 నుండి చెల్లించవలసినదిగా ప్రభుత్వము వారు పై ఉత్తర్వుల నందు తెలియజేసినారు.

పై ఉత్తర్వుల ననుసరించి, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పోరేషన్ మరియు ఒంగోలు మున్సిపల్ కార్పోరేషన్‌ల యందు పనిచేయుచున్న టైమ్ స్కేల్ ఉద్యోగులకు I.R. 27% వర్తింపజేసియున్నారు. అదే విధముగా విజయవాడ నగరపాలక సంస్థలో పనిచేయుచున్న టైమ్ స్కేలు ఉద్యోగులకు అనగా పే + డి.ఏ. డ్రా చేయుచున్న వారందరికీ I.R. 27% పై ఉత్తర్వుల ననుసరించి జనవరి, 2014 నుండి చెల్లించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, 37వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

87/387- విజయవాడ నగరంలోని మూడు శాసనసభా నియోజక వర్గాల పరిధిలో ఒక్కొక్క నియోజక వర్గానికి ఒక మహా ప్రస్థానం వాహనం చొప్పున ఉచిత సేవలు అందించునట్లు నగరపాలక సంస్థ గానీ, నగరంలోని వివిధ స్వచ్ఛంద సంస్థలు లేక దాతల ద్వారా 3 వాహనాలు ఏర్పాటు చేయుటకు తగు చర్యలు చేపట్టాలని కోరుచూ ప్రతిపాదించడమైనది.

88/388- విజయవాడ వన్‌టౌన్ 37వ డివిజన్‌లోని ఆయుర్వేద హాస్పిటల్ 35, 36, 34 మరియు 38 డివిజన్ల మధ్య ప్రాంతంలో ఉన్నది. ఈ ఐదు డివిజన్లలో ముస్లిం, క్రిస్టియన్, ఇతర బి.సి., ఎస్.టి తరగతులకు చెందిన నిరుపేద, మధ్య తరగతి ప్రజలు ఈ ఆయుర్వేద హాస్పిటల్ ఉపయోగించుకొనుచూ ఉచితసేవలు పొందుచున్నారు. కానీ ఈ హాస్పిటల్‌కి నగరంలోని వేరే హాస్పిటల్ డాక్టరుగారు అప్పుడప్పుడు వచ్చి విధులు నిర్వహించడం వలన ఈ ఐదు డివిజన్లకు చెందిన ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుచున్నారు. కావున, 37వ డివిజన్‌లోని

ఆయుర్వేద హాస్పిటల్‌నకు పూర్తి కాలం సేవలు అందించుటకు ఒక పర్మినెంటు డాక్టరు గారిని నియమించునట్లు తగు చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్, 14వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

89/389- విజయవాడ నగరంలో సామాజిక పెన్షన్ల మంజూరులో అవసరం-అర్హత ఆధారంగా మాత్రమే పరిగణలోనికి తీసుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీ జాస్తి సాంబశివరావు, 8వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

90/390- విజయవాడ నగరములో అనేక ప్రాంతములలో ఆస్తి పన్ను, నీటి పన్ను, ఖాళీ స్థలముల పన్ను విషయములలో అనేక తప్పులతో నోటీసులు ఇవ్వటం జరుగుచున్నది. మరియు అండర్ గ్రౌండు డ్రైనేజి విషయములో గతంలో క్లోసెట్స్‌కి డబ్బులు చెల్లించిననూ, చాలా ఇళ్లకి అండర్ గ్రౌండు డ్రైనేజి ఛార్జీలు విధించబడటం లేదు. ఇటువంటి తప్పులన్నింటినీ సరిచేయుటకు ప్రతి డివిజన్ యందు రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేయవలసినదిగా కోరుచూ ప్రతిపాదించడమైనది.

**శ్రీ కాకు మల్లిఖార్జున యాదవ్, 44వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

91/391- 44వ డివిజను నందలి భానునగర్ వాసులు షుమారు 35 సం.లుగా నివాసం ఉంటున్నారు. వారు కొంతభాగం రైల్వే స్థలంలోనూ, కొంతభాగం ప్రయివేటు వ్యక్తుల స్థలాలలోనూ స్థిరనివాసం వుంటున్నారు. రైల్వేవారు పదే పదే నోటీసులు ఇస్తున్నారు. షుమారు 40 ఇళ్లకు తెలుగుదేశం ప్రభుత్వంలోనే పట్టా యిచ్చియున్నారు. మిగిలినవారికి కూడా పట్టా యిప్పించి డివిజనులోని భానునగర్ వాసులకు న్యాయం చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి బండి నాగేంద్ర పుణ్యశీల, 48వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

92/392- విజయవాడ నగర పరిధిలో గల 48, 41, 50 డివిజన్లకు కలిపి అనుసంధానంగా ఒకటే ఆరోగ్యకేంద్రం (P.H.C) వుంది. దాదాపుగా 30,000 పైగా జనాభా దీన్నిపైనే ఆధారపడి ఆరోగ్య అవసరతలు తీర్చుకుంటున్నారు. అయితే ఒక డాక్టరు, తదితర ఎ.ఎన్.ఎమ్.లు, మెడికల్ కిట్స్, ఆషా వర్కర్లను ఏర్పాటు చేశాము కానీ అత్యంత కీలకమైనటువంటి CAB ఫెసిలిటీని ఏర్పాటు చేయడం మరిచాము. కావున ఆరోగ్యపరమైన బ్లడ్ టెస్టులు చేయించుకోవడానికి G.G.H. వరకు వెళ్లవలసి వస్తోంది. కనుక, ఒక చిన్నపాటి లాబ్‌ను ఏర్పాటు చేసినట్లయితే 30,000 మంది ప్రజలకు మేలు చేసిన వారం అవుతామని తెలుపుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్, 14వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

93/393- పెన్షన్లకు నిర్ణయించే కమిటీలో డివిజన్ స్థాయిలో మరియు నగరపాలక సంస్థ స్థాయిలోనూ ప్రజా ప్రతినిధులతో పాటు నగరపాలక సంస్థ ఉద్యోగులు మరియు ఇతర సభ్యులు రాజకీయ పార్టీల కార్యకర్తలు లేకుండా పూర్తి పారదర్శకతతో ఉండే విధంగా తగు చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీ కాకు మల్లిఖార్జున యాదవ్, 44వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

94/394- కళలకు, కళాకారులకు, కళాపోషకులకు నిలయం అయిన మన విజయవాడ నగరంలో ఉన్న ఒకే ఒక్క వేదిక తుమ్మలపల్లి కళాక్షేత్రం. పెరిగే నగర అవసరాల దృష్ట్యా రెంట్లను మరియు యూజర్ ఛార్జీలను పెంచుట ఆనందదాయకమే; కారణం కళలతోపాటు కమర్షియల్ వారు ప్రవేశించి అనేక రకాల మీటింగ్ మతపరమైన కార్యక్రమాలు నిర్వహించుచున్నారు. వాళ్ల వద్ద

ఎంత రెంటు వసూలు చేసినా వారికి ఏ విధమైన ఇబ్బంది లేదు. కానీ తుమ్మలపల్లి క్షేత్రయ్య గారి ఆశయం కళాక్షేత్ర నిర్మాణం యొక్క ఉద్దేశం కేవలం నాటకాలు, నాటికలు, శాస్త్రీయ, నృత్య, సంగీత ప్రదర్శనలు ఉచితంగా ప్రదర్శించి విజయవాడ నగర ప్రజలకు ఊరట కలిగించి అందరికీ కళల ద్వారా మంచి పెంచే రిజిష్టర్డ్ అయిన కళా సంస్థలకు మాత్రమే కూచిపూడి, భరతనాట్యం, మరియు సాంఘిక, పౌరాణిక, నాటక, నాటికలకు ఉచితంగా ప్రదర్శన ఇచ్చేవారికి మాత్రమే రూ.2,000/- రెంటుగా నిర్ణయించి కళలను ప్రోత్సహించాలని ప్రతిపాదించడమైనది.

**శ్రీ కాకు మల్లిఖార్జున యాదవ్, 44వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

95/395- విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ గెస్ట్‌హౌస్ నందు సరియైన సౌకర్యములు లేనందున కార్పోరేటర్స్ మరియు ఇతరులకు కూడా పూర్తిస్థాయిలో ఉపయోగపడుట లేదు. నగరం అభివృద్ధి చెంది, నక్షత్రాల హోటల్స్‌తో విలాసవంతమైన సౌకర్యములు కలిగియున్నందున, మన గెస్ట్‌హౌస్‌ను ఉపయోగించుటకు ముందుకు రావటం లేదు. కనుక, కార్పోరేటర్ అనుమతి పత్రాన్ని యిచ్చినవారికి రూ.500/-లు గాను ఇతరులకు రూ.1,000/-లుగాను నిర్ణయించి అన్ని రూములకు A.C. లు బిగించి అందుబాటులోకి తేవటం వలన గెస్ట్ హౌస్‌ను మరింత ఉపయోగములోనికి తీసుకురావాలని సూట్ రూమ్‌లకు రూ.2,000/-లు గా నిర్ణయించి కార్పోరేటర్‌లకు రూ.1,000/- లు అనుమతి పత్రాన్ని ఇచ్చు విధముగా ప్రతిపాదించడమైనది.

96/396- బాపు, రమణలు మన సంస్కృతికి, చిత్రలేఖనానికి, సినిమా రంగానికి, స్నేహబంధానికి ప్రతిరూపాలుగా తెలుగుజాతి గర్వించదగ్గ మహనీయులుగా వెలుగొందినందున భావితరాలకు ఆదర్శవంతులుగా నిలువగలిగిన వీరి విగ్రహాలను కళలకు, కళాకారులకు నిలయమైన తమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రం నందు ప్రతిష్ఠించుటకు పూర్తిగా స్వచ్ఛంద సంస్థల సహకారంతో నిర్మించుటకు దాతలు ముందుకు వచ్చినారు. కనుక జాతి గర్వించదగ్గ వీరిరువురి విగ్రహాల ప్రతిష్ఠకు అనుమతి కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి చెన్నుపాటి ఉషారాణి, కో-ఆప్షన్ మెంబరు గారి ప్రతిపాదనలు:-**

97/397- విజయవాడ నగరపాలక సంస్థలో కొండ ప్రాంతములు (కొండలు) ఎక్కువగా ఉండి వాటిపై ప్రజలు నివసించుచున్నారు. అవి రెవెన్యూ డిపార్టుమెంటుకి సంబంధించినవి అయినా వారికి మనము అంటే అక్కడ ఇళ్లు కట్టుకుని నివసించేవారికి మన నగరపాలక సంస్థ తరపున వాటర్, ఎలక్ట్రిసిటీ, డ్రైన్స్, శానిటేషను అన్ని సదుపాయములు కల్పిస్తున్నాము. ఇంకా కొండలపైకి ఇళ్లు పెరగకుండా చూడవలసిన బాధ్యత మన కార్పోరేషన్ మీద కూడా ఉంది. ఎందుకంటే మనకి ప్లెయిన్ ల్యాండ్స్ కన్నా హిల్ ఏరియా మెయిన్‌టెనెన్స్ కాస్ట్ డబుల్ అవుతుంది. కనుక, యింకా యిళ్లు పెరగకుండా కొండల మీద గట్టిగా చర్యలు తీసుకొనవలసినదిగా కోరుచున్నాము. మన కార్పోరేషన్ తరపున మనము యిప్పుడు ఉన్నటువంటి ఏరియాని మించి పైకి యిళ్లు పెరగకుండా నోటీసు బోర్డు ఏర్పాటు చేయవలసినదిగా కోరుచున్నాము.

98/398- విజయవాడలో 59 డివిజన్లలో చెత్త ఎత్తివేసిన తరువాత ప్రతి రోజు bleaching చల్లి, silt ని నిరంతరము తీసే విధముగా ఏర్పాట్లు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

99/399- విజయవాడ నగరములో నాలుగు రోడ్ల కూడలిలో వున్న అవసరము అయినచోట్ల interlink roads కి speed breakers వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

100/400- విజయవాడ నగరము నందు వాతావరణ కాలుష్యంను తొలగించి పచ్చదనము పెంచే విధముగా స్వచ్ఛంధ సంస్థలు, Educational Institutions, వ్యాపార వర్గాలను involve చేసి విజయవాడ నగరమును మొక్కలు ఎక్కువగా పెంచే విధముగా ఒక బృహత్తర కార్యక్రమము చేపట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

101/401- నగరపాలక సంస్థ majority స్కూల్సు నందు toilets సరిపడా లేవు. కనుక toilets కు కావలసిన water supply చేసి sintex tank లు ఏర్పాటుచేసి స్వచ్ఛ భారత్‌లో భాగముగా పిల్లలకు మనబడి పరిసరాలు పరిశుభ్రత మీద అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి పిల్లలను involve చేసి వారి పరిసరాలను పరిశుభ్రపరచుకొనుటకు వీలుగా చేయమని ప్రతిపాదించడమైనది.

102/402- మన నగరపాలక సంస్థ స్కూల్సు నందు 5 years complete అయితే కనుక మనము students ని admit చేసుకొనుట లేదు. దీనివలన 3 1/2 సం.ములు నిండిన పిల్లలను private schools లో జాయిన్ చేస్తున్నారు. దీని వలన elementary schools లో admissions మనకి తక్కువగా వుంటున్నది. కాబట్టి మన Corporation Schoolsలో కూడా Private Schools మాదిరిగా attach చేసిన యెడల ఈ elementary schools లోనే ఒక గది అంగన్‌వాడీకి ఏర్పాటు చేసినచో అంగన్‌వాడీ పిల్లలు elementary schools లో join అవుతారు. కాబట్టి elementary strength మెరుగవుతుంది. అంగన్‌వాడీ కేంద్రమును elementary schools లో ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీ సిద్దెం నాగేంద్రరెడ్డి, కో-ఆప్టెడ్ మెంబరు గారి ప్రతిపాదన:-</u>**

103/403- నగరపాలక సంస్థ పరిధిలో ఆస్తి పన్ను, ఇతర పన్నుల చెల్లింపుదారులకు శాశ్వత ఫొటో గుర్తింపు కార్డులు గాని, లేక పాస్‌పోర్టు సైజు పుస్తకం రూపములో కాని, రూపొందించి అందులో పూర్తి వివరములు అనగా యజమాని పేరు, ఫొటో గృహ స్వభావం, ఇంటి విస్తీర్ణం, మంచి నీటి కుళాయిలు, క్లోజెట్ల సంఖ్య గృహ వినియోగమా? వాణిజ్యమా? మొదలగు పూర్తి సమాచారముతో ఆధార్ కార్డుతో లింక్‌చేసి, కాల పరిమితి నిర్ణయించి, ఆలోపుగా ప్రతి ఒక్క పన్ను చెల్లింపుదారునికి ఫొటో గుర్తింపు కార్డులేక పాస్ పోర్టుసైజ్ పుస్తక రూపంలో అందజేయుటకు ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీమతి చెన్నుపాటి ఉషారాణి, కో-ఆప్టెడ్ మెంబరు గారి ప్రతిపాదన:-</u>**

104/404- 8వ డివిజన్‌లో పాత 5వ నెంబరు రూట్‌లో గల సైడ్ డ్రైన్స్‌లోకి 7వ డివిజన్‌లో కొండ మీద waste water వచ్చుచున్నది. దీని వలన 8వ డివిజన్‌లోని side drains లో మురుగు పేరుకుపోయి చిన్నపాటి వానకు ప్రజలకు ఇబ్బంది కలుగుతుంది. దోమలు విపరీతంగా పెరిగి ప్రజలకు ఇబ్బందిగా వుంది. 7వ డివిజన్ నుండి వచ్చు water ని Ramesh Hospital వైపు వెళ్లు side drains లోకి మళ్లించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీ చెన్నుపాటి గాంధి, 13వ వార్డు కార్పోరేటర్ గారి ప్రతిపాదనలు:-</u>**

105/405- 13వ డివిజన్ ప్రగతి నగర్, శ్రీరామ్ నగర్, వెల్ఫేర్ అసోసియేషన్ వారు గతంలో అనేకసార్లు మెయిన్ రోడ్డులోని టర్నింగ్ వద్ద గల నిరుపయోగంగా వున్న B.S.N.L. షెడ్డును తొలగించమని కోరియున్నారు. దీనిని తొలగించకపోవటం చేత రోడ్డు టర్నింగ్‌లో వుండుట వలన ప్రమాదాలు జరుగుచున్నవి. గతములో అనేకసార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువచ్చిననూ ఎటువంటి చర్యలు చేపట్టలేదు. కావున తక్షణమే ఆ B.S.N.L. షెడ్డు

(నిరుపయోగంగా వున్నది) ను తొలగించవలసినదిగాను, తదుపరి రోడ్డు నిర్మాణం చేపట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

106/406- 13వ డివిజన్‌లోని బృంధావన్ కాలనీలో నగరపాలక సంస్థకు సంబంధించి వున్నటువంటి అపార్టుమెంటులను త్వరగా అద్దెలకు ఇచ్చే విధంగా నోటిఫికేషన్ విడుదల చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి చెన్నుపాటి ఉషారాణి, కో-ఆప్టెడ్ మెంబరు గారి ప్రతిపాదన:-**

107/407- విజయవాడలో 36వ డివిజనులో నైజాంగేటు వద్ద పశ్చిమనియోజకవర్గము లోని మురుగునీరు అక్కడికి వచ్చి నిల్వ ఉండటంవలన చిన్న వర్షమునకు కూడా నీరు రోడ్డుమీద చేరటం వలన అక్కడ ప్రజలు యిబ్బంది పడుచున్నారు. కాబట్టి సమస్యను వెంటనే పరిష్కరించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీ చెన్నుపాటి గాంధి, 13వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

108/408- 13వ డివిజన్‌లోని జమ్మి చెట్టు సెంటర్ రోడ్డులోని ఇరు ప్రక్కల ఔట్ ఫాల్ డ్రైన్ లేనందున వర్షం వచ్చినపుడు జమ్మి చెట్టు సెంటర్ సిద్దార్ధ పబ్లిక్ స్కూల్ ముందు రోడ్డు వర్షపు నీటితో నిండిపోయి ప్రజలకు ఇబ్బందికరంగా వున్నది. కనుక జమ్మి చెట్టు సెంటర్ నుండి బందరు రోడ్డు P.V.P. Complex వరకు ఇరు ప్రక్కల ఔట్ ఫాల్ డ్రైన్ నిర్మించి ఆ నీరును వై.వి. రావ్ హాస్పిటల్ ముందుగా వున్న డ్రైన్‌లో కలిపి సమస్యను పరిష్కరించవలసినదిగా ప్రతిపాదన.

**శ్రీమతి చెన్నుపాటి ఉషారాణి, కో-ఆప్టెడ్ మెంబరు గారి ప్రతిపాదన:-**

109/409- పటమట సెంటర్ Circle-3 కార్యాలయము ముందు బందరు రోడ్డు facing లో వున్న ఏరియాని అభివృద్ధి చేయవలసినదిగా ప్రతిపాదన.

**శ్రీ గుండారపు హరిబాబు, 26వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

110/410- బిల్ కలెక్టరు పోస్టులను వర్కింగ్ ఎరేంజ్‌మెంట్ నియామకముల వలన దళారుల ప్రమేయము పెరిగి నగరపాలక సంస్థకు ఆర్ధికముగా నష్టం కలిగే పరిస్థితులు ఏర్పడుచున్నవి. ప్రజలు ఈ దళారుల వలన ఇబ్బందులకు గురిఅవుచున్నారు. కావున, బిల్ కలెక్టర్ పోస్టులను అర్హత కలిగిన రికార్డు అసిస్టెంటు స్థాయి ఇతర శాశ్వత ప్రాతిపదికన నియమించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ చెన్నుపాటి గాంధి, 13వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-**

111/411- 13వ డివిజన్‌లోని ఈనాడు ఎదురు సంక్రాంతి హోటల్ మార్కెటయ్ హోటల్ వర్క్‌మెన్‌పేట వరకు వర్షపు నీటితో ప్రజలకు ఇబ్బందికరంగా వుంటుంది. కనుక వర్క్‌మెన్ పేట వద్ద వున్న చిన్న కల్వర్టును బందరు రోడ్డు క్రాస్ చేస్తూ కృష్ణవేణి స్కూల్ ప్రక్కన డ్రైన్‌లో కలుపుటకు తగు చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి బుగతా ఉమామహేశ్వరి, 56వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-**

112/412- 56వ డివిజన్ నగర శివారులలో వున్నందున, అభివృద్ధి చెందుతున్న ప్రాంతంగా వున్నందున, డివిజన్‌లో అనేక ఖాళీ స్థలాలు వున్నవి. ఆ ఖాళీ స్థలాలలో విపరీతంగా పిచ్చి మొక్కలు, తుమ్మ చెట్లు పెరిగి అడవిని తలపిస్తున్నవి. అంతే కాక చుట్టు ప్రక్కల వారి వాడకం నీరు ఖాళీ స్థలాలలోచేరి మురికికూపాలుగా మారి దోమలకు నిలయాలుగా మారినవి. తక్షణమే

ఆ ఖాళీ స్థలాల యజమానులకు నోటీసులు యిచ్చి వాటిని మెరక చేయటమే కాక, నగరపాలక సంస్థ వారు కూడా ఆ స్థలాలను స్వాధీనము చేసుకొని, చెట్లు తొలగించి మెరక చేయుటకు అవసరమైన చర్యలు చేపట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ చెన్నుపాటి గాంధి, 13వ వార్డు కార్పోరేటర్ గారి ప్రతిపాదన:-**

113/413- 13వ డివిజన్‌లోని బృంధావన్ కాలనీలో నగరపాలక సంస్థకు చెందిన షుమారు 2000 చ.గజముల స్థలము కలదు. ఈ స్థలము అన్యాక్రాంతము కాకుండా, ఈ 2000 చ.గజముల స్థలములో బహుళ అంతస్థుల భవనమును నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి చెన్నుపాటి ఉషారాణి, కో-ఆప్టెడ్ మెంబరు గారి ప్రతిపాదన:-**

114/414- పురాతనమైన రాజగోపాలచారి మార్కెట్టు కాంప్లెక్సు పడగొట్టు దాని స్థానములో నూతనముగా కొత్త కాంప్లెక్సు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదన.

**శ్రీ గుండారపు హరిబాబు, 26వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

115/415- భవానీపురం లారీ స్టాండు ద్వారా నగరపాలక సంస్థకు ఏ విధమైనటువంటి ఆదాయం లేనందున మరియు లారీలు నిలుపుట లేనందున సదరు స్థలంలో ఒక మల్టీ పర్పస్ నిర్మాణము (బహుళ అంతస్థుల వాణిజ్య సముదాయం నిర్మాణం) చేపట్టవలసినదిగా ప్రతిపాదన.

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు
అందరు వార్డు మెంబర్లకు మరియు ఎక్స్-అఫిషియో మెంబర్లకు.

నకలు:- మేయరు గారికి,
,, డిప్యూటీ మేయరు గారికి,
,, కమీషనర్ గారికి మరియు అదనపు కమీషనర్ (జనరల్) గారికి,
,, ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ గారికి మరియు అందరు అధికారులకు,
,, అందరు సూపరింటెండెంటులకు,
,, నోటీసు బోర్డునకు.

## విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని సెక్షన్-88(జె) ననుసరించి సప్లిమెంటరీ ఎజెండాలోని అదనపు అంశములు

oOo

**శ్రీమతి చెన్నుపాటి ఉషారాణి, కో-ఆప్షన్ మెంబరు గారి ప్రతిపాదన:-**

116/416- విజయవాడ నగరంలో ప్రధాన సమస్య అయిన dumping yard కొరకు నగరానికి దూరంగా ప్రజలకు యిబ్బంది లేకుండా స్థల సేకరణ చేసి ఈ సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ గోగుల వెంకట రమణారావు, డిప్యూటీ మేయరు గారి ప్రతిపాదనలు:-**

117/417- గౌరవనీయులైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు యిటీవల రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ వయస్సును 58 సం.ల నుండి 60 సం.లకు పెంచుతూ ఉత్తర్వులు యిచ్చియున్నారు. యిది చాలా హర్షణీయము. ఈ విధముగా 60 సం.లకు పెంచిన పదవీ విరమణ వయస్సును విజయవాడ నగరపాలక సంస్థ ఉద్యోగులకు కుడా వర్తింపు చేయు విధముగా ఉత్తర్వులు జారీ చేయవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుచూ కౌన్సిల్ వారి ముందు సదరు విషయము ప్రతిపాదించడమైనది.

118/418- 53వ డివిజనులో గద్దే వెంకట్రామయ్యనగర్‌లోని భూములను Land Acquisition క్రింద 2009లో A.P.Government పెట్టటం జరిగినది. దానిపై రైతులు మరియు నివాసితులు హైకోర్టును ల్యాండ్ ఎక్విజిషన్ రద్దుపరచమని ఆశ్రయించారు. 2014 July నెలలో హైకోర్టు రద్దు చేయమని ఆర్డరు యిచ్చారు. కనుక గద్దే వెంకట్రామయ్యనగర్‌లో టౌన్ ప్లానింగ్ వారు బిల్డింగు కట్టుకొనుటకు ప్లాను మంజూరు చేసిన యెడల కార్పోరేషన్ వారికి కోట్లలో ఆదాయం వచ్చును. కనుక వారికి ప్లాను మంజూరు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను. దీనివలన ఉభయులకు మంచి మేలు కలుగును (పౌరులకు మరియు నగరపాలక సంస్థ వారికి).

119/419- గత కొన్ని సం.ల నుండి పాయకాపురం కాలనీలకు సంబంధించి లబ్దిదారులకు కేటాయించిన స్థలములకు ప్లాట్ ఖరీదు చెల్లింపు విషయములో ఎలాటీకు రూ.15/- లు మరియు నాన్-ఎలాటీకు రూ.30/-లు చొప్పున రుసుము కట్టించుకుని వారి స్థలములను రిజిస్ట్రేషన్ చేయుట జరుగుచున్నది. ప్రస్తుతము ఈ కాలనీలకు సంబంధించిన ప్లాట్స్ రిజిస్ట్రేషన్స్ 2012 సం.లో ఆగిపోయినవి. మరియు అజిత్‌సింగ్‌నగర్, వడ్డెరకాలనీ (అజిత్‌సింగ్‌నగర్) కె.ఎల్.రావు నగర్ మొదలగు ప్రాంతములకు సంబంధించి లబ్దిదారులకు కేటాయించిన ప్లాట్స్‌నకు స్థలము ఖరీదు చెల్లింపు విషయములో ఎలాటీకు చ.గ. రూ.5/- లు చొప్పున, నాన్-ఎలాటీకు రూ.10/- లు చొప్పున రిజిస్ట్రేషన్ జరుపుచున్నారు. మరియు వన్‌టౌన్ ప్రాంతములకు సంబంధించి లబ్దిదారులకు కేటాయించిన ప్లాట్లు భగత్‌సింగ్‌నగర్, రోటరీనగర్, బ్రహ్మయ్యకాలనీ, కబేళాసెంటర్ (పెట్రోల్ బంక్ ప్రక్కన మరియు మసీదు వెనుక ప్రాంతము), సుందరయ్యనగర్ (ఆర్.ఎస్.నెం.59, 60, 61 మరియు 62), రెల్లికాలనీ మరియు రాజరాజేశ్వరీపేట (ఆర్.ఎస్.నెం.89/2, విద్యాధరపురం) మొదలగు వాటికి ప్రభుత్వ మెమో నెం.14160/కె2/2007-4, తేది: 4-2-2008 మరియు జి.ఓ.ఎమ్.ఎస్. నెం.89, ది.29-1-08 ప్రకారము 100 చ.గ.ల లోపు కేటాయించిన స్థలములకు ప్రస్తుత ప్రభుత్వ రిజిస్ట్రేషన్ వాల్యూలో ఎలాటీకు 3 శాతము మరియు నాన్-ఎలాటీకు 8 శాతము చొప్పున అలాగే 200 చ.గ. ల లోపు కేటాయించిన స్థలములకు ప్రస్తుత ప్రభుత్వ రిజిస్ట్రేషన్ వాల్యూలో ఎలాటీకు 10 శాతము మరియు నాన్-ఎలాటీకు 20 శాతము చొప్పున ప్లాటు ఖరీదు చెల్లించు విషయములో పై ప్రభుత్వ

మెమో ద్వారా ఆదేశములు జారీచేసి యున్నారు. ఈ విధముగా ఈ కాలనీలకు ఈ రోజు వరకూ ఈ రేటుపై రిజిస్ట్రేషన్స్ జరుగుచున్నవి.

ఈ విధముగా లబ్దిదారులకు కేటాయించిన ప్లాట్ల విషయములో స్థలము ఖరీదు చెల్లించు విషయములో అనేక రకములుగా రుసుములు వసూలు చేయుచున్నారు. ముఖ్యముగా పాయకాపురం కాలనీలకు మరియు అజిత్‌సింగ్‌నగర్ ప్రాంత కాలనీలకు ప్లాటు ఖరీదు చెల్లించు విషయము చాలా చాలా తక్కువ యుండి విజయవాడ నగరపాలక సంస్థకు ఆర్థికముగా నష్టము వచ్చుచున్నది. అలాకాకుండా పైన తెలిపిన విధముగా వన్‌టౌన్ ప్రాంతములకు ప్రభుత్వ ఉత్తర్వులు ఆధారముగా వసూలు చేయుచున్న ప్రస్తుత ప్రభుత్వ రిజిస్ట్రేషన్ వాల్యూను పాయకాపురం ప్రాంతములకు మరియు అజిత్‌సింగ్‌నగర్ ప్రాంత కాలనీలకు కూడా యిదే రేటును అనగా 100 చ.గ. ల లోపు ఎలాటీకు 3 శాతము, నాన్-ఎలాటీకు 8 శాతము మరియు 200 చ.గ.ల లోపు ఎలాటీకు 10 శాతము మరియు నాన్-ఎలాటీకు 20 శాతము చొప్పున అన్ని కాలనీలకు ఒకే రేటును అమలుపరచిన యెడల విజయవాడ నగరపాలక సంస్థకు కొంత వరకు ఆర్థికముగా ఆదాయము పెంచినవారమగుదమని ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీమతి పిన్నమనేని శివరంజని, 1వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-</u>**

120/420- 1వ డివిజన్‌లో ప్రశాంత్‌నగర్ కాలనీలో షిర్డీసాయి నగర్ కాలనీలో 22 స్తంభాలు వేసి ఉన్నాయి. వాటికి వైరింగ్ లాగి క్రొత్తగా లైట్లు వేయాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

121/421- 1వ డివిజన్‌లో గుణదల ఫ్లై ఓవర్ ఆగిపోయినది. దానిని తిరిగి ప్రారంభించాలని ప్రతిపాదించడమైనది. రామవరప్పాడు ఫ్లై ఓవర్ కూడా ఆగిపోయినది. దానిని తిరిగి ప్రారంభించాలని ప్రతిపాదించడమైనది.

122/422- 1వ డివిజన్‌లో బుడమేరు పెద్ద వంతెన బాగా పాడయిపోయినది. రాత్రి వేళ వాహనాలు వెళ్ళుటకు కూడా యిబ్బందిగానే వుంటుంది. పెద్ద వారు కళ్ళు తిరిగిన కాలువలో పడిపోవలసి వస్తుంది. కావున, దానికి తక్షణం మరమ్మత్తులు చేయించవలెను. ప్రక్కన వున్న చిన్న వంతెనను వెడల్పు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను. ఆదర్శ నగర్ కాలనీ, షిర్డీ సాయి నగర్ కాలనీ, ప్రశాంత్ నగర్ కాలనీ వాసులకి దారి యిదే, ఒక ప్రక్క వాహనం వస్తుంటే రెండవ ప్రక్కన ఆగవలసిన పరిస్థితి. కాబట్టి ఉదయం వేళ, సాయంత్రం వేళ స్కూలు టైమ్‌లో పిల్లలకు, పెద్దలకు చాలా యిబ్బందిగా వుంటుంది. కనుక త్వరగా వంతెనను వెడల్పు చేయవలెనని ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీమతి నాగోతి నాగమణి, 31వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన</u>:-**

123/423- 31వ డివిజన్ పరిధిలోని కె.ఎల్. నగర్ 3వ లైనునకు ఏనుగుల లక్ష్మణరావు వీధి గా పేరు పెట్టుటకుగాను ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీ యేదుపాటి రామయ్య, 28వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన</u>:-**

124/424- భవానీపురం హెచ్.బి. కాలనీలో గల ట్రయాంగిల్ పార్కు దగ్గర వాటర్ ట్యాంక్ ఆనుకొని వున్న స్థలములో షాపింగ్ కాంప్లెక్సు నిర్మించాలని ప్రతిపాదన. ఆ స్థలం పూర్తిగా ప్రైవేట్ వాళ్ళ ఆక్రమణలో వున్నది. కనుక కార్పోరేషన్ ద్వారా గాని స్థలం అద్దె ప్రాతిపదికముగా గాని స్థలంలో షాపింగ్ కాంప్లెక్సు నిర్మించాలని కోరుచున్నాను.

**శ్రీమతి బండి నాగేంద్ర, పుణ్యశీల, 48వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

125/425- విజయవాడ నగరానికి వలసవచ్చి స్థిరపడుతున్న కొంత మంది ప్రజలు కొండ ప్రాంతాన్నే ఆవాసాలుగా మార్చుకుంటున్నారు. ఈ ప్రజలు నగరంలో షుమారు 13 కొండ ప్రాంత డివిజన్లలో కొన్ని వేల మందికి పైగా జీవనం సాగిస్తున్నారు. వీరికి మౌలిక సదుపాయాలు చాలా అస్థ వ్యస్థంగా వున్నాయి. ముఖ్యంగా మెట్ల మార్గాలు చాలా అద్వాన్నంగా వున్నాయి. కొన్ని ప్రాంతాలలో డ్రైన్స్ ధ్వంసమై వున్నాయి. ఆయా డివిజన్లలో ప్రజలు ఆ మార్గాల్లో ప్రయాణం చేస్తూ కాళ్ళూ చేతులు విరిగిన సందర్భాలు చాలా వున్నాయి. ముఖ్యంగా కొండ ప్రాంతములో వున్న ఈ సమస్యలను సత్వరమే పరిష్కరించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

126/426- విజయవాడ నగరములో సివిల్ కోర్టు ప్రాంగణం ఎదురుగా వున్నటువంటి కమలా నెహ్రూ వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్, రెండు బాల సదనములు (S.C. మరియు B.C.) కలిపి దాదాపుగా 300 మందితో నడుపబడుచున్నది. ఈ హాస్టల్ నందు శానిటేషన్ సమస్య తీవ్ర స్థాయిలో వున్నది. యు.జి.డి. పైపు లైన్లు సక్రమంగా లేనందున, నీరు బయటకు వెళ్ళక హాస్టల్ విద్యార్థులు మరియు వర్కింగ్ ఉమెన్స్ తీవ్రయిబ్బందులకు గురియగుచున్నారు. గతంలో నగరపాలకసంస్థ ఒక కాంట్రాక్టరుకు పై పనుల నిమిత్తం కేటాయించినప్పటికి, డ్రైనేజి పనులు చేపట్టలేదు. దీని వలన హాస్టల్ విద్యార్థులు దోమల బారినపడి తీవ్ర అస్వస్థతలకు గురియగుచున్నారు. కావున ఈ హాస్టల్ నందు పారి శుధ్య లోపం లేకుండా డ్రైనేజి నీరు సక్రమంగా పారునట్లు తగు శానిటేషన్ సిబ్బందిని ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ గోగుల వెంకట రమణా రావు, డిప్యూటీ మేయరు, శ్రీ గుండారపు హరిబాబు, 26వ వార్డు; శ్రీ ఎస్.కె. హబీబుల్లా , 27వ వార్డు; శ్రీ యేదుపాటి రామయ్య, 28వ వార్డు; శ్రీ వెనుతురుమిల్లి హరనాధ స్వామి, 33వ వార్డు మెంబరు గార్లచే ప్రవేశపెట్టబడిన ప్రతిపాదన:-**

127/427- 27వ డివిజన్‌లో 12 వేల గజములలో లారీ స్టాండు వున్నది. కార్పోరేషన్‌కు ఆ స్థలము మీద ఎటువంటి ఆదాయము లేనందున, ఆ స్థలములో మల్టీ స్టోరీడ్ కమర్షియల్ భవనము షాపింగ్ కాంప్లెక్సు, కళ్యాణ మండపము మొదలగునవి నిర్మాణము చేసినచో కార్పోరేషన్‌కు ఆదాయము వచ్చునని ప్రతిపాదించుచున్నాము.

**శ్రీ కాకు మల్లిఖార్జున యాదవ్, 44వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

128/428- ప్రతిష్ఠాత్మకమైన రాష్ట్రంలోనే అతిపెద్ద దేవాలయాలలో రెండవదైన కనకదుర్గమ్మ ఆలయం వారు కార్పోరేషన్ సిబ్బంది శానిటరీ యిన్‌స్పెక్టర్స్, మేస్త్రీలు, వర్కర్స్‌ను ఉపయోగించుకొనుచున్నారు. ఆర్థిక యిబ్బందుల దృష్ట్యా కార్పోరేషన్‌కు యూజర్ ఛార్జీలు చెల్లించవలెనని తీర్మానించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి వీరమాచనేని లలిత,19వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

129/429- 19వ డివిజన్ నందు పెన్షన్స్ చెల్లింపు విషయములో అవకతవకలు జరుగుచున్నట్లు నా దృష్టికి వచ్చినది. కనుక గత కౌన్సిల్ నందు పెన్షన్ గురించి చర్చించటమైనది. సదరు విషయమును దృష్టిలో వుంచుకొని ఇప్పుడు జరుగుచున్న జన్మభూమి కార్యక్రమములో 19వ డివిజన్‌లో వున్న మొత్తము 474 పెన్షన్లకుగాను 66 మందికి పెన్షన్లు మాత్రమే చెల్లించుటకు ఏర్పాట్లు చేసినారు. కనుక ఈ వార్డు నందు పనిచేయుచున్న సోషల్ వర్కర్‌పై విచారణకు ఆదేశించవలసినదిగా కోరడమైనది.

**శ్రీమతి బండి నాగేంద్ర, పుణ్యశీల, 48వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

130/430- శ్రీ దుర్గా మల్లేశ్వర దేవస్థానం వారి E.O. గారు యికమీదట ఏ ఉత్సవాలలో అయినా మన నగరపాలక సంస్థ సిబ్బందిని సేవల నిమిత్తం వాడుకోవాలనుకుంటే యూజర్ ఛార్జీలను కార్పోరేషన్‌కు సక్రమంగా చెల్లిస్తేనే సిబ్బందిని పంపించాలి. అలా లేని పక్షంలో ఒక్క ఉద్యోగిని కూడా మనం పంపే పరిస్థితి ఉండకూడదు. యూజర్ ఛార్జీలను కూడా సకాలంలోనే చెల్లిస్తేనే మన సిబ్బందిని పంపించాలి. గతంలో ఏమి జరిగినప్పటికీ రాబోయే రోజుల్లో ఈ విషయమై దృష్టిసారించి నగరపాలక సంస్థ ఆర్ధిక రాబడి విషయంలో తగు చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించడమైనది.

131/431- నగరపాలక సంస్థలో అత్యంత కీలక వ్యవస్థ అయినటువంటి 'ఎస్టేట్' సెక్షన్‌ను జవహర్‌లాల్ నెహ్రూ బిల్డింగ్ నుండి సత్యనారాయణపురం సర్కిల్-IIకు మార్చడం జరిగింది. గతంలో లాగానే నగరపాలక సంస్థ మెయిన్ ఆఫీసులో ఉంటేనే ప్రజలందరికీ సౌకర్యవంతంగా ఉంటుంది. కాబట్టి తక్షణమే 'ఎస్టేట్' విభాగాన్ని నగరపాలక సంస్థ మెయిన్ ఆఫీసుకు తరలించాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

132/432- విజయవాడ నగరపాలక సంస్థకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థల నుండి రావలసిన బకాయిలు కోట్లలో ఉన్నట్లు తెలుస్తోంది. కార్పోరేషన్ ఆర్ధిక పరిస్థితిని మెరుగుపరిచే విషయంలో పాలకులతోపాటు అధికారులు కూడా ముందుండాలి. వివిధ సంస్థల ఆస్తి పన్ను బకాయిల విషయంలో మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్‌కు ప్రతిపాదనలు పంపి రోజుల వ్యవధిలోనే ఆ బకాయిలన్నీ వసూలు చేయాలి. గతంలో బకాయిలే కాకుండా యికమీదట చెల్లించవలసిన పన్నులను కూడా సకాలంలో చెల్లింపచేసే విధంగా చర్యలు తీసుకోవలసిందిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్, 14వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

133/433- పరిశుభ్ర భారత్‌లో భాగంగా విజయవాడ నగరంలో ఉన్నటువంటి పాఠశాలలు, విద్యాలయాలలో (VMC, జిల్లా పరిషత్, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, విద్యాలయాలు) విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా మరుగుదొడ్లు ఉండే విధంగాను మరియు విజయవాడ నగర వీధులలో ఉన్నటువంటి మరుగుదొడ్లను ప్రజలు వినియోగించడానికి కావలసిన సౌకర్యాలు కల్పించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీ మద్దా శివశంకర్, 16వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

134/434- శానిటరీ సెక్షన్‌కు సంబంధించిన సమస్యలపై ప్రతిపాదన

1) ట్రైసైకిల్స్ -- 02 (రిక్షాబళ్లు), 2)పుష్‌కార్టులు -- 09 (తోపుడు బళ్లు)
3) డంపర్ బిన్స్ -- 02 - గతంలో 5 బిన్స్ ఉండగా ప్రస్తుతం కేవలం 3 మాత్రమే ఉండటం చేత చెత్త సేకరణ సమస్య సమస్యగానే ఉంటుంది. కావున పరిష్కరించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

135/435- డివిజన్ పరిసరాలలో "స్పీడు బ్రేకర్లు" ఏర్పాటు కోసం ప్రతిపాదన.

16వ డివిజను రాణీగారితోట పరిధిలోని ప్రధాన కూడళ్లు, ట్రాఫిక్ ఎక్కువగా ఉండే స్థలాలలో అవకాశాన్ని బట్టి వేగం నియంత్రణ కోసం "స్పీడు బ్రేకర్లు" ఏర్పాటుకై ప్రతిపాదించడమైనది.

136/436- విజయవాడ నగరపాలక సంస్థ 16వ ఎలక్షన్ వార్డు పరిధిలో ఉన్న శ్రీ తాడికొండ సుబ్బారావు ప్రాథమిక కార్పోరేషన్ స్కూల్ నందు విద్యార్థుల హాజరు శాతం ప్రధానంగా పడిపోవడానికి ప్రధాన కారణం తలిదండ్రులలో యింగ్లీషు మీడియం బోధనకు ఆకర్షితులు కావడం ఒక కారణం. అందుకోసంగా యింగ్లీషు మీడియంలో బోధన కోసం ప్రతిపాదన. స్వీపరు, ఆయాలను సైతం నియామకమునకు ప్రతిపాదించడమైనది.

137/437- డివిజను పరిధిలోని 'బోరింగు పంపులు' ఏర్పాటుకై ప్రతిపాదన.

1) సిద్ధం కృష్ణారెడ్డి రోడ్డులోని 'రీడింగ్ రూమ్' పరిసర ప్రదేశములో
2) సంగుల పేరయ్య వీధి చివరలో కరకట్ట దగ్గర (యింటి నంబర్: 41-28/5-1 దగ్గర)
3) తమ్మిన పోతరాజు వీధి చివర ... (పాడైన పాత బోరింగ్ పంపు స్థలములో)
4) ఆంథోని వారి వీధి చివరలో (యింటి నంబర్ 41-28/3-1)
5) తారకరామా నగర్ కరకట్ట మీద (స్థానిక ప్రజల సౌకర్యం కోసం) మొదలైన వాటి కొరకు ప్రతిపాదించడమైనది.

138/438- 16వ డివిజను పరిధిలోని ఏరియాలలో వీధి లైట్లు ఏర్పాటు కొరకు - ప్రతిపాదన.

- డివిజను పరిధిలో ముఖ్యమైన వీధి లైట్ల ఏర్పాటుకై
- మెయిన్ రోడ్ల నందు SV ల్యాంప్‌లు ఏర్పాటుకై
- తారకరామా నగర్ నందు లూజు కనెక్షన్ వల్ల వీధి లైట్లు సరిగా వెలగడం లేదు. వాటిని సరిచేయుట గురించి.
- వెలగని వీధి లైట్ల స్థానంలో క్రొత్తవి ఏర్పాటుకై
- స్థానిక రైతు బజార్ వెనుక రోడ్డు నందు వీధి లైట్ల ఏర్పాట్ల కోసం ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీ ఎమ్.డి. నజీర్ హుస్సేన్, 10వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-</u>**

139/439- విజయవాడ నగరపాలక సంస్థ 10వ డివిజను అయ్యప్పనగర్ మెగా టౌన్‌షిప్ నందు SV Lamp వేయుటకు ప్రతిపాదించడమైనది.

140/440- విజయవాడ నగరపాలక సంస్థ 10వ డివిజను శివాజీ రోడ్డు చివర, కాలనీ వాసులకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సదుపాయము లేనందున ప్రజలకు చాలా యిబ్బందికరంగా ఉన్నది. కావున తగు చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించడమైనది.

141/441- విజయవాడ నగరపాలక సంస్థ 10వ డివిజను వివేకానంద రోడ్డు, ఈ డివిజను వాసులందరికీ వాకింగ్ కొరకు ప్రధానమైన రోడ్డు అయినందున విద్యుద్దీపములు లేక చాలా యిబ్బందికరంగా ఉన్నది. కనుక ఈ విధి అంతయు S.V. Lamps అమర్చవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

142/442- విజయవాడ నగరపాలక సంస్థ 10వ డివిజను పండరీపురం 5వ రోడ్డు నందు గల ఫారూఖ్‌నగర్ ఉర్దూ స్కూలు టాయిలెట్లు ప్రమాదకరముగా ఉన్నవి. చాలా శిధిలావస్థలో ఉన్నవి. వాటిని వెంటనే బాగు చేయించుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది. మరియు ఈ స్కూలు నందు మధ్యాహ్న భోజన పథకం అమలులో ఉన్నందున ఆయా లేక చాలా యిబ్బందికరముగా వున్నందున ఆయాను నియమించుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది.

143/443- విజయవాడ నగరపాలక సంస్థ 10వ డివిజను సంజయ్‌గాంధీ కాలనీ నందు గల దామోదరం సంజీవయ్య మెమోరియల్ పాఠశాల పై కప్పులు, సిమెంటు రేకులు పగిలిపోయి పిల్లలకి ప్రమాదకరంగా ఉన్నవి. వాటి మరమ్మత్తులు చేయించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, 37వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-**

144/444- విజయవాడ నగర ప్రజలకి వంట గ్యాస్ గృహ వినియోగం సప్లయ్ చేయుటకు ఆధార్ కార్డు లింక్ చేయడం వలన ఆధార్ కార్డులేని వాళ్ళకి నష్టం జరుగుతుంది. కావున గృహావసర వంట గ్యాస్ సప్లయ్ చేయుటకు ఆధార్ లింక్ పూర్తిగా తొలగించుటకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగు చర్యలు చేపట్టి, పేద మధ్య తరగతి ప్రజలకు తగు న్యాయం చేయాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

145/445- విజయవాడ నగరంలోని వృద్ధాప్య, వితంతు, వికలాంగులకు గత అనేక సంవత్సరాల నుండి నగరపాలక సంస్థ అధికారులచే జారీ చేయబడి శాంక్షన్‌చేసి యిస్తున్న పింఛన్లను, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, మరణ ధృవపత్రాలు, వయస్సు నిర్ధారణ తదితర కారణాలు సక్రమంగా లేని కారణంగా తొలగించడం వలన వారు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు, మానసిక క్షోభకు గురిఅవుచున్నారు. కావున నగరపాలక సంస్థ ద్వారా ఇటీవల తొలగించబడిన వృద్ధాప్య, వితంతు, వికలాంగుల పింఛన్లు తక్షణమే పునరుద్ధరించి మంజూరుచేసి వారికి చెల్లించుటకు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

146/446- విజయవాడ నగరంలోని 300 చదరపు గజాలలోపు ఉన్న ఖాళీ స్థలాలకి విధించిన వేకెంట్ ల్యాండ్ ట్యాక్స్ (V.L.T) ను రద్దుపరచాలని, అందుకు తగిన చర్యలు చేపట్టి, పేద, మధ్య తరగతి ప్రజానీకానికి తగు న్యాయం చేయాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి దేవినేని అపర్ణ, 2వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-**

147/447- 2వ డివిజన్ పరిధిలో గల శ్రీనివాస నగర్ బ్యాంక్ కాలనీ, భారతీ నగర్ సుబ్బారావు నగర్, సి.టి.ఓ. కాలనీ, న్యూ కాలనీ, శ్రీ నగర్ కాలనీ, కనక దుర్గా గెజిటెడ్ ఆఫీసర్స్ కాలనీ, గురునానక్ కాలనీ, మొదలగు కాలనీలు అన్నింటికి లో వోల్టేజి కారణంగా ఫ్రిజ్‌లు, ఏ.సి.లు కాలిపోవుతున్నవి. కరెంటు బాగా హెచ్చు తగ్గులుగా వస్తున్నది. కావున, సబ్-స్టేషను నిర్మించుటకు ప్రతిపాదించుచున్నాను.

148/448- 2వ డివిజన్ మధ్య నుండి ప్రవహిస్తున్న పంట కాలువ అడుగు భాగంలో లెవల్సు సరిగా లేనందువల్ల సిల్టు పేరుకుపోయి నీటి ప్రవాహం జరుగుట లేదు. అలాగే దీని మధ్య నుండి డ్రైనేజీ లైన్లు వాటర్ లైన్లు వేసివుండుట వల్ల చెత్తకు అడ్డుపడి చెత్త పేరుకుపోవుచున్నది. దీని మూలంగా దోమలు విపరీతంగా వ్యాప్తి చెందుతున్నాయి. పైపు లైన్లు ఎత్తు పెంచి కాలువ లెవల్సు సరిచేసి, నీరు పారుదలకు ప్రతిపాదిస్తున్నాను.

149/449- 2వ డివిజను పరిధిలో గల శ్రీరామచంద్ర నగర్‌లోని కొంత భాగం గణేష్‌నగర్ కాలనీకి వెళ్లు రోడ్లు క్రొత్తవి వేసి ఉన్నారు. వీటికి కరెంటు లైన్లు లేవు. కాబట్టి వీలైనంత త్వరలో కరంటు లైను వేసి వీధి దీపాలు వేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

150/450- 2వ డివిజను నందు గల మహానాడు రోడ్డుకి యిరువైపులా ఆక్రమించుకొని, వాహనాలను, పాడైపోయిన స్క్రాపు వాహనాలను నిలిపి ఉండుట వలన రోడ్డు బాగా యిరుకుగా ఉంది. పెద్ద వాహనాల రాకపోకలకు యిబ్బందిగా వుంటుంది. వీటిని వెంటనే తొలగించి రోడ్డును సౌకర్యముగా చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

151/451- 2వ డివిజను పరిధిలోని మహానాడు నుండి గుణదల వెళ్లు రోడ్డు మొదట్లో పెట్రోలుబంక్ ప్రక్క, డివైడర్ వద్ద అనువైన స్థలము ఉంది. కాబట్టి యిక్కడ పద్మశ్రీ ఎన్.టి.రామారావు విగ్రహం పెట్టుటకు అనుమతి యివ్వవలసినది. యిక్కడ ఒక ప్రక్క శ్రీ ఎన్.టి.ఆర్. ఆరోగ్య యూనివర్శిటీ, యింకొక ప్రక్క ఎన్.టి.ఆర్.కాలనీ ఉంది. ఎదురుగా మహానాడు రోడ్డు ఉంది. కాబట్టి విగ్రహం పెట్టుటకు అనమతి యివ్వవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీ గోగుల వెంకట రమణా రావు, డిప్యూటీ మేయరు గారి ప్రతిపాదన :-**

152/452- D & O ట్రేడ్ లైసెన్సు ఫీజుల విధింపులో గతములో ఆమోదించిన ఫీజు విధానము అనేక అవకతవకలతో వుండి అనేక విమర్శలకు తావివ్వడమే కాక, అనేక వ్యాపార వర్గాల వారిచే కోర్టులందు కూడా కేసులు దాఖలు చేయబడినవి. ఫీజుల నిర్ణయము చాలా లోపభూయిష్టముగా వున్నందున, మొత్తము D & O ట్రేడ్ లైసెన్సుల ఫీజు నిర్ణయం వగైరాలపై సమగ్ర పరిశీలన జరిపి, తగిన మార్పులతో నూతన విధానాన్ని నియమించడానికిగాను కౌన్సిల్ మెంబర్లు, అధికారులు మరియు అనుభవజ్ఞులైన ఉద్యోగులతో ఒక పరిశీలనా కమిటీ నియమించి, 30 రోజులలోగా నివేదిక సమర్పించే విధంగా ప్రతిపాదిండమైనది.

**శ్రీమతి అల్లు వెంకట జయలక్ష్మి, 49వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :-**

153/453- 49వ Division పరిధిలో ఉన్న పాత రాజరాజేశ్వరి పేట మరియు కంసాలి పేటలో ప్రజల నిమిత్తం ధనేకుల వెంకటేశ్వర ర్యాంప్ పొడుగు ఇరు వైపులా భాగంలో కొన్ని S.V. Lamp లు ఏర్పాటు చేయవలసినదిగా కోరటమైనది. ఇది క్రొత్త రాజరాజేశ్వరి పేటలో వీళ్ల ప్రజలకు కూడా ఈ ర్యాంప్ మీదే వెళ్ళుతారు, కనుక డౌన్‌లో ఒక బస్సు shelter ని కూడా ఏర్పాటు చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించటమైనది.

**శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, 37వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన :-**

154/454- విజయవాడ నగర ప్రజల అభివృద్ధికి అవసరమైన SJSRY పథకం ద్వారా గానీ, రాష్ట్ర SC, BC తరగతుల కార్పోరేషన్ల ద్వారా గానీ మంజూరు చేయబడుచున్న ఋణాలు పారదర్శకంగా అమలు జరపాలని అవకతవకలు నివారించుటకు నిర్దిష్ట చర్యలు చేపట్టి నగరంలోని అర్హులైన నిరుపేద, మధ్యతరగతి ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వంచే వివిధ సంక్షేమ పథకాలు త్వరితగతిన మంజూరు అగునట్లు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

155/455- విజయవాడ నగరంలోని అన్ని డివిజన్ల నందు JNNURM, BSUP తదితర పథకాల ద్వారా గానీ, నగరపాలక సంస్థ జనరల్ ఫండ్సు ద్వారా గానీ శాంక్షను చేయబడి నూతనంగా నిర్మించిన భూగర్భ డ్రైనేజి పథకం (U.G.D) ను నగర ప్రజల వినియోగంలోనికి వచ్చు విధంగా తగుచర్యలు చేపట్టాలని నగరపాలక సంస్థకు UGD ద్వారా వచ్చు ఆదాయంతో మరలా అభివృద్ధికి తోడ్పాటుగా ఉంటుందని, తక్షణమే UGD పథకాలను ప్రజా వినియోగంలోనికి వచ్చునట్లు త్వరితగతిన తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

156/456- విజయవాడ నగరపాలక సంస్థలో పని చేయుచున్న ఉద్యోగ, డ్వాక్వా, CMEY గ్రూపు కార్మికులు, కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ కార్మికులు, ఫుల్ టైమ్, పార్టు టైమ్ కంటింజెంటు కార్మికుల వేతనాలు నేరుగా బ్యాంకు ద్వారా చెల్లింపులు చేయకపోవడం వలన అనేక అవకతవకలు జరుగుచున్నవి.

కావున పై తెల్పిన అన్ని విభాగాల తరగతుల కార్మికుల వేతనాలు ఆయా కార్మికుల వ్యక్తిగతంగా ఉన్న బ్యాంకు ఖాతాలలో జమ అగునట్లు వేతనాలు చెల్లించే విధంగా నిర్ధిష్టమైన చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

157/457- విజయవాడ నగరపాలక సంస్థ వివిధ విభాగాలలో పనిచేయుచున్న డ్వాక్వా, CMEY కార్మికులకు నగరపాలక సంస్థ ద్వారా JNNURM పథకం ద్వారా నిర్మించిన గృహాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ కేటాయించాలని గత 3 సంవత్సరాల క్రితం నగరపాలక సంస్థ ఉద్యోగులు సర్వే నిర్వహించినారు. ఈ సర్వే ద్వారా అర్హతలున్న వారి జాబితా తయారు చేయబడి ఉన్నది. కానీ యిప్పటికినీ గృహాలు కేటాయించబడలేదు. నగరపాలక సంస్థకు చెందిన కార్మికులుగా నగర ప్రజల ఆరోగ్యం కాపాడమే లక్ష్యంగా చిత్తశుద్ధితో పనిచేయుచున్న వారికి న్యాయం చేయడం కొరకు ఈ సర్వే నిర్వహించబడినది. నగరపాలక సంస్థ ద్వారా చేపట్టాలని భావించిన మంచి లక్ష్యాల ప్రకారం నగరపాలక సంస్థలో అర్హులైన ప్రతి ఉద్యోగ, కార్మికులకు స్వంత గృహం కల్పించుటకు అవసరమైన నిర్ధిష్టమైన చర్యలు త్వరగా పూర్తి చేసి న్యాయం చేయగలరని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీ చందన సురేష్, 24వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు :-</u>**

158/458- విజయవాడ నగరపాలక సంస్థ 24వ డివిజను నందు పేద, మధ్య తరగతి ప్రజానీకం, ముఠా కార్మికులు ఎక్కువగా నివసిస్తున్నారు. వివాహాది శుభ కార్యక్రమాలకు ఫంక్షను హాలు లేక రోడ్లపై నిర్వహణ చేస్తూ, తీవ్ర యిబ్బందులు పడుచున్నారు. కావున గతంలో నగరపాలక సంస్థ 24వ డివిజనులో కమ్యూనిటీ హాలు నిర్మాణమునకు బడ్జెట్ కూడా శాంక్షను చేసినా నిర్మాణం జరుగలేదు. కావున, వెంటనే 24వ డివిజన్‌లో కమ్యూనిటీ హాలు నిర్మాణం చేపట్టి పేద ప్రజలకు న్యాయం చేయకోరుచూ ప్రతిపాదిస్తునాను.

**<u>శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, 37వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన :-</u>**

159/459- విజయవాడ నగరపాలక సంస్థ నందు 1988 సం. నుండి ఎన్.ఎమ్.ఆర్.లుగా 206 మంది పని చేయుచూ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు G.O.Ms.No.823 ననుసరించి టైమ్ స్కేలు అనగా పే + డి.ఏ. వేతనమును ది.28-11-2008 నుండి పొందుచున్నారు. 2010 నందు మంజూరు చేయబడిన పే రివిజను కమీషను (PRC) వేతనాల ప్రకారం రివైజ్డు చేయబడి వేతనాలు చెల్లించబడుచున్నవి. రాష్ట్ర ప్రభుత్వ G.O.Ms.No.10 ఫైనాన్సు (PC-I) Dept, తేది: 6-1-2014 ప్రకారం 2010 న రివైజ్డు పే స్కేలు పొందుచున్న వారందరికీ ప్రస్తుతం ఉన్న బేసిక్ పే పై 27% యింటీరియం రిలీఫ్ మంజూరు చేస్తూ 2014 జనవరి నుండి చెల్లించబడు ఉత్తర్వులు నగరపాలక సంస్థలో పనిచేయుచున్న టైమ్ స్కేలు ఉద్యోగులకు కూడా వర్తింప చేయుచూ I.R. 27%ను జనవరి-2014 నుండి అమలుజరిపి వేతనాలు బకాయిలు చెల్లించుటకు తగు చర్యలు చేట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్, 14వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు :-**

160/460- విజయవాడ నగరపాలక సంస్థలో 2012వ సం. నుండి స్పెషలిస్టులుగా కొనసాగుతున్నటువంటి N.V.V కనకదుర్గ మరియు V.సుబ్రమణ్యంలకు C.O. లకు యిచ్చేటటువంటి వేతనం చెల్లించుచున్నందున వారి సేవలు స్పెషలిస్టులుగా సేవ చేస్తున్నందున (బాధ్యతలు) నిర్వహిస్తున్నందున వారికి స్పెషలిస్టుల వేతనం చెల్లించవలసినదిగా మెప్మా వారిని కోరుతూ తగు నిర్ణయం తీసుకోవలసినదిగా ప్రతిపాదించడమైనది.

161/461- ఎన్నికల హామీలలో భాగంగా నగరంలోని స్వయం సహాయక సంఘాల మహిళలు వారు తీసుకున్నటువంటి బ్యాంకు లింకేజి రుణములను అపరాధ వడ్డీతో సహా రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా చెల్లించే విధంగా విజయవాడ నగర కౌన్సిల్ ద్వారా తీర్మానించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, 37వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

162/462- విజయవాడ నగరపాలక సంస్థ వివిధ పాఠశాలలందు 12 మంది ఫుల్‌టైమ్ కంటింజెంట్ వర్కర్లు 1989 నుండి 1993 వరకు వివిధ తేదీలలో జాయిన్ అయి పనిచేయుచున్నారు. వారిలో 10 మంది AP Lokayukta కి వెళ్లి వారికి మినిమమ్ వేతనాలు చెల్లించాలని కోరగా G.O.Rt.No.1341, dt.30-8-2013 ప్రకారం వేతనాలు మంజూరు చేయబడినవి. కానీ కె.త్రినాధరావు ది.4-2-1992 న, వరాలకృష్ణ ది.26-4-90 న నగరపాలక సంస్థ నందు జాయిన్ అయినప్పటికీ వీరిద్దరికీ మినిమమ్ వేతనాలు యిప్పటి వరకు అమలుజరగకపోవడం వలన తీవ్ర అన్యాయమునకు గురి అవుతున్నారు. నగరపాలక సంస్థను నమ్మి గత 20 సంవత్సరాల నుండి పనిచేయుచూ ఉన్నందున పై తెలిపిన కె.త్రినాధరావు, వరాలకృష్ణ అను ఇద్దరు వర్కర్లకు కూడా మినిమమ్ వేతనాలు చెల్లించాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీ నెల్లిబండ్ల బాలస్వామి, 21వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

163/463- విజయవాడ నగరపాలక సంస్థ 21వ డివిజనులోని డోర్నకల్ రోడ్డులో జి.ఎస్.ఎన్. కాంప్లెక్సు నందు మొత్తం 15 షాపులు ఉన్నవి. ఈ షాపులను లీజు తీసుకున్నవారు ప్రతి నెల అద్దె, కరంటు బిల్లు, యూజర్ ఛార్జీలు D&O ట్రేడ్ లైసెన్సులు కట్టియున్నారు. కానీ వీరికి కార్పోరేషన్ కల్పించవలసిన కనీస అవసరాలు, మంచినీరు, మరుగుదొడ్లు, పార్కింగ్ కల్పించలేదు. దీనివలన కాంప్లెక్సులోని మహిళలు, వృద్ధులు, వ్యాపారస్థులు చాలా యిబ్బంది పడుచున్నారు. కావున, G.S.N. కాంప్లెక్సు నందు మంచినీరు, మరుగుదొడ్లు, పార్కింగ్ సదుపాయాలు కల్పించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను. వ్యాపారస్థులు, వినియోగదారులు యిబ్బందులు పడకుండా తక్షణమే వారి కనీస అవసరాలు తీర్చవలసినదిగా కోరుచున్నాను.

**శ్రీమతి పాల ఝాన్సీ లక్ష్మి, 18వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

164/464- గిరిపురంలో గల డ్రైనేజి పంపింగ్ స్టేషన్ నందు గల మోటర్లు పరస్పరం రిపేరు అవుతున్నాయి. కాబట్టి వాటిస్థానంలో తిరిగి కొత్త మోటర్స్ ఏర్పరచి, మరుగునీటి పారుదలకు సక్రమమైన చర్యలు తీసుకోవలసిందిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీ నెల్లిబండ్ల బాలస్వామి, 21వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

165/465- విజయవాడ నగర పరిధి, 21వ డివిజను ప్రజలకు అందరికి అందుబాటలో ఉండే ప్రదేశము మరియు హార్ట్ ఆఫ్ ది విజయవాడ సిటీ, గవర్నరుపేట, బీసెంటు రోడ్డు, గోపాలరెడ్డిరోడ్డు, రాజగోపాలచారి రోడ్డు నందు కమర్షియల్ కాంప్లెక్సులు మరియు వ్యాపారకూడలిగా ఎంతో ప్రాముఖ్యత గల ప్రాంతము స్వర్గీయ నందమూరి తారక రామారావు పేరుతో (NTR కాంప్లెక్సు)

(G+1) తో, 2000 సం.ము నందు ప్రారంభించారు. ఈ కాంప్లెక్సు నందు రెండు, మూడు అంతస్తులు నిర్మాణం చేపట్టినచో విజయవాడ రాజధానిగా ప్రభుత్వ ఆఫీసులకు మరియు వ్యాపారవేత్తలకు అనుగుణంగా వుంటుంది. మరియు CVR కాంప్లెక్సు (గోపాలరెడ్డి రోడ్డు) పైన కూడా అదనముగా ఫ్లోరు నిర్మించవలసినదిగా కోరుచున్నాను. ఈ కాంప్లెక్సులు నిర్మాణం చేసినట్లయితే, ప్రజలకు వ్యాపారార్థం మరియు కార్పోరేషన్‌కి ఆదాయం పెరుగుతుంది కాబట్టి, ఈ ప్రదేశాలలో మల్టి కమర్షియల్ కాంప్లెక్సు నిర్మాణం చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

166/466- విజయవాడ నగరపరిధి, 21వ డివిజనులోని బీసెంటు రోడ్డులో అన్సారిపార్కును 2000 సం.లో కార్పోరేషను వారు ఎంతో ఖర్చుపెట్టి సెల్లారు నందు 42 షాపులు (12’ X 12’) నిర్మించారు. గత కొన్ని సం.లుగా ఈ షాపులు ఖాళీగా ఉండి ఎటువంటి ఉపయోగం లేకుండా నిర్వీర్యముగా ఉన్నాయి. మరియు అసాంఘిక కార్యకలాపాలకు వేదికలు అవుచున్నవి. కావున వీటికి తక్షణమే ఆక్షన్ నిర్వహించి షాపులను అద్దెకు యివ్వవలసినదిగా కోరుచున్నాను. దీనివలన కార్పోరేషన్‌కు లక్షల్లో ఆదాయం ఉంటుంది కాబట్టి త్వరితగతిన ఆక్షన్ నిర్వహించవలసినదిగా కోరుచున్నాను. లేనిపక్షములో ఆ షాపులను గోడౌన్‌లకు మరియు ప్రభుత్వ కార్యాలయాలకు వినియోగించుకోవాలని ప్రతిపాదించడమైనది.

167/467- విజయవాడ ఏలూరురోడ్డు (కార్ల్‌మార్క్సురోడ్డు), అప్సర థియేటర్ ప్రక్కన ఉన్న, నాలుగు రోడ్ల జంక్షన్ (సిగ్నల్స్) ప్రక్కన, భారత మహిళామండలికి గోడ ప్రక్కన తూర్పు వైపున, శాంతిహోటల్ ఎదురుగా, ప్రతిరోజు అక్కడ సంచరించు ప్రజలు వినియోగదారులు, వందలమంది గోడ ప్రక్కన యూరనల్స్ (మూత్ర విసర్జన) వలన నిత్యం దుర్వాసన ప్రబలి అక్కడ నివసించు ప్రజలు గానీ, వ్యాపారస్తులు, ముఖ్యంగా భారత మహిళా మండలి సభ్యులు మరియు భారత మహిళామండలి వర్కింగ్ ఉమెన్స్ హాస్టలు విద్యార్థులు, మహిళలు తీవ్ర యిబ్బందులకు గురై ఆ ప్రాంతము మొత్తం దుర్వాసనతో అనేక యిబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ మూత్ర విసర్జన ప్రాంతము షుమారు 20 మీటర్ల ప్రాంతం విస్తీర్ణం ఉంటుంది. కావున ఒక 2 మీటర్ల ప్రదేశములో పబ్లిక్ టాయిలెట్ (సింగిల్ కొమెడి) ఏర్పాటు చేసినట్లయితే, ప్రజలకు అసౌకర్యం లేకుండా ఉంటుంది. మరియు శానిటరీ పర్యవేక్షణలో ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకొని, క్లీను చేయుచున్నట్లయితే ఆ ప్రాంత ప్రజలు యిబ్బందులకు గురి కాకుండా ఉంటారు. కావున తక్షణమే యిక్కడ పబ్లిక్ టాయిలెట్ ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించటమైనది.

**<u>శ్రీమతి బండి నాగేంద్ర పుణ్యశీల, 48వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-</u>**

168/468- ఆన్‌లైన్‌లో లోపం వలన అనర్హులుగా డివిజన్ స్థాయిలో కమిటీలు నిర్ధారించిన వారి సామాజిక పెన్షన్స్‌ను తిరిగి పునరుద్ధరించే దిశగా చర్యలు తీసుకోవాలి. విజయవాడ నగర పరిధిలో అన్ని డివిజన్లలో నిలిచిపోయిన పెన్షన్స్ తిరిగి ప్రారంభించే విధంగా అర్హులందరికీ పెన్షన్స్ వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రతిపాదించడమైనది.

169/469- 41, 48 డివిజన్లకు అనుసంధానముగా ఒకే ఒక కమ్యూనిటీ హాలు నగరపాలక సంస్థ పరిధిలో ఉంది. ఆంగ్లో యిండియన్స్ M.L.C గారి నిధుల నుండి ఈ కమ్యూనిటీ హాలు నిర్మాణం జరిగింది. తదనంతరం ఆ హాలులో కొంత భాగం పార్టీషన్‌గా విడదీసి సగ భాగంలో Care & Share సంస్థ వారు కుట్టుమిషను మహిళకు శిక్షణ యిచ్చే విధంగా ఏర్పాటు చేసినారు. కానీ ప్రక్కనే ఉన్న శానిటరీ యిన్‌స్పెక్టరు ఆఫీసు ప్రక్కన యింకొక రూముని రీడింగ్ రూమ్‌గా ఏర్పాటు చేసినారు. కానీ యిప్పటి పరిస్థితిలో ఆ రీడింగ్ రూమ్ పని చేయడంలేదు. కాబట్టి కమ్యూనిటీ హాలులో ఉన్న కుట్టుమిషన్ కేంద్రాన్ని ఆ రీడింగ్ రూమ్‌లో షిఫ్ట్ చేసి, పార్టిషన్ తొలగించి

కమ్యూనిటీ హాలును పూర్తిస్థాయిలో ఉపయోగించుకునేలా చర్యలు తీసుకోవాలని ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి కొండపల్లి అనసూయ, 43వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

170/470- దుర్గాపురం S.T.V.R స్కూలు నందు స్లాబు పెచ్చులూడి పైకప్పు నుండి సెమెంటు అచ్చులు పడుచున్నవి. దీనివల్ల క్లాసులో పిల్లలు భయభ్రాంతులకు గురి అగుచున్నారు. మరియు వానాకాలములో క్లాసులలోకి వర్షపు నీరు పడుచున్నది. కావున తక్షణమే మరమ్మత్తులు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి అల్లు వెంకట జయలక్ష్మి, 49వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :-**

171/471- 49వ Division పరిధిలో గతంలో 4 లేక 5 సం.ముల క్రితం ఉర్దూ హైస్కూల్ నందు మున్సిపల్ కార్పోరేషన్ స్థలంలో (VMC) Sanitary సిబ్బంది అందరూ వచ్చి హాజరు వేసేవారు. కాని ఇప్పుడు మాత్రం న్యూ రాజరాజేశ్వరి పేట లో మస్తరు వేస్తున్నారు. ఇక్కడ కంసాలి పేటకు మరియు పాత రాజరాజేశ్వరిపేట లోకి వచ్చే వారికి మధ్యల్లో ఉర్దూ హైస్కూల్ ఉంటుంది. గతంలో లాగానే ఇక్కడే Community Hall ఇవ్వవలసిందిగా కొరుచున్నాము. క్రొత్త రాజరాజేశ్వరి పేటలోకి వెళ్ళి మస్తరు వేసి వాళ్లు ఆ Railway tracks లొ ట్రైన్స్ దాటి వచ్చేసరికి కనీసం 40 నిమిషాలు పడుతుంది. కాబట్టి సమయం చాలా waste అవుతుంది. ఇది కమ్యూనిటీ హాలులో అయితే ఇరు వైపులా వాళ్లకి ఇబ్బంది ఉండదు. కావున తక్షణమే స్థానికుల సౌకర్యార్ధం ఈ స్థలంలో హాజరు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

172/472- 49వ Division పరిధిలో పాత రాజరాజేశ్వరి పేటలో కల్వర్టులు చాలా వరకు పగిలి పోయాయి. బాగా పాడైపోవటం వల్ల మురుగు నీరు సరైన పారుదల లేక ఆ కల్వర్టుల వద్ద ఆగిపోతుంది. ఈ మురికి నీరు ఎటూ కదలలేక రొడ్లపై వచ్చి ప్రజలు చాలా మంది అనారోగ్యములతో బాధ పడుచున్నారు. కావున Judicial colony లో 6 సంధులు మరియు సింహచలం వీధిల్లో కల్వర్టులు బాగా పాడైపోయినవి. కావున కల్వర్టులు మరమ్మత్తులు చేసి పాత కల్వర్టులు కుంగిపోయిన చోట క్రొత్తవి నిర్మాణం చేయవల్సినదిగా ప్రతిపాదించటమైనది.

**శ్రీ ఉమ్మడి వెంకటేశ్వరరావు, 25వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

173/473- మల్లిఖార్జునపేటలో మగవాళ్ల క్వారీ నందు ఉప్పరవాగు వాటర్ ట్యాంక్ నిర్మించాలని కోరుచున్నాను. మరియు ఆడవాళ్ల క్వారీ నందు పబ్లిక్ మరుగుదొడ్లు శిధిలావస్థకు చేరుకున్నాయి. దానివల్ల ఆడవాళ్లు యిబ్బంది పడుతున్నారు. మరియు డ్రైనేజీ మరమ్మత్తులు చేయించాలని ప్రతిపాదించడమైనది.

174/474- గట్టు వెనుక హెడ్‌వాటర్ వర్క్సు ఎదురు కొండ ప్రాంతంగా ఘాట్‌రోడ్డు మొదలుకొని కొట్టేటి కోటయ్య వీధి గాంధీబొమ్మ దగ్గర వరకు 10 వీధులు పూర్తిగా రోడ్లన్నీ శిధిలావస్థలో ఉన్నాయి. అండర్ గ్రౌండు డ్రైనేజి నిమిత్తం రోడ్లు 2 సం.ముల క్రితం త్రవ్వి అలాగే వదిలివేశారు. వాటిని పూర్తిగా నిర్మించాలని ప్రతిపాదించడమైనది.

175/475- 25వ డివిజన్‌లో కొండ ప్రాంతంలో వాటర్ పైపులు పగిలి వాటర్ అంతా వృధాగా పోవటం వలన పైన వున్న వారికి మంచి నీరు అందటం లేదు. కావున, పాడైన పైపుల స్థానములో కొత్త పైపులు వేసి మంచి నీరు అందే విధంగా చూడాలని మరియు డివిజన్‌లో కొన్ని కరెంటు స్తంభాల పరిస్థితి బాగోలేదు. చాలా వరకు తుప్పుపట్టి కూలిపోవడానికి సిద్దంగా వున్నాయి. వాటి

స్థానంలో కొత్త స్థంభాలు నిర్మించాలని మరియు అలాగే వీధి లైట్ల సమస్య కొన్ని స్థంభాలకు లైట్లకు డోములు లేవు. వీధి లైట్లు ఒకసారి రిపేరు చేసిన తరువాత మరలా రెండు మూడు రోజుల లోనే మరలా పనిచేయడం లేదు. లూజ్ కన్‌క్షన్ల వలన ఈ పరిస్థితి వస్తుంది. కనుక వీటిని సమర్థవంతంగా పనిచేయించవలసినదిగా కోరుచున్నాను.

**శ్రీ షేక్ హబీబుల్లా, 27వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

176/476- 27వ డివిజను నందు గల బొబ్బూరి కమిటీ హాలు నందు గర్భిణీ స్త్రీలకు ప్రసూతి వైద్యశాల నడుపుచున్నారు. వాటిలో గర్భిణీ స్త్రీలకు మాత్రమే కాకుండా ప్రజలకు ఉపయోగపడే విధంగా యితర వైద్య పరీక్షలు నిర్వహించేలా ప్రజా వైద్యశాల మరియు మంచాలను కూడా ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

177/477- 27వ డివిజనులో భవానీపురంలోని మసీదువీధి అని నామమాత్రముగా పిలువబడుచున్న ఆ రోడ్డునకు రికార్డుపరంగా నమోదు చేస్తూ 'మసీదు వీధి' అని పేరు పెట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది.

178/478- 27వ డివిజనులోని హరిజనవాడ కమ్యూనిటీ హాలు నందు పెద్ద మరియు మధ్య తరగతి ప్రజలకు ముఖ్యంగా మహిళలకు కుట్టు మిషన్లు, ఎంబ్రయిడింగ్, యితరత్రా శిక్షణా తరగతులను ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీ గండూరి మహేష్, 47 వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :-**

179/479- బ్రహ్మయ్య పంతులు వీధి, సుమాణం వారి వీధి, రాణాప్రతాప్ వీధి, కొమ్మువారి వీధుల రోడ్లు అధ్వానంగా ఉండటం వలన సిమెంటు రోడ్డు వేయవలసిందిగా ప్రతిపాదించుచున్నాను.

180/480- ఆంధ్రప్రదేశ్‌లోనే అత్యున్నతమైన స్కూలుగా పేరొందిన A.K.T.P.M. స్కూలులో ఈ రోజున అనేక సమస్యలు ఉన్నాయి. A.K.T.P.M. స్కూలు విద్యార్థులకు క్లాస్ రూమ్‌లు చాలకపోవటం, ఖాళీ స్థలంలో జిమ్ నిర్మాణం సగంలో ఆగిపోయినది. అలాగే దాతలు కేవలం విద్యకోసం దానం చేసిన స్థలాన్ని జిమ్‌కి గానీ, కార్పొరేషన్ ఆఫీసులకు గాని వినియోగించకుండా మొత్తాన్ని A.K.T.P.M. స్కూల్‌కే కేటాయించాలని, ఆ స్కూలు ఆవరణలో ఉన్న సర్కిల్ - 2 ఆఫీసును తాడంకి వారి వీధిలోని కార్పొరేషన్ స్థలంలోనికి మార్చవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

181/481- సత్యనారాయణ పురంలో ఉన్న డ్వాక్రా మహిళా సంఘాలు ఒకచోట సమావేశం అగుటకు గాను తగు ప్రదేశం ఇవ్వవలసిందిగా ప్రతిపాదించుచున్నాను.

182/482- సత్యనారాయణ పురం N.R.P రోడ్డులో ఉన్నటువంటి హాకర్ల వలన రోడ్డు శుభ్రత గాని ట్రాఫిక్ సమస్య గాని అధికంగా ఉండటం వలన వారిని మరొక ప్రదేశానికి మార్చవలసిందిగా ప్రతిపాదించుచున్నాను.

183/483- సత్యనారాయణపురం B.R.T.S. రోడ్డు ప్రక్కన కలిగినటువంటి రైల్వే వారి ఖాళీ స్థలంలో చెత్తా, చెదారం ఎక్కువై స్థలం నిరుపయోగంగా ఉన్నది. కావున రైల్వే వారికి తగు నోటీసులు ఇచ్చి మన కార్పొరేషన్ వారు గ్రీన్ కారిడార్‌ను ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

## ది.13-11-2014 గురువారము ఉదయము గం.10.30 ని.లకు జరుగు సాధారణ సర్వ సభ్య సమావేశములో కమీషనరు గారిచే ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు

184/484- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో గల శాంతినగర్, పాయకాపురంలో శ్రీ శారద విద్యాలయము లీజు విషయములో తీసుకొనిన నిర్ణయాలపై శ్రీ పిన్నం రాజు త్రిమూర్తి రాజు, 46వ వార్డు మెంబరు గారిచే పెట్టబడిన ప్రతిపాదనపై ఆఫీసు రిమార్కులతో తదుపరి సమావేశము నందు ఉంచవలసినదిగా ది.06-08-2014న తీర్మానించిన కౌన్సిలు వారి తీర్మానము నెం.75ను చదవడమైనది.

సదరు తీర్మానమును అనుసరించి, ఆఫీసు రిమార్కులను ఈ క్రింది విధముగా సమర్పించడమైనది.

1) శాంతినగర్ పాయకాపురంలో శ్రీ శారదా విద్యాలయం పేరుతో స్కూలు ఏర్పాటు చేయు నిమిత్తం శ్రీ రామకృష్ణ సమితివారు నగరపాలక సంస్థకు చెందిన 1.22 సెంట్లు స్థలమును లీజుకు యివ్వవలసినదిగా కోరినందున ది 13-5-1981న గల కౌన్సిల్ తీర్మానము నెం.241 ప్రకారము 25 సంవత్సరముల కాలమునకు ఉచితముగా లీజుకు కేటాయించుట జరిగినది.

2) శ్రీ రామకృష్ణ మిషన్ వారు సదరు స్థలములో స్కూలు నిర్మాణము చేసుకొని ది.1-5-1981 నుండి స్కూలు ప్రారంభించుట జరిగినది.

3) లీజు కాలము ది.1-5-1981 నుండి ది.31-5-2006 వరకు 25 సంవత్సరములు అమలులో ఉన్నది.

4) సదరు లీజు ప్రాంగణములో ఉన్న కట్టడములు శ్రీ రామకృష్ణ మిషన్ వారి స్వంతముగా నిర్మించుట జరిగినది. లీజు కేవలం స్థలమునకు మాత్రమే.

5) శ్రీ శారదా విద్యాలయం పాఠశాలకు కేటాయించిన స్థలము ప్రస్తుత మార్కెట్ విలువ చాలా ఎక్కువగా ఉన్నప్పటికిని సదరు స్థలములో పాఠశాల నిర్వహించుచున్నందున ది.24-11-2010న స్థాయీ సంఘము వారి తీర్మాను నెం.75 ప్రకారము లీజు కాలము మరియొక 3 సంవత్సరములు ది.1-6-2006 నుండి ది.31-5-2009 వరకు పొడిగించుచూ సంవత్సరమునకు లీజు మొత్తము రూ.2,50,000/-లుగా పెంపుదల చేసి మరియు ది.1-6-2009 నుండి 31-5-2012 వరకు 33 1/3 శాతము చొప్పున పెంపుదల చేసి సంవత్సరమునకు లీజు మొత్తము రూ.3,33,325/-లుగా నిర్ణయించుచూ లీజు బకాయిలను వెంటనే చెల్లించవలసినదిగాను మరియు లీజు పొడిగింపు కాలమునకు రిజిష్టరు అగ్రిమెంటు ఆఫీసునకు సమర్పించవలసినదిగా లీజుదారునికి తెలియజేయుచూ సదరు స్థలమునకు పెంపుదల చేసిన లీజు మొత్తము అంగీకారము లేనిచో, సదరు లీజును రద్దుపరచుకొని స్థలమును నగరపాలక సంస్థవారికి స్వాధీనము చేయవలసినదిగా లీజుదారునికి తెలియజేయుట జరిగినది.

6) అప్పటి నుండి, సదరు లీజుదారుడు పెంచిన రేటు ప్రకారము అద్దె బకాయిలను అనగా ది.1-06-2006 నుండి చెల్లించుటలేదు. సదరు ప్రాంగణముపై ది.31-05-2014 నాటికి రూ.24,16,625/-లు అద్దె బకాయిలు చెల్లించవలసియున్నది. తదుపరి అనగా ది.1-06-2012 నుండి లీజు కూడా అమలులో లేదు.

7) యిట్టి పరిస్థితులలో 25 సంవత్సరముల లీజుకాలము ముగిసిన అన్ని లీజులను ఖాళీ చేయించి, ఆక్షన్ నిర్వహించవలసినదిగా ఆదేశిస్తూ, G.O.No.120, తేది 31-3-2011న ఉత్తర్వులు జారీ చేసినారు. అంతేగాక, 25 సంవత్సరములు లీజు కాలపరిమితి పూర్తి అయిన లీజు ప్రాంతములకు తదుపరి లీజు కొనసాగింపు విషయముపై ప్రభుత్వమువారికి ఎటువంటి ప్రతిపాదనలు పంపరాదని స్పష్టముగా ఆదేశించియున్నారు.

8) సదరు ప్రభుత్వ ఉత్తర్వులు ప్రకారము శ్రీ రామకృష్ణ మిషన్ వారికి లీజుకు ఇచ్చిన స్థలము 25 సంవత్సరములు దాటినందున సదరు విషయమును స్థాయీ సంఘము వారి ముందుంచగా ది.28-2-2014న గల స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.1642 నందు శ్రీ శారదా విద్యాలయం వారికి లీజుకు యిచ్చిన స్థలమును తిరిగి స్వాధీనము చేసుకొనవలసినదిగా తీర్మానము చేయుట జరిగినది.

9) యిట్టి పరిస్థితులలో సదరు లీజుదారులైన శ్రీ రామకృష్ణ మిషన్ వారితో సంప్రదింపులు జరిపి, సదరు లీజు ప్రాంగణమును స్వాధీనము చేసుకొనుటకుగాను చర్యలు తీసుకొనబడుచున్నవి.

కనుక సదరు లీజు విషయమై, తదపరి చర్యలపై తగు నిర్ణయము చేయుటకుగాను కౌన్సిల్ వారి ముందుంచిన, ఆఫీసు వారి రిమార్కులు చదవడమైనది. (Rc.N5-45017/1976)

185/485- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో గల అజిత్‌సింగ్ నగర్‌లో వివేకానంద సెంటినరీ పాఠశాల లీజు విషయములో తీసుకొనిన నిర్ణయాలపై శ్రీ పిన్నం రాజు త్రిమూర్తి రాజు, 46వ వార్డు మెంబరు గారిచే పెట్టబడిన ప్రతిపాదనపై ఆఫీసు రిమార్కులతో తదుపరి సమావేశము నందు ఉంచవలసినదిగా ది.06-08-2014న తీర్మానించిన కౌన్సిలు వారి తీర్మానము నెం.74ను చదవడమైనది.

సదరు తీర్మానమును అనుసరించి, ఆఫీసు రిమార్కులను ఈ క్రింది విధముగా సమర్పించడమైనది.

1) విజయవాడ మునిసిపాలిటి వారు 1976 సంవత్సరములో L.P.No.47/74 నందు అజిత్‌సింగ్‌నగర్‌లో గల మురికివాడలు తొలగించి నందున ఖాళీగా ఉన్న 6,376 చ.గ.లలో స్కూలు ఏర్పాటు చేయు నిమిత్తము శ్రీ రామకృష్ణ మిషన్ వారికి సంవత్సరమునకు లీజు మొత్తము రూ.400/-లు చెల్లించు పద్ధతిపై 50 సంవత్సరములు కాలమునకు లీజుకు కేటాయించుట జరిగినది.
2) శ్రీ రామకృష్ణ మిషన్ వారు సదరు స్థలములో స్కూలు నిర్మాణము చేసుకొని ది.12-6-1977 నుండి స్కూలు ప్రారంభించుట జరిగినది.
3) శ్రీ రామకృష్ణ మిషన్ వారికి 50 సంవత్సరములు లీజుకు ఇచ్చినందున ప్రభుత్వము వారి అనుమతి కొరకు పంపగా G.O.Ms.No.538, తేది.01-10-1986 నందు 25 సంవత్సరములకు మాత్రమే అనుమతి యిచ్చుచూ ఉత్తర్వులు జారీ చేయుట జరిగినది.
4) ప్రభుత్వ ఉత్తర్వులు ప్రకారము లీజు కాలము ది.12-6-1977 నుండి ది.11-6-2002 వరకు 25 సంవత్సరములు అమలులో ఉన్నది.
5) సదరు లీజు ప్రాంగణములో ఉన్న కట్టడములు శ్రీ రామకృష్ణ మిషన్ వారి స్వంతముగా నిర్మించుట జరిగినది. లీజు కేవలం స్థలమునకు మాత్రమే.
6) ది.11-6-2002 తేదితో 25 సంవత్సరములు లీజు కాలపరిమితి ముగిసి నందున ది: 29-9-2002న గల స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.372 ప్రకారము మరియొక 3 సంవత్సరములు అనగా ది: 12-6-2002 నుండి ది: 11-6-2005 వరకు సంవత్సరమునకు లీజు మొత్తము రూ.25,000/-లు చొప్పున చెల్లించు పద్ధతిపై లీజు కాలపరిమితి పొడిగించుట జరిగినది.
7) శ్రీ రామకృష్ణ సమితివారు సంవత్సరమునకు రూ.25,000/-లు లీజు సొమ్ము చెల్లించుటకు స్కూలు మేనేజ్‌మెంటు వారికి భారమగునని తెలియజేసినందున సదరు విషయమును స్థాయీ సంఘము వారి ముందుంచగా ది 24-11-2010న గల స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.75 ప్రకారము ది 12-6-2002 నుండి ది 11-6-2005 వరకు పొడిగించిన కాలమునకు సంవత్సరమునకు లీజు మొత్తము రూ.25,000/-లు నుండి రూ.4,000/-లకు తగ్గించుట జరిగినది.
8) లీజు కాలపరిమితి ది.11-6-2005 తేదితో 3 సంవత్సరములు పూర్తి అయినందున ది.12-6-2005 నుండి 11-6-2008 వరకు 33 1/3% చొప్పున (4000 + 1333 = 5,333) పెంపుదల చేయుట జరిగినది.
9) ది.11-6-2008 తేదితో లీజు కాలపరిమితి 3 సంవత్సరములు ముగిసినందున మరియొక 3 సంవత్సరములు ది: 12-6-2008 నుండి 11-6-2011 వరకు 33 1/3% చొప్పున (5333 + 1778 = 7,111) పెంపుదల చేయుట జరిగినది. అదే ప్రకారముగా లీజుదారుడు అద్దె బకాయిలను ది.11-06-2011 వరకు చెల్లించియున్నారు.

10) వివేకానంద సెంటినరి పాఠశాలకు కేటాయించిన స్థలము ప్రస్తుత మార్కెట్ విలువ చాలా ఎక్కువగా ఉన్నప్పటికిని సదరు స్థలములో పాఠశాల నిర్వహించుచున్నందున ది.24-11-2010న స్థాయీ సంఘము వారి తీర్మాను నెం.75 ప్రకారము లీజు కాలము మరియొక 3 సంవత్సరములు ది.12-6-2011 నుండి ది.11-6-2014 వరకు పొడిగించుచూ సంవత్సరమునకు లీజు మొత్తము రూ.1,50,000/-లుగా పెంపుదల చేసి, లీజు బకాయిలను వెంటనే చెల్లించవలసినదిగాను మరియు లీజు పొడిగింపు కాలమునకు రిజిష్టరు అగ్రిమెంటు ఆఫీసునకు సమర్పించవలసినదిగా లీజుదారునికి తెలియజేయుచూ సదరు స్థలమునకు పెంపుదల చేసిన లీజు మొత్తము అంగీకారము లేనిచో, సదరు లీజును రద్దుపరచుకొని స్థలమును నగరపాలక సంస్థవారికి స్వాధీనము చేయవలసినదిగా లీజుదారునికి తెలియజేయుట జరిగినది.

11) అప్పటి నుండి, సదరు లీజుదారుడు పెంచిన రేటు ప్రకారము అద్దె బకాయిలను అనగా ది.12-06-2011 నుండి చెల్లించుటలేదు. సదరు ప్రాంగణముపై ది.11-06-2014 నాటికి వరకు రూ.4,50,000/-లు అద్దె బకాయిలు చెల్లించవలసియున్నది. తదుపరి అనగా ది.12-06-2014 నుండి లీజు కూడా అమలులో లేదు.

12) యిట్టి పరిస్థితులలో 25 సంవత్సరముల లీజుకాలము ముగిసిన అన్ని లీజులను ఖాళీ చేయించి, ఆక్షన్ నిర్వహించవలసినదిగా ఆదేశిస్తూ, G.O.No.120, తేది 31-3-2011న ఉత్తర్వులు జారీ చేసినారు. అంతేగాక, 25 సంవత్సరములు లీజు కాలపరిమితి పూర్తి అయిన లీజు ప్రాంతములకు తదుపరి లీజు కొనసాగింపు విషయముపై ప్రభుత్వమువారికి ఎటువంటి ప్రతిపాదనలు పంపరాదని స్పష్టముగా ఆదేశించియున్నారు.

13) సదరు ప్రభుత్వ ఉత్తర్వులు ప్రకారము శ్రీ రామకృష్ణ మిషన్ వారికి లీజుకు ఇచ్చిన స్థలము 25 సంవత్సరములు దాటినందున సదరు విషయమును స్థాయీ సంఘము వారి ముందుంచగా ది.28-2-2014న గల స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.1642 నందు వివేకా సెంటినరి స్కూలు వారికి లీజుకు యిచ్చిన స్థలమును తిరిగి స్వాధీనము చేసుకొనవలసినదిగా తీర్మానము చేయుట జరిగినది.

14) యిట్టి పరిస్థితులలో సదరు లీజుదారులైన శ్రీ రామకృష్ణ మిషన్ వారితో, సంప్రదింపులు జరిపి, సదరు లీజు ప్రాంగణమును స్వాధీనముచేసుకొనుటకుగాను చర్యలు తీసుకొనబడుచున్నవి.

కనుక సదరు లీజు విషయమై, తదపరి చర్యలపై తగు నిర్ణయము చేయుటకుగాను కౌన్సిల్ వారి ముందుంచిన, ఆఫీసు వారి రిమార్కులు చదవడమైనది. (Rc.N5-45017/1976)

186/486- ది.15-09-2014న కమీషనరు గారిచే సమర్పించబడిన ఈ క్రింది ప్రతిపాదనపై, విజయవాడ నగరపాలక సంస్థ స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.3, ది.19-09-2014 చదవడమైనది. సదరు ప్రతిపాదనలో ఈ క్రింది విధముగా సమర్పించబడినది.

విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియం కాంప్లెక్సులోని మూడు అంతస్థులలో గల ఖాళీగా ఉన్న 20148 చ.అ.ల ఆఫీసు వసతిని లీజుకిచ్చుటకుగాను టెండరు-కం-బహిరంగ వేలము నోటీసు జారీచేసి, ది.11-11-2008న బహిరంగవేలము నిర్వహించబడినది. సదరు సింగిల్ టెండరుగా M/s. వి.బి.యం.కాలేజి కమిటీ వారు మాత్రమే టెండరు దాఖలు చేసిన మీదట మరియు సదరు టెండరు నందు వారు ఆఫీసు వారు నిర్ణయించిన నెలసరి అద్దె కన్నా తక్కువగా ఆఫరు చేసినందున వారితో సంప్రదింపులు జరుపవలసినదిగా సూచించిన స్థాయీ సంఘమువారి తీర్మానము నెం.335 ననుసరించి, వారితో సంప్రదింపులు జరిపినప్పటికీ, టెండరులో ఆఫరు చేసిన అద్దె పెంచుటకు నిరాకరించిన మీదట తిరిగి మరొక పర్యాయము ది.28-01-2009 న టెండర్లు పిలుచుట జరిగినది.

సదరు పై పేర్కొన్న టెండర్లులో కూడా M/s. వి.బి.యం.కాలేజి కమిటీ వారు మాత్రమే ఏకైక టెండరును దాఖలు చేసిన మీదట మరియు సదరు టెండరులో కూడా అప్‌సెట్ విలువ కంటే తక్కువ మొత్తము ఆఫరు చేసినందున, స్థాయీ సంఘము వారు తీర్మానము నెం.406, తేదీ.11-02-2009 ద్వారా నెలకు రూ.1,30,288/-లను అద్దెగా నిర్ణయించుట జరిగినది. సదరు మొత్తము M/s. వి.బి.యం.కాలేజి కమిటీ వారు చెల్లించుటకు మరియు గుడ్‌విల్‌గా రూ.8,56,000/- మరియు 6 నెలల అద్దెను సెక్యూరిటీ డిపాజిట్టు నిమిత్తము రూ.7,81,728/- మొత్తము వెరశి రూ.16,37,728లు చెల్లించుటకు అంగీకరించిన మీదట సదరు మొత్తము వసూలుచేసి, పై పేర్కొన ఆఫీసు వసతి అద్దెకు యిచ్చుట జరిగినది. ఆ ప్రకారముగా ది.01-07-2009న ఉత్తర్వులు జారీచేయబడినవి. తదుపరి సదరు లీజుదారులైన M/s. వి.బి.యం.కాలేజి కమిటీ వారు సదరు లీజు ప్రాంగణము శిదిలావస్థలో ఉండి, ఉపయోగమునకు అనుకూలముగా లేదని, వెంటనే మరమ్మత్తులు చేయించవలసినదిగాను, తదుపరి మాత్రమే లీజు ప్రాంగణమును స్వాధీనము చేసుకొనెదమని, అర్జీలను అనేక దఫాలు దాఖలు చేసియున్నారు. సదరు విషయము

చాలా కాలములో పెండింగ్‌లో ఉన్నందున, రిపేర్లకుగాను రూ.18,00,000లు ఖర్చు అగునని అంచనా వేసిన మీదట, సదరు రిపేర్లను లీజుదారులే నిర్వహించుకునే విధముగాను మరియు సదరు రిపేర్ల ఖర్చును అద్దె బకాయిల నుండి మినహాయించుగాను అంగీకరించుట జరిగినది. ఆ విధముగా లీజుదారులకు ఉత్తర్వులు యివ్వబడినందున, లీజుదారులు రిపేర్లు చేయించడమైనది.

సదరు పై పేర్కొన్న లీజు ది.01-07-2009న ఉత్తర్వుల ద్వారా జారీచేయబడినందున, సదరు లీజుకాలము ది.01-07-2009 నుండి లెక్కించి, నెలకు రూ.1,30,288 చొప్పున లెక్కించి, అద్దె బకాయిలను చెల్లించవలసినదిగా నోటీసులు జారీచేయబడినవి. కాని, సదరు లీజుదారు, వారు నవంబరు-2011 నుండి మాత్రమే సదరు లీజుప్రాంగణమును స్వాధీనము చేసుకొనుట జరిగినందున, అప్పటి నుండి మాత్రమే అద్దె బకాయిలు చెల్లించెదమనినందున, సదరు విషయము వివాదగ్రస్థమై ది.18-06-2012న మొత్తము బకాయిలుగా రూ.27,33,834లు చెల్లించవలసినదిగా ఆఖరి నోటీసును జారీ చేసిన మీదట, సదరు లీజుదారుడు గౌ.ఆంధ్రప్రదేశ్ హైకోర్టు వారిని ఆశ్రయించి, W.P.No.19132/2012గా కేసు నమోదు చేసిన మీదట, సదరు గౌరవ కోర్టు వారు ది.07-06-2012 నాటి ఉత్తర్వుల ద్వారా నగరపాలక సంస్థ వారు లీజుదారుని సదరు లీజు ప్రాంగణము ఖాళీ చేయించరాదని, మరియు లీజుదారుడు రూ.8,00,000లు డిపాజిట్ చేయివలసినదిగాను మధ్యంతర ఉత్తర్వులు జారీచేసియున్నారు. సదరు ఉత్తర్వుల ప్రకారము రూ.8,00,000లు డిపాజిట్‌ను చెల్లించియున్నారు. సదరు కేసు యింకనూ పెండింగ్‌లో కలదు మరియు మధ్యంతర ఉత్తర్వులు కూడా అమలులో కలదు.

సదరు లీజు వ్యవహారము కోర్టులో ఉన్నందున తదుపరి లీజు పొడిగింపు విషయమై, అనవసర జాప్యానికి దారితీసి, ఆర్థిక నష్టము కలిగే అవకాశము ఉన్నందున ఈ విషయమై చర్చల ద్వారా పరిష్కరించుటకుగాను నగరపాలక సంస్థ చట్టము నందలి సెక్షన్-674(H) ననుసరించి, సంప్రదింపులు జరిపిన మీదట, సదరు లీజుదారులు వారి లీజు విషయమై ఈ క్రింది విధముగా ఒప్పందము చేసుకొనుట జరిగినది.

1. సదరు కోర్టులో పెండింగ్‌లో ఉన్న W.P.No.19132/2012ను ఉపసంహరించుకొనుటకు అంగీకారము.
2. సదరు కోర్టు వారి మధ్యంతర ఉత్తర్వుల ప్రకారము చెల్లించిన రూ.8,00,000లను నగరపాలక సంస్థ వారికే వదిలివేయుటకు మరియు సదరు మొత్తమును వాపసు కోరకుండుటకు అంగీకారము.
3. సదరు భవన మరమ్మత్తులకు గాను లీజుదారుచే ఖర్చు చేయబడిన మొత్తములో అంచనా మొత్తము రూ.18,00,000లకుగాను నగరపాలక సంస్థచే ఖర్చు చేయబడిన రూ.3,09,233లు మినహాయించి, మిగిలిన రూ.14,90,767లను రాబోయే అద్దె బకాయిల నుండి ప్రతి నెల రూ.65,000లు చొప్పున సదరు మొత్తము పూర్తగు వరకు (అనగా 23 నెలలు) మినహాయించుకొనుటకు అంగీకారము.
4. వారి లీజుకాలమును ది.01-07-2009నకు బదులుగా నవంబరు-2011 నుండి లీజు మొదలయినట్లుగా పరిగణించి, ఆ విధముగా బకాయిల లెక్కింపు చేయవలెను. గతములో యిచ్చిన ది.18-06-2012 నాటి ఫైనల్ నోటీసును ఉపసంహరించుకొనవలెను.
5. సదరు పై పేర్కొనిన లీజు నవంబరు-2011తో మొదలయినట్లుగా పరిగణించిన మీదట, అకోబరు-2014 నాటికి మూడు సంవత్సరముల కాలము ముగుస్తున్నందున G.O.Rt.No.535 MA, dt.08-07-1998 and G.O.Rt.No.791 MA, dt.01-07-2002 లను ననసరించి, మరొక మూడు సంవత్సరముల కాలము అనగా నవంబరు-2014 నుండి అక్టోబరు-2017 వరకు ప్రస్తుత అద్దెపై 33 1/3%

పెంపుదలపై అనగా నెలకు రూ.43,425లు వెరశి రూ.1,73,713 చొప్పున లీజు కొనసాగించుటకు అంగీకారము.

పై షరతులకు అంగీకరిస్తూ సదరు లీజుదారుడు రూ.100 స్టాంపు పేపరుపై అండర్‌టేకింగ్ సమర్పించియున్నందున, మరియు సదరు సంప్రదింపులు నగరపాలక సంస్థకు ఆర్థికముగా ఉపయుక్తముగా ఉన్నందున మరియు అనవసరపు కోర్టు వ్యాజ్యములను నివారించుకునే ఉద్దేశ్యముతో, పై సంప్రదింపుల నిర్ణయాలను ఆమోదించవలసినదిగా కోరుతూ ఉన్న ఆఫీసు వారి సూచన చదవడమైనది. సదరు ప్రతిపాదనపై వాయిదా వేయుచూ, మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ వారి అభిపాయముతో తదుపరి సమావేశములో ఉంచవలసినదిగా తీర్మానించినందున, శ్రీ ఎ.గోపాలశాస్త్రి, అడ్వకేట్ & మున్సిపల్ కార్పోరేషన్ స్టాండింగ్ కౌన్సెల్ వారి నుండి ది.22-09-2014న పొందిన లీగల్ అభిప్రాయంను స్థాయీ సంఘము వారి ముందుంచుతూ, సదరు అభిప్రాయములో మున్సిపల్ స్టాండింగ్ కౌన్సెల్ వారు చర్చలలో జరిగిన ఒప్పంద వివరములు అంగీకారయోగ్యముగా ఉన్నవని, ఈ సమస్యను పూర్తిగా ముగించుటకు దోహదపడునని, సాధారణముగా సహజ న్యాయమునకు కోర్టులకు మొగ్గుచూపునని, ప్రస్తుతము ఈ కేసులో లీజుదారునికే గెల్చే అవకాశము ఉన్నదని, అభిప్రాయపడుతూ, హైకోర్టులో పెండింగ్‌లో ఉన్న రిట్ పిటిషన్‌ను ఉపసంహరించుకునే షరతుతో కాంప్రమైజ్ ప్రొపజల్‌ను అంగీకరించవచ్చునని తెలపియున్నందున, సదరు విషయమై పై పేర్కొనిన సంప్రదింపుల నిర్ణయాలను ఆమోదము కోరడమైనది. అందుపై, స్థాయీ సంఘము వారు, వారి తీర్మానము నెం.94, ది.24-10-2014 ద్వారా సదరు అంశము నందు నగరపాలక సంస్థకు తీవ్ర నష్టము వాటిల్లినందున, ది.01-07-2009 నుండి అద్దె వసూలు చేయుటకుగాను మరియు ఆ విధముగా ఒప్పందాలను సరిచేయవలసినదిగాను తీర్మానించియున్నారు. ఈ విషయమై తెలియజేయునది ఏమనగా, హైదరాబాద్ నగరపాలక సంస్థ చట్టము నందలి సెక్షన్-674 (h) ననుసరించి, పెండింగ్‌లో ఉన్న కోర్టు కేసులపై, సంప్రదింపుల ద్వారా పరిష్కరించుకొనుటకుగాను, కమీషనరు గారికి గల వెసూలుబాటు దృష్ట్యా తీసుకొన్న చర్యలను స్థాయీ సంఘము వారి ఆమోదము కొరకు ఉంచబడినవి. సదరు ఒప్పందము నందలి అంశములను స్టాండింగ్ కౌన్సెల్ వారు కూడా ఆమోదము తెల్పియున్నారు.

ప్రస్తుతము కోర్టులో పెండింగ్‌లో ఉన్న W.P.No.19132/2012 నందు లీజుదారునకు ది.01-07-2009 నుండి అద్దె చెల్లించే విషయమై, మధ్యంతర స్టే ఉత్తర్వులు కలవు. అట్టి పరిస్థితులలో సదరు కోర్టు కేసు పరిష్కారమునకై చేసిన చర్చల పర్యవసానమైన నిర్ణయాలను కాదని, తిరిగి మరల ది.01-07-2009 నుండి లీజు అమలుచేయవలసినదిగా పేర్కొనటం సమంజసముగా లేనందున మరియు లీజుదారులు, సదరు లీజు ప్రాంగణమును నవంబర్-2011 నుండి మాత్రమే స్వాధీనపరచుకొన్నట్లుగా చూపబడిన ఆధారములపై సంతృప్తి చెందినమీదట మాత్రమే, ఈ ఒప్పందమునకు అంగీకరించినబడినది. ఈ విషయమై, కోర్టులు కూడా సహజ న్యాయ సూత్రాలకు మొగ్గుచూపే అవకాశమున్నందున మరియు రికార్డుపరముగా లీజుదారునకు అనుకూలముగా ఉన్నందున, మరియు ఈ ఒప్పందము చేసుకొనుట వలన నేరుగా రూ.8.00 లక్షలు కోర్టు ఉత్తర్వుల ప్రకారము డిపాజిట్‌గా చెల్లించబడిన మొత్తమును వదులుకొనుటకుగాను లీజుదారులు అంగీకరించినందున, మరియు వారికి రిపేర్ల నిమిత్తము ముదరాగా యివ్వవలసిన రూ.14,90,767లను వాయిదా పద్ధతిలో నెలకు రూ.65,000 చొప్పున, ఏ విధమైన వడ్డీ ఆశించకుండా మినహాయించుకొనుటకు అంగీకరించినందన, ఈ సంప్రదింపులలో చేసుకొనిన ఒప్పందము నగరపాలక సంస్థకు లాభదాయకముగా భావించడమైనది. కనుక, స్థాయీ సంఘము వారు చేసిన తీర్మానము నెం.94, ది.24-10-2014 వలన సమస్య మళ్లీ మొదటకు వచ్చునని, అందువలన కోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసునందు లీజుదారునకు అనుకూలముగా తీర్పు వచ్చిన యెడల, రూ.8.00 లక్షలు

డిపాజిట్‌గా చెల్లించిన మొత్తము కోల్పోవటమే కాక రిపేర్ల నిమిత్తము యివ్వవలసిన మొత్తము కూడా ఒకే పర్యాయము చెల్లించవలసిన పరిస్థితి ఏర్పడవచ్చును. కనుక, సదరు తీర్మానము నెం.94, ది.24-10-2014 ను రద్దుచేయుటకుగాను, నగరపాలక సంస్థ చట్టము నందలి సెక్షన్-97(2) ననుసరించి, తగు నిర్ణయము కొరకు కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు వారి సూచన చదవడమైనది.
(ఆర్‌సి.ఎన్5-25410/2002)

187/487- విజయవాడ నగరపాలక సంస్థలో ప్రస్తుతము రెండు శానిటరీ సూపర్‌వైజర్ పోస్టులు మంజూరు కాబడియున్నవి. సదరు పోస్టుల నందు శ్రీ పి. జయసూర్య మరియు శ్రీమతి యం.ఎ.యం. ద్వారకామయి గార్లు పనిచేయుచున్నారు. శ్రీమతి యం.ఎ.యం. ద్వారకామయి గారు వయో పరిమితి నిండిన పిదప ది.31-08-2014న పదవీ విరమణ చేయడం జరిగినది.

సదరు శానిటరీ సూపర్‌వైజరు పోస్టును ప్రమోషన్‌పై పూర్తిచేయవలసియున్నది. అందులకుగాను సీనియర్ శానిటరీ ఇన్‌స్పెక్టరు కేడర్ నుండి పూరించవలయును. విజయవాడ నగరపాలక సంస్థలో శ్రీ యస్.వి.సుబ్బారావు సీనియర్ శానిటరీ ఇన్‌స్పెక్టరుగారు ది.29-11-1991 నుండి విధులు నిర్వహించుచున్నారు. గవర్నమెంటు వారి ఉత్తర్వులు నెం.5 ప్రకారము రోస్టర్ పాయింటు కేడర్ సంఖ్య 5 దాటిన వారికి మాత్రమే వర్తించును. ఈ యొక్క శానిటరీ సూపర్‌వైజరు పోస్టులు కేవలము రెండు మాత్రమే గనుక రోస్టర్ పాయింట్స్ వర్తించదు.

సీనియర్ శానిటరీ ఇన్‌స్పెక్టరు గారైన శ్రీ యస్.వి.సుబ్బారావు గారికి శానిటరీ సూపర్‌వైజర్‌గా ప్రస్తుతము ఖాళీగా ఉన్న శ్రీమతి యం.ఎ.యం.ద్వారకామయి గారి పోస్టు నందు పదోన్నతి కల్పించుటకు కౌన్సిలు వారిని కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.F2-130126/2014)

188/488- భారత ప్రభుత్వము వారు దేశములో 60 నగరములను సోలార్ నగరములుగా అభివృద్ధి పరచవలెనని గుర్తించినారు. సాంప్రదాయేతర ఇంధన వనరుల మంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వము, డైరెక్టర్ వారి లేఖ నెం.40/09/2008-09/UICA(SE), Dt.08-02-2011 నందు విజయవాడను సోలార్ నగరముగా గుర్తించినట్లు తెలియపరిచినారు. సోలార్ నగరము అభివృద్ధి కార్యక్రమములో పరివేక్షించుటకు నెడ్‌క్యాప్‌ను నోడల్ ఏజెన్సీగా నియమించినారు.

సోలార్ నగరము అభివృద్ధికి సంబందించిన కార్యచరణలో భాగంగా మరియు మేనేజింగ్ డైరెక్టర్, నెడ్‌క్యాప్, హైదరాబాద్ వారి యొక్క సూచన మేరకు ప్రధమముగా 5 చోట్ల ఒక్కటి రూ. 1.0 కోట్ల చొప్పున 100 KW సామర్ధ్యము గల సోలార్ సిస్టమ్స్‌ను (నెట్ మీటరింగ్ పద్ధతి) ఏర్పాటు చేయుటకు ది. 14-10-13 న మొత్తము రూ.5 కోట్లలో 50% కేంద్ర ఆర్ధిక సహాయము క్రింద కోరుచూ ప్రతిపాదనలు పంపించుట జరిగినది.

సాంప్రదాయేతర ఇంధన వనరుల మంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వము, డైరెక్టర్ వారి లేఖ నెం.40/09/2008-09/UICA(SE), Dt.22-09-2014న కేంద్ర ఆర్ధిక సహాయము 30%గా ప్రతిపాదించి రూ. 1.50 కోట్లు ఇస్తున్నట్లుగా ఈ క్రింది ప్రదేశములో నెడ్‌క్యాప్, హైదరాబాద్ వారి ద్వారా ఏర్పాటు చేయవలసినదిగా తెలియబరిచినారు.

| క్ర. సం. | ప్రదేశము | సామర్ధ్యము | పథకము విలువ (రూ.) | కేంద్ర ఆర్ధిక సహాయము(రూ.) |
|---|---|---|---|---|
| 1 | వి.యం.సి ప్రధాన కార్యాలయము | 100 KW | 100 లక్షలు | 30 లక్షలు |
| 2 | వి.యం.సి కౌన్సిల్ హాల్ | 100 KW | 100 లక్షలు | 30 లక్షలు |
| 3 | హెడ్ వాటర్ వర్క్స్ | 100 KW | 100 లక్షలు | 30 లక్షలు |
| 4 | యస్.టి.పి., సింగ్ నగర్ | 100 KW | 100 లక్షలు | 30 లక్షలు |
| 5 | యస్.టి.పి., రామలింగేశ్వర్ నగర్ | 100 KW | 100 లక్షలు | 30 లక్షలు |
| | **మొత్తము** | **500 KW** | **500 లక్షలు** | **150 లక్షలు** |

మేనేజింగ్ డైరెక్టర్, నెడ్‌క్యాప్, హైదరాబాద్ వారి లేఖ నెం.Nil, ది.01-10-2014నందు సోలార్ సిస్టమ్స్‌ను (నెట్ మీటరింగ్ పద్ధతి) ఏర్పాటు చేయుటకు రెండు అంశములు ప్రతిపాదించినారు.

1) వి.యం.సి. వాటా క్రింద వచ్చు 70% (రూ.3.50 కోట్లు) చెల్లించినచో సోలార్ సిస్టమ్స్‌ను సాంప్రదాయేతర ఇంధన వనరుల మంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వము వారి నిబంధనల ప్రకారము ఏర్పాటు చేయుటకు తగు చర్యలు తీసుకొనబడునని.

**( లేదా )**

2) BOOT పద్ధతిన సోలార్ సిస్టమ్స్‌ను ఏర్పాటు చేసి కేంద్ర ఆర్థిక సహాయము (రూ.1.50 కోట్లు) పోగా మిగిలిన మొత్తము రూ.3.50 కోట్లునకు ఉత్పత్తి అయిన సౌరవిద్యుత్‌కు నెలవారి చొప్పున వి.యం.సి., నెడ్‌క్యాప్ మరియు బిడ్డర్‌ల మధ్య కుదిరిన అవగాహనా ఒప్పందము (రేటు) ప్రకారము కాలపరిమితి పూర్తి అగువరకు వి.యం.సి. చెల్లించవలయును మరియు కాలపరిమతి ముగిసిన పిదప సోలార్ సిస్టమ్‌ను వి.యం.సి. వారికి స్వాదీనపరచబడును. ఆ తదుపరి వి.యం.సి. వారు నిర్వాహణ చేయవలసియుండును.

పైన తెలిపిన రెండు అంశములలో ఒకదానిని నెడ్‌క్యాపె వారికి తెలియపరచినచో తదుపరి చర్య తీసుకునబడునని తెలియజేసినారు.

పై విషయమునందు కమీషనరు గారు 2వ అంశము ప్రకారము తగు చర్యలు తీసుకొనవలసినదిగా ది.30-10-2014న సూచించినారు. ఈ విషయమును కౌన్సిల్ వారు తగు నిర్ణయము కొరకు ముందు ఉంచడమైనది.

(Rc.E3.148888/2008)

189/489- విజయవాడ నగరపాలక సంస్థకు సంబందించిన అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ కేసులను, రెవిన్యూ సంబందిత సివిల్ మిస్‌లీనియస్ సెకండ్ అప్పీల్ (CMSA) కేసులు మరియు యితర ఆర్థికపరమైన ముఖ్యమైన కేసులను వాదించుటకు కౌన్సిల్ తీర్మానము నెం.04/282, తేది.31-05-2014 ద్వారా శ్రీమతి జి.ఝాన్సీ, అడ్వకేటు వారిని విజయవాడ నగరపాలక సంస్థ స్టాండింగ్ కౌన్సిలుగా 31-10-2014 వరకు కొనసాగించుటకు సదరు తీర్మానములో ఆమోదించడమైనది.

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు నందు పెండింగ్‌లో వున్న సుమారు 136 సివిల్ మిస్‌లీనియస్ సెకండ్ అప్పీల్ కేసులు మరియు 34 యితర ఆర్థిక పరమైన ముఖ్యమైన కేసులను శ్రీమతి జి.ఝాన్సీ, అడ్వకేటువారే వాదించుచున్నందున మరియు ఆంధ్రప్రదేశ్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ కేసులను వాదించుటకు ప్రభుత్వము వారు ఎవరిని నియమించనందున, రెవిన్యూ సివిల్ మిస్‌లీనియస్ సెకండ్ అప్పీల్ (CMSA) కేసులు, శ్రీమతి జి.ఝాన్సీ, అడ్వకేటు వారే చూచుటకుగాను, ఆర్థికపరమైన ముఖ్యమైన కేసులు మరియు ఆంధ్రప్రదేశ్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ కేసులను కూడా వాదించుటకుగాను హైదరాబాద్ నగరపాలక సంస్థ చట్టము 1955 నందలి సెక్షన్ 674 ననుసరించి శ్రీమతి జి.ఝాన్సీ, అడ్వకేటు వారినే స్టాండింగ్ కౌన్సిల్‌గా తేది. 31-01-2015 వరకు కొనసాగించుటకుగాను కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ఉంచడమైనది.

(Rc.L3-137899/2011)

190/490- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రమును ఆధునీకరణ చేయుటకు అంచనా మొత్తము రూ.4.00 కోట్లు ప్రభుత్వము వారి మంజూరు కొరకు పంపుటకు.

విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన అతి పెద్ద ఫంక్షన్ హాలు తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రము సుమారు 30 సం.ముల క్రిందట షుమారు 1200 మంది కూర్చొనుటకు వీలుగా నిర్మించబడియున్నది. సదరు హాలునకు గల శీతలీకరణ సదుపాయము పాడైపోయినది. కలపతో నిర్మించబడిన స్టేజి మరియు స్టేజి కర్టెన్లు బాగా పాడైపోయి వెంటనే మార్చవలసియున్నది. హాలు సీలింగ్‌లు పాడైపోయినవి. హాలునకు గల ఇనుప రేకుల కప్పునుండి వర్షా కాలము నందు నీరు కారుచున్నది. కాంపౌండ్ వాలు, రోడ్లకు రిపేర్లు చేయవలసియున్నది. వాటర్ ఫౌంటెయిన్ మరియు ఎలక్ట్రికల్ వైర్లు మార్చవలసియున్నవి. సౌండ్ సిస్టమ్ కొత్తవి వేయవలసి యున్నవి.

సదరు తుమ్మలపల్లి వారు క్షేత్రయ్య కళా క్షేత్రమునకు అవసరమైన అన్ని రిపేర్లు వర్కులనుచేసి ఆధునీకరణ చేయుటకుగాను షుమారు రూ.4.00 కోట్లు ఖర్చు అగును. కావున విజయవాడ నగరపాలక సంస్థ ఆర్థిక పరిస్థితి దృష్ట్యా సదరు అంచనా మొత్తము రూ.4.00 కోట్లను గ్రాంటుగా మంజూరు

చేయవలసినదిగా ప్రభుత్వము వారిని కోరుటకు ప్రతిపాదించుటకుగాను కౌన్సిల్ వారి నిర్ణయము కొరకు వుంచడమైనది.

191/491- జిల్లా కలెక్టర్ గారు నెం.ఇ6-7/2013 ది.30-04-2013న గల లేఖలో విజయవాడలోని కోర్టు భవనాల ఆధునీకరణ చేయుటకుగాను ఎన్.టి.ఎస్. నెం.412, 417 మరియు 418లలోని 1523 చ.గ.లు ఇరిగేషన్ శాఖ వారి స్థలము న్యాయశాఖ వారికి బదలాయించుటకు ప్రతిపాదనను చీఫ్ కమీషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్, హైదరాబాద్ వారికి పంపగా, కార్యదర్శి, చీఫ్ కమీషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ వారు జి.ఓ.యం.యస్. నెం.571 ప్రకారం ఈ క్రింది సమాచారం కోరివున్నట్లు:

1. A1. నోటీసు ఏదైనా అభ్యంతరములు వచ్చినవా లేదా.
2. విజయవాడ నగరపాలక సంస్థ తీర్మానము.

దీనిపై కౌన్సిల్ తీర్మానము పంపవలసినదిగా జిల్లా కలెక్టరు గారు కోరివున్నారు.

ఇందుపై తెలియచేయునది, సర్వే రికార్డుల ప్రకారము నగరపాలక సంస్థ పరిధిలోని గవర్నర్‌పేటలోని న్యాయస్థానాల సముదాయం వున్న భవనముల దక్షిణం వైపున వున్న నీటి పారుదల శాఖ (ఇరిగేషన్ శాఖ) కు చెందిన రెవిన్యూ వార్డు నెం.10, బ్లాకు నెం.15, ఎన్.టి.ఎస్. నెం.412/2, 417/2 మరియు 418/2లలోని మొత్తం 1523 చ.గ.ల స్థలము వున్నట్లు సదరు స్థలము కోర్టు భవనములకు దక్షిణం మరియు నీటి పారుదల శాఖ బిల్డింగ్స్‌కి ఉత్తర భాగములో వున్నది. సదరు స్థలము ఇరిగేషన్ శాఖ నుండి న్యాయ శాఖ వారికి భూ బదలాయింపు చేయుటకు అభ్యంతరము లేదని ఆఫీసు రిమార్కులు వ్రాయబడినవి.

కావున గవర్నర్‌పేటలోని న్యాయ స్థానాల సముదాయం దక్షిణం వైపున ఎన్.టి.ఎస్. నెం.412/2, 417/2 మరియు 418/2, రెవిన్యూ వార్డు నెం.10, బ్లాక్ నెం.15లోని 1523 చ.గ.ల ఇరిగేషన్ శాఖ వారి స్థలము కోర్టు భవనాల ఆధునీకరణ చేయుటకుగాను న్యాయ శాఖ వారికి భూ బదలాయింపు చేయుటకు నగరపాలక సంస్థ వారికి అభ్యంతరము లేదని తెలుపుటకు కౌన్సిల్ వారి నిర్ణయం కోరుచూ వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్.సి.జి2-124712/14).

192/492- కౌన్సిల్ తీర్మానము నెం.295, తేది: 7-8-2014 ప్రకారము మెస్సర్స్: రియల్ ఎనర్జీ సంస్థ వారి వీధి దీపముల నిర్వహణ కాల పరిమితిని 3 నెలలు పొడిగించుచూ తీర్మానించినారు. (1-09-2014 నుండి 30-11-2014 వరకు)

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వముల వారు పట్టణములలో, నగరపాలక సంస్థలలోని వీధి దీపములు విద్యుత్ వినియోగము తగ్గించుటకుగాను, ప్రస్తుతము వున్న వీధి దీపములను LED దీపములుగా మార్చుటకు ప్రణాళికలు తయారు చేయుచున్నారు.

ఈ నేపధ్యములో నగరపాలక సంస్థలోని వీధి దీపములను LED దీపములుగా మార్చుటకు నగరపాలక సంస్థచే PPP పద్ధతిలో చేపట్టుటగాని లేదా రాష్ట్ర ప్రభుత్వేతర ఏజెన్సీ ద్వారా చేయించుటకుగాని తగు ఉత్తర్వులు ఇవ్వవలసినదిగా C & DMA గార్కి లేఖ వ్రాయటమైనది. వారి నుండి ఉత్తర్వులు అందవలసి ఉన్నవి.

రాష్ట్ర ప్రభుత్వము నుండి ఉత్తర్వులు వచ్చుటకు మరియు LED దీపములుగా మార్చుటకు మరికొంత సమయము పట్టవచ్చును.

మెస్సర్స్ రియల్ ఎనర్జీ సంస్థ వారి నిర్వహణ కాల పరిమితి ది.30-11-2014వ తేదీతో ముగియుచున్నందున తదుపరి మరియొక ఆరు నెలలు లేదా ప్రభుత్వం వారు ఎల్.ఇ.డి. లైట్స్ కొరకు ఏజెన్సీని నిర్ణయించే వరకు మెస్సర్స్ రియల్ ఎనర్జీ సంస్థ వారికి పొడిగించుటకు కౌన్సిల్ వారి ఆమోదము కొరకు / తగు నిర్ణయము కొరకు కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్.సి.నెం.E3-134343/2014).

193/493- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారు జి.ఓ.ఆర్.టి.నెం.471 టి ఆర్&బి (ఆర్-1) డిపార్టుమెంటు, తేది.20-04-2007 ద్వారా ఏర్పాటు చేయబడిన చీఫ్ ఇంజినీర్సు కమిటీ వారు తేది.30-05-2014 న సమావేశమై 2014-15 సంవత్సరమునకు కావలసిన కామన్ స్టాండర్డ్ షెడ్యూలు రేట్లను అన్ని ఇంజినీరింగ్ డిపార్టుమెంటులకు వర్తించు విధముగా నిర్ణయించినారు. చీఫ్ ఇంజినీర్సు కమిటీ వారు ప్రొసీడింగ్స్ నెం.CEB/TA8/AEE3/B-SOR-2014-15, తేది.31-05-2014 నందు 2014-15 సంవత్సరమునకు సంబందించిన రేట్లను వెబ్‌సైట్ ద్వారా విడుదల చేసినారు.

అందుచేత చీఫ్ ఇంజినీర్సు కమిటీ వారు 2014-15 సంవత్సరమునకు ప్రొసీడింగ్స్ నెం. CEB/TA8/AEE3/B-SOR-2014-15, తేది.31-05-2014 ద్వారా నిర్ణయించిన కామన్ స్టాండర్డ్ షెడ్యూలు రేట్లను కౌన్సిలు వారి ముందుంచుచు సదరు రేట్లను విజయవాడ నగరపాలక సంస్థ తయారుచేయు అంచనాలలో అమలు పరచుటకు కౌన్సిలు వారికి తెలియపర్చడమైనదను ఆఫీసు సూచన చదవటమైనది.

(ఆర్.సి.CE-11318/2013)

194/494- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారు జి.ఓ.యం.యస్.నెం.12 (Information Technology, Electronics & Communications Department), తేది.28-07-2014 గల జి.ఓ. ను జారీ చేసియున్నారు. పైన తెలిపిన జి.ఓ. ప్రకారము ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారు 4-జి సిస్టం విస్తరణ కొరకు ఆప్టికల్ ఫైబర్ కేబుల్స్‌ను రోడ్డు వెంబడి / మార్జిన్‌లలో వేయుటకు గ్రామీణ మరియు పట్టణ ప్రాంతములలో కొన్ని షరతులు మరియు నిబంధనలకు లోబడి సర్వీసు ప్రొవైడర్లు రోడ్డు కటింగ్ పోర్షన్‌లను వారి సొంత ఖర్చులతో ఆ రోడ్డు యొక్క పూర్వపు స్థితిని డిపార్టుమెంటు వారి అజమాయిషీ క్రింద పునరుద్ధరించి డిపార్టుమెంటు వారికి అప్పగించవలసియున్నది. ఈ క్రమములో సర్వీసు ప్రొవైడర్లు సంబందింత శాఖకు ఈ క్రింద పేర్కొన్న విధముగా బ్యాంక్ గ్యారెంటీ ఛార్జీలు ఒక సంవత్సరపు కాలపరిమితితో డిపార్టుమెంటు వారికి చెల్లించవలసియున్నది.

| క్రమ సంఖ్య | ట్రెంచ్ టైపు | బ్యాంక్ గ్యారెంటీ | |
|---|---|---|---|
| | | రూరల్ ఏరియాలో రేటు | అర్బన్ ఏరియాలో రేటు |
| A<br>1 | HDD (Horizontal Directional Drilling) including pit | Rs.50/- RM | Rs.150/- RM |
| 2 | Micro Trenching (MT) with self restoration | Rs.50/- RM | Rs.150/- RM |
| 3 | Open cut with self restoration | Rs.100/- RM | Rs.300/- RM |

డిపార్టుమెంటు వారు లేదా డిపార్టుమెంటు వారి ఆథీకృత క్వాలిటీ కంట్రోల్ అధికారుల సంతృప్తి మేరకు నిర్దేశించిన ప్రమాణములతో సర్వీసు ప్రొవైడర్లు రోడ్డును పునరుద్ధరించవలెను. సదరు పని చేయుచున్న సమయములో నగరపాలక సంస్థకు మరియు ప్రజలకు సంబందించిన ఆస్థులకు నష్టము వాటిల్లినచో, సర్వీసు ప్రొవైడర్లు తిరిగి పునరుద్ధరించవలసియున్నది. సర్వీసు ప్రొవైడర్లు రోడ్డును పునరుద్ధరించే పనిలో డిపార్టుమెంటు వారు లేదా డిపార్టుమెంటు వారి ఆథీకృత క్వాలిటీ కంట్రోల్ అధికారుల నిర్దేశించిన ప్రమాణములు పాటించనియెడల మరియు సంతృప్తి మేరకు పనిచేయకపోయినను పైన పేర్కొన్న బ్యాంక్ గ్యారెంటీ ఛార్జీలు తిరిగి చెల్లించకుండ సంబందిత శాఖలు వారి ఖాతాలకు జమ చేసుకోనవలసియుండును.

సర్వీసు ప్రొవైడర్లు ఓపెన్ ట్రెంచ్ పద్ధతి ద్వారా చేయదలచిన, రోడ్డు పునరుద్ధరణ పనులు డిపార్టుమెంటు వారు చేయవలసియున్నది. దాని నిమిత్తము సర్వీసు ప్రొవైడర్లు ఈ క్రింద పేర్కొన్న విధముగా ఛార్జీలు డిపార్టుమెంటు వారికి చెల్లించవలసియున్నది.

**B. 1. C.C.Roads - Rs.1569/- per RMT.**
**2. B.T.Roads - Rs.1998/- per RMT.**
**3. Footpath - Rs.670/- per RMT.**

**సదరు రేట్లు అన్నిటికి వ్యాట్ ఛార్జీలు మరియు లేబర్ సెస్ అదనము. ఈ రేట్లు 2013-14 సంవత్సరమునకు మాత్రమే చెల్లుబాటు అగును.**

మరియు ఈ జి.ఓ. నందు తదుపరి వచ్చు సమస్యలను అధికమించుటకు రోడ్డు పునరుద్ధరణ పనులు పూర్తిగా డిపార్టుమెంటు వారు లేదా సర్వీసు ప్రొవైడర్లు చేయవచ్చునని పొందుపర్చబడింది.

సర్వీసు ప్రొవైడర్లు రోడ్డును పూర్తిగా పునరుద్ధరించవలెను. కానీ, పాక్షికముగా రోడ్డును పునరుద్ధరించి, మిగిలిన పనికి తగిన చెల్లింపులు చేసి డిపార్టుమెంటు వారికి అప్పగించుట అంగీకరించుట జరుగదు.

**పైన 'B' నందు ఉదహరించిన రేట్లు జి.ఓ.యం.యస్.నెం.20 (Information Technology, Electronics & Communications Department), తేది.26-09-2014 ప్రకారము ఈ క్రింది విధముగా సవరించినారు.**

| | | | |
|---|---|---|---|
| **1.** | **C.C.Roads** | **-** | **Rs.1,676/- per RMT.** |
| **2.** | **B.T.Roads** | **-** | **Rs.2,068/- per RMT.** |
| **3.** | **Footpath** | **-** | **Rs.726/- per RMT.** |
| **4.** | **Berm / WBM** | **-** | **Rs.259/- per RMT.** |

**సదరు రేట్లు అన్నిటికి వ్యాట్ ఛార్జీలు మరియు లేబర్ సెస్ అదనము. ఈ రేట్లు 2014-15 SSR ప్రకారము సవరించడమైనది. తదుపరి ఉత్తర్వులు వచ్చేవరకు ఈ రేట్లు అమలులో ఉండును.**

మిగిలిన నిబంధనలు మరియు షరతులు పైన ఉదహరించిన జి.ఓ.యం.యస్.నెం.12 ప్రకారమే అమలులో ఉండును.

అందుచేత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారు వెలువరించిన జి.ఓ.యం.యస్.నెం.12 (Information Technology, Electronics & Communications Department), తేది.28-07-2014 మరియు జి.ఓ.యం.యస్.నెం.20 (Information Technology, Electronics & Communications Department), తేది.26-09-2014 లను సమాచారము నిమిత్తము కౌన్సిలు వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్.సి.నెం.CE-152129/2014)

195/495- కేంద్ర ప్రభుత్వ పథకమైన జవహర్ లాల్ నెహ్రు నేషనల్ అర్బన్ రెన్యూవల్ మిషన్ (JNNURM) ద్వారా ఆర్థిక సహాయము పొందుటకు గాను విజయవాడ పట్టణ అభివృద్ధి ప్రణాళిక (CDP) రూ.7300 కోట్లుకు తయారు చేయబడి కౌన్సిలు వారి ఆమోదం పొందుట జరిగినది. ఈ ప్రణాళిక కేంద్ర ప్రభుత్వము వారిచే ఆమోదించబడినది. ఈ ప్రాజెక్టు నిబంధనల ప్రకారము 50 శాతం నిధులు కేంద్ర ప్రభుత్వ గ్రాంటుగా, 20 శాతము నిధులు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వారి ఋణ సహాయముగా మరియు 30 శాతము నిధులు నగర పాలక సంస్థ భరించవలసియున్నది.

కౌన్సిలు వారు రిజల్యూషన్ నెం.951, తేది.8-3-2006 నందు CDP ఆమోదిస్తూ, రిఫార్మ్‌యాక్షన్ ప్లాన్ అంగీకరిస్తూ కమీషనరుగారు మరియు గౌరవనీయులైన మేయరు గారు కార్పోరేషన్ తరుపున మెమెరాండం ఆఫ్ అగ్రిమెంట్ సంతకము చేయుటకు ఆమోదించుచు, కార్పోరేషన్ భరించు 30 శాతము నిధులను సమకూర్చుకొనుటకు కమీషనరుగారు ఇతర ఆర్థిక సంస్థలతో ఉత్తరప్రత్యుత్తరములు జరిపి కౌన్సిలు ఆమోదంపొందిన తరువాత అమలుచేయుటకు తీర్మానించియున్నారు.

ఇప్పటి వరకు UIG పథకము క్రింద 11 ప్రాజెక్టులు రూ.675.33 కోట్లు మరియు BSUP ప్రాజెక్టుల పథకము క్రింద 8 ప్రాజెక్టులు రూ.743.32 కోట్లు మంజురు కాబడినవి. JNNURM పథకములో మొత్తం 19 ప్రాజెక్టులు రూ.1418.65 కోట్లకు మంజురు కాబడినవి.

UIG పథకము క్రింద శాంక్షన్ కాబడిన ప్రాజెక్టు **Replacement of the existing Sewarage Treatment Plant with new plant at Singh Nagar** కు అంచనా విలువ **రూ.9.49 కోట్లు**. ఒరిజినల్ DPR శాంక్షన్ అయిన ఆర్థిక సంవత్సరమునకు, పని జరిగిన సంవత్సరమునకు ఎస్టిమేట్ రివైజ్ చేయడం వలన, పనులు జరిగినపుడు కొన్ని పనులకు సైట్ కండిషన్‌లకు అనుగుణముగా మార్పులు చేయవలసివచ్చినందున మరియు ఒరిజినల్ DPRలో లేని కొన్ని అనుబంధ పనులు చేసియున్నారు. కావున, ఈ ప్రాజెక్టుకు రివైజ్డ్ DPR తయారు చేయవలసి వచ్చినది.

ఈ DPRను రివైజ్ చేయగా దీని యొక్క అంచనా విలువ **రూ.24.02 కోట్లు.** ఒరిజినల్ DPR అంచనా కన్నా మించిన మొత్తమును మునిసిపల్ జనరల్ ఫండ్స్ నుండి చెల్లించవలయును. ఇప్పటికే కొంత

మొత్తమును ఖర్చు చేసియున్నట్లయితే ఆ మొత్తమును ఈ ప్రాజెక్టు హెడ్ నుండి జనరల్ హెడ్‌కు మార్చుటకు అనుమతి కోరడమైనది.

ఈ రివైజ్‌డ్ DPR పరిపాలనాపరమైన అనుమతి కొరకు APUFIDC తదుపరి రాష్ట్ర ప్రభుత్వము మరియు కేంద్ర ప్రభుత్వముల వారికి పంపవలసియున్నది. ఈ రివైజ్‌డ్ DPR కేంద్ర ప్రభుత్వము వారికి APUFIDC వారి ద్వారా పంపుటకు కౌన్సిలు వారి అనుమతి కోరడమైనది.

(Rc.CE-11318-A / 14)

196/496- కేంద్ర ప్రభుత్వ పథకమైన జవహర్ లాల్ నెహ్రూ నేషనల్ అర్బన్ రెన్యూవల్ మిషన్ (JNNURM) ద్వారా ఆర్థిక సహాయము పొందుటకు గాను విజయవాడ పట్టణ అభివృద్ధి ప్రణాళిక (CDP) రూ.7300 కోట్లుకు తయారు చేయబడి కౌన్సిలు వారి ఆమోదం పొందుట జరిగినది. ఈ ప్రణాళిక కేంద్ర ప్రభుత్వము వారిచే ఆమోదించబడినది. ఈ ప్రాజెక్టు నిబంధనల ప్రకారము 50 శాతం నిధులు కేంద్ర ప్రభుత్వ గ్రాంటుగా, 20 శాతము నిధులు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారి ఋణ సహాయముగా మరియు 30 శాతము నిధులు నగర పాలక సంస్థ భరించవలసియున్నది.

కౌన్సిలు వారు రిజల్యూషన్ నెం.951, తేది.8-3-2006 నందు CDP ఆమోదిస్తూ, రిఫార్మ్‌యాక్షన్ ప్లాన్ అంగీకరిస్తూ కమీషనరుగారు మరియు గౌరవనీయులైన మేయరు గారు కార్పోరేషన్ తరుపున మెమొరాండం ఆఫ్ అగ్రిమెంట్ సంతకము చేయుటకు ఆమోదించుచు, కార్పోరేషన్ భరించు 30 శాతము నిధులను సమకూర్చుకొనుటకు కమీషనరుగారు ఇతర ఆర్థిక సంస్థలతో ఉత్తరప్రత్యుత్తరములు జరిపి కౌన్సిలు ఆమోదంపొందిన తరువాత అమలుచేయుటకు తీర్మానించియున్నారు.

ఇప్పటి వరకు UIG పథకము క్రింద 11 ప్రాజెక్టులు రూ.675.33 కోట్లు మరియు BSUP ప్రాజెక్టుల పథకము క్రింద 8 ప్రాజెక్టులు రూ.743.32 కోట్లు మంజురు కాబడినవి. JNNURM పథకములో మొత్తం 19 ప్రాజెక్టులు రూ.1418.65 కోట్లకు మంజురు కాబడినవి.

UIG పథకము క్రింద శాంక్షన్ కాబడిన ప్రాజెక్టు **Providing Basic Services to the Urban Poor in Circle-II in 22 Slums కు అంచనా విలువ రూ.59.83 కోట్లు.** ఒరిజినల్ DPR శాంక్షన్ అయిన ఆర్థిక సంవత్సరమునకు, పని జరిగిన సంవత్సరమునకు ఎస్టిమేట్ రివైజ్ చేయడం వలన, పనులు జరిగినపుడు కొన్ని పనులకు సైట్ కండీషన్‌లకు అనుగుణముగా మార్పులు చేయవలసివచ్చినందున మరియు ఒరిజినల్ DPRలో లేని కొన్ని అనుబంధ పనులు చేసియున్నారు. కావున, ఈ ప్రాజెక్టుకు రివైజ్‌డ్ DPR తయారు చేయవలసి వచ్చినది.

ఈ DPRను రివైజ్ చేయగా దీని యొక్క అంచనా విలువ **రూ.71.97 కోట్లు.** ఒరిజినల్ DPR అంచనా కన్నా మించిన మొత్తమును మునిసిపల్ జనరల్ ఫండ్స్ నుండి చెల్లించవలయును. ఇప్పటికే కొంత మొత్తమును ఖర్చు చేసియున్నట్లయితే ఆ మొత్తమును ఈ ప్రాజెక్టు హెడ్ నుండి జనరల్ హెడ్‌కు మార్చుటకు అనుమతి కోరడమైనది.

ఈ రివైజ్‌డ్ DPR పరిపాలనాపరమైన అనుమతి కొరకు APUFIDC తదుపరి రాష్ట్ర ప్రభుత్వము మరియు కేంద్ర ప్రభుత్వముల వారికి పంపవలసియున్నది. ఈ రివైజ్‌డ్ DPR కేంద్ర ప్రభుత్వము వారికి APUFIDC వారి ద్వారా పంపుటకు కౌన్సిలు వారి అనుమతి కోరడమైనది.

(Rc.CE-11318-B / 14)

197/497- కేంద్ర ప్రభుత్వ పథకమైన జవహర్ లాల్ నెహ్రూ నేషనల్ అర్బన్ రెన్యూవల్ మిషన్ (JNNURM) ద్వారా ఆర్థిక సహాయము పొందుటకు గాను విజయవాడ పట్టణ అభివృద్ధి ప్రణాళిక (CDP) రూ.7300 కోట్లుకు తయారు చేయబడి కౌన్సిలు వారి ఆమోదం పొందుట జరిగినది. ఈ ప్రణాళిక కేంద్ర ప్రభుత్వము వారిచే ఆమోదించబడినది. ఈ ప్రాజెక్టు నిబంధనల ప్రకారము 50 శాతం నిధులు కేంద్ర ప్రభుత్వ గ్రాంటుగా, 20 శాతము నిధులు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వారి ఋణ సహాయముగా మరియు 30 శాతము నిధులు నగర పాలక సంస్థ భరించవలసియున్నది.

కౌన్సిలు వారు రిజల్యూషన్ నెం.951, తేది.8-3-2006 నందు CDP ఆమోదిస్తూ, రిఫార్మ్‌యాక్షన్ ప్లాన్ అంగీకరిస్తూ కమీషనరుగారు మరియు గౌరవనీయులైన మేయరు గారు కార్పోరేషన్ తరుపున మెమొరాండం ఆఫ్ అగ్రిమెంట్ సంతకము చేయుటకు ఆమోదించుచు, కార్పోరేషన్ భరించు 30 శాతము నిధులను సమకూర్చుకొనుటకు కమీషనరుగారు ఇతర ఆర్థిక సంస్థలతో ఉత్తరప్రత్యుత్తరములు జరిపి కౌన్సిలు ఆమోదంపొందిన తరువాత అమలుచేయుటకు తీర్మానించియున్నారు.

ఇప్పటి వరకు UIG పథకము క్రింద 11 ప్రాజెక్టులు రూ.675.33 కోట్లు మరియు BSUP ప్రాజెక్టుల పథకము క్రింద 8 ప్రాజెక్టులు రూ.743.32 కోట్లు మంజురు కాబడినవి. JNNURM పథకములో మొత్తం 19 ప్రాజెక్టులు రూ.1418.65 కోట్లకు మంజురు కాబడినవి.

UIG పథకము క్రింద శాంక్షన్ కాబడిన ప్రాజెక్టు **Housing and Infrastructure facilities for 3,200 housing units in 100 blocks for the poor at Gollapudi, Jakkampudi Village in VMC JNNURM Phase-I** కు అంచనా విలువ **రూ.97.98 కోట్లు.** ఒరిజినల్ DPR శాంక్షన్ అయిన ఆర్ధిక సంవత్సరమునకు, పని జరిగిన సంవత్సరమునకు ఎస్టిమేట్ రివైజ్ చేయడం వలన, పనులు జరిగినపుడు కొన్ని పనులకు సైట్ కండీషన్‌లకు అనుగుణముగా మార్పులు చేయవలసివచ్చినందున మరియు ఒరిజినల్ DPRలో లేని కొన్ని అనుబంధ పనులు చేసియున్నారు. కావున, ఈ ప్రాజెక్టుకు రివైజ్డ్ DPR తయారు చేయవలసి వచ్చినది.

ఈ DPRను రివైజ్ చేయగా దీని యొక్క అంచనా విలువ **రూ.98.05 కోట్లు.** ఒరిజినల్ DPR అంచనా కన్నా మించిన మొత్తమును మునిసిపల్ జనరల్ ఫండ్స్ నుండి చెల్లించవలయును. ఇప్పటికే కొంత మొత్తమును ఖర్చు చేసియున్నట్లయితే ఆ మొత్తమును ఈ ప్రాజెక్టు హెడ్ నుండి జనరల్ హెడ్‌కు మార్చుటకు అనుమతి కోరడమైనది.

ఈ రివైజ్డ్ DPR పరిపాలనాపరమైన అనుమతి కొరకు APUFIDC తదుపరి రాష్ట్ర ప్రభుత్వము మరియు కేంద్ర ప్రభుత్వముల వారికి పంపవలసియున్నది. ఈ రివైజ్డ్ DPR కేంద్ర ప్రభుత్వము వారికి APUFIDC వారి ద్వారా పంపుటకు కౌన్సిలు వారి అనుమతి కోరడమైనది.

(Rc.CE-11318- C /14)

198/498- కేంద్ర ప్రభుత్వ పథకమైన జవహర్ లాల్ నెహ్రూ నేషనల్ అర్బన్ రెన్యూవల్ మిషన్ (JNNURM) ద్వారా ఆర్ధిక సహాయము పొందుటకు గాను విజయవాడ పట్టణ అభివృద్ధి ప్రణాళిక (CDP) రూ.7300 కోట్లుకు తయారు చేయబడి కౌన్సిలు వారి ఆమోదం పొందుట జరిగినది. ఈ ప్రణాళిక కేంద్ర ప్రభుత్వము వారిచే ఆమోదించబడినది. ఈ ప్రాజెక్టు నిబంధనల ప్రకారము 50 శాతం నిధులు కేంద్ర ప్రభుత్వ గ్రాంటుగా, 20 శాతము నిధులు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వారి ఋణ సహాయముగా మరియు 30 శాతము నిధులు నగర పాలక సంస్థ భరించవలసియున్నది.

కౌన్సిలు వారు రిజల్యూషన్ నెం.951, తేది.8-3-2006 నందు CDP ఆమోదిస్తూ, రిఫార్మ్‌యాక్షన్ ప్లాన్ అంగీకరిస్తూ కమీషనరుగారు మరియు గౌరవనీయులైన మేయరు గారు కార్పోరేషన్ తరుపున మెమోరాండం ఆఫ్ అగ్రిమెంట్ సంతకము చేయుటకు ఆమోదించుచు, కార్పోరేషన్ భరించు 30 శాతము నిధులను సమకూర్చుకొనుటకు కమీషనరుగారు ఇతర ఆర్ధిక సంస్థలతో ఉత్తరప్రత్యుత్తరములు జరిపి కౌన్సిలు ఆమోదంపొందిన తరువాత అమలుచేయుటకు తీర్మానించియున్నారు.

ఇప్పటి వరకు UIG పథకము క్రింద 11 ప్రాజెక్టులు రూ.675.33 కోట్లు మరియు BSUP ప్రాజెక్టుల పథకము క్రింద 8 ప్రాజెక్టులు రూ.743.32 కోట్లు మంజురు కాబడినవి. JNNURM పథకములో మొత్తం 19 ప్రాజెక్టులు రూ.1418.65 కోట్లకు మంజురు కాబడినవి.

UIG పథకము క్రింద శాంక్షన్ కాబడిన ప్రాజెక్టు **Housing and Infrastructure facilities for 3,200 housing units in 100 blocks for the poor, opp. Alankar Industries at Jakkampudi Village in VMC JNNURM Phase-II** కు అంచనా విలువ **రూ.97.97 కోట్లు.** ఒరిజినల్ DPR శాంక్షన్ అయిన ఆర్ధిక సంవత్సరమునకు, పని జరిగిన సంవత్సరమునకు ఎస్టిమేట్ రివైజ్ చేయడం వలన, పనులు జరిగినపుడు కొన్ని పనులకు సైట్ కండీషన్‌లకు అనుగుణముగా మార్పులు చేయవలసివచ్చినందున మరియు ఒరిజినల్ DPRలో లేని కొన్ని అనుబంధ పనులు చేసియున్నారు. కావున, ఈ ప్రాజెక్టుకు రివైజ్డ్ DPR తయారు చేయవలసి వచ్చినది.

ఈ DPRను రివైజ్ చేయగా దీని యొక్క అంచనా విలువ **రూ.36.55 కోట్లు.** ఇప్పటికే ఈ ప్రాజెక్టు క్రింద ఖర్చు చేసియున్నట్లయితే ఆ మొత్తమును ఈ ప్రాజెక్టు హెడ్ నుండి జనరల్ హెడ్‌కు మార్చుటకు అనుమతి కోరడమైనది.

ఈ రివైజ్డ్ DPR పరిపాలనాపరమైన అనుమతి కొరకు APUFIDC తదుపరి రాష్ట్ర ప్రభుత్వము మరియు కేంద్ర ప్రభుత్వముల వారికి పంపవలసియున్నది. ఈ రివైజ్డ్ DPR కేంద్ర ప్రభుత్వము వారికి APUFIDC వారి ద్వారా పంపుటకు కౌన్సిలు వారి అనుమతి కోరడమైనది.

(Rc.CE-11318-D / 14)

199/499- కేంద్ర ప్రభుత్వ పథకమైన జవహర్ లాల్ నెహ్రూ నేషనల్ అర్బన్ రెన్యూవల్ మిషన్ (JNNURM) ద్వారా ఆర్థిక సహాయము పొందుటకు గాను విజయవాడ పట్టణ అభివృద్ధి ప్రణాళిక (CDP) రూ.7300 కోట్లుకు తయారు చేయబడి కౌన్సిలు వారి ఆమోదం పొందుట జరిగినది. ఈ ప్రణాళిక కేంద్ర ప్రభుత్వము వారిచే ఆమోదించబడినది. ఈ ప్రాజెక్టు నిబంధనల ప్రకారము 50 శాతం నిధులు కేంద్ర ప్రభుత్వ గ్రాంటుగా, 20 శాతము నిధులు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వారి ఋణ సహాయముగా మరియు 30 శాతము నిధులు నగర పాలక సంస్థ భరించవలసియున్నది.

కౌన్సిలు వారు రిజల్యూషన్ నెం.951, తేది.8-3-2006 నందు CDP ఆమోదిస్తూ, రిఫార్మ్యాక్షన్ ప్లాన్ అంగీకరిస్తూ కమీషనరుగారు మరియు గౌరవనీయులైన మేయరు గారు కార్పోరేషన్ తరుపున మెమోరాండం ఆఫ్ అగ్రిమెంట్ సంతకము చేయుటకు ఆమోదించుచు, కార్పోరేషన్ భరించు 30 శాతము నిధులను సమకూర్చుకొనుటకు కమీషనరుగారు ఇతర ఆర్థిక సంస్థలతో ఉత్తరప్రత్యుత్తరములు జరిపి కౌన్సిలు ఆమోదంపొందిన తరువాత అమలుచేయుటకు తీర్మనించియున్నారు.

ఇప్పటి వరకు UIG పథకము క్రింద 11 ప్రాజెక్టులు రూ.675.33 కోట్లు మరియు BSUP ప్రాజెక్టుల పథకము క్రింద 8 ప్రాజెక్టులు రూ.743.32 కోట్లు మంజురు కాబడినవి. JNNURM పథకములో మొత్తం 19 ప్రాజెక్టులు రూ.1418.65 కోట్లకు మంజురు కాబడినవి.

UIG పథకము క్రింద శాంక్షన్ కాబడిన ప్రాజెక్టు **Providing Sewerage System in un-served areas covering Gunadala, Housing Board Colony, Devi Nagar etc.,** కు అంచనా విలువ **రూ.19.85 కోట్లు**. ఒరిజినల్ DPR శాంక్షన్ అయిన ఆర్థిక సంవత్సరమునకు, పని జరిగిన సంవత్సరమునకు ఎస్టిమేట్ రివైజ్ చేయడం వలన, పనులు జరిగినపుడు కొన్ని పనులకు సైట్ కండీషన్‌లకు అనుగుణముగా మార్పులు చేయవలసివచ్చినందున మరియు ఒరిజినల్ DPRలో లేని కొన్ని అనుబంధ పనులు చేసియున్నారు. కావున, ఈ ప్రాజెక్టుకు రివైజ్డ్ DPR తయారు చేయవలసి వచ్చినది.

ఈ DPRను రివైజ్ చేయగా దీని యొక్క అంచనా విలువ **రూ.19.96 కోట్లు**. ఒరిజినల్ DPR అంచనా కన్నా మించిన మొత్తమును మునిసిపల్ జనరల్ ఫండ్స్ నుండి చెల్లించవలయును. ఇప్పటికే కొంత మొత్తమును ఖర్చు చేసియున్నట్లయితే ఆ మొత్తమును ఈ ప్రాజెక్టు హెడ్ నుండి జనరల్ హెడ్‌కు మార్చుటకు అనుమతి కోరడమైనది.

ఈ రివైజ్డ్ DPR పరిపాలనాపరమైన అనుమతి కొరకు APUFIDC తదుపరి రాష్ట్ర ప్రభుత్వము మరియు కేంద్ర ప్రభుత్వముల వారికి పంపవలసియున్నది. ఈ రివైజ్డ్ DPR కేంద్ర ప్రభుత్వము వారికి APUFIDC వారి ద్వారా పంపుటకు కౌన్సిలు వారి అనుమతి కోరడమైనది.
(Rc.CE-11318-E / 14)

200/500- కేంద్ర ప్రభుత్వ పథకమైన జవహర్ లాల్ నెహ్రూ నేషనల్ అర్బన్ రెన్యూవల్ మిషన్ (JNNURM) ద్వారా ఆర్థిక సహాయము పొందుటకు గాను విజయవాడ పట్టణ అభివృద్ధి ప్రణాళిక (CDP) రూ.7300 కోట్లుకు తయారు చేయబడి కౌన్సిలు వారి ఆమోదం పొందుట జరిగినది. ఈ ప్రణాళిక కేంద్ర ప్రభుత్వము వారిచే ఆమోదించబడినది. ఈ ప్రాజెక్టు నిబంధనల ప్రకారము 50 శాతం నిధులు కేంద్ర ప్రభుత్వ గ్రాంటుగా, 20 శాతము నిధులు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వారి ఋణ సహాయముగా మరియు 30 శాతము నిధులు నగర పాలక సంస్థ భరించవలసియున్నది.

కౌన్సిలు వారు రిజల్యూషన్ నెం.951, తేది.8-3-2006 నందు CDP ఆమోదిస్తూ, రిఫార్మ్యాక్షన్ ప్లాన్ అంగీకరిస్తూ కమీషనరుగారు మరియు గౌరవనీయులైన మేయరు గారు కార్పోరేషన్ తరుపున మెమోరాండం ఆఫ్ అగ్రిమెంట్ సంతకము చేయుటకు ఆమోదించుచు, కార్పోరేషన్ భరించు 30 శాతము నిధులను సమకూర్చుకొనుటకు కమీషనరుగారు ఇతర ఆర్థిక సంస్థలతో ఉత్తర ప్రత్యుత్తరములు జరిపి కౌన్సిలు ఆమోదంపొందిన తరువాత అమలుచేయుటకు తీర్మనించియున్నారు.

ఇప్పటి వరకు UIG పథకము క్రింద 11 ప్రాజెక్టులు రూ.675.33 కోట్లు మరియు BSUP ప్రాజెక్టుల పథకము క్రింద 8 ప్రాజెక్టులు రూ.743.32 కోట్లు మంజురు కాబడినవి. JNNURM పథకములో మొత్తం 19 ప్రాజెక్టులు రూ.1418.65 కోట్లకు మంజురు కాబడినవి.

UIG పథకము క్రింద శాంక్షన్ కాబడిన ప్రాజెక్టు **DPR for providing G+3 Group housing 6752 and BSUP in Slums located in Circle-1 of VMC** కు అంచనా విలువ **రూ.190.88 కోట్లు**. ఒరిజినల్ DPR శాంక్షన్ అయిన ఆర్థిక సంవత్సరమునకు, పని జరిగిన సంవత్సరమునకు ఎస్టిమేట్ రివైజ్ చేయడం వలన, పనులు జరిగినపుడు కొన్ని పనులకు సైట్ కండీషన్‌లకు అనుగుణముగా మార్పులు

చేయవలసివచ్చినందున మరియు ఒరిజినల్ DPRలో లేని కొన్ని అనుబంధ పనులు చేసియున్నారు. కావున, ఈ ప్రాజెక్టుకు రివైజ్డ్ DPR తయారు చేయవలసి వచ్చినది.

ఈ DPRను రివైజ్ చేయగా దీని యొక్క అంచనా విలువ **రూ.91.00 కోట్లు.** ఇప్పటికే ఈ ప్రాజెక్టు క్రింద ఖర్చు చేసియున్నట్లయితే ఆ మొత్తమును ఈ ప్రాజెక్టు హెడ్ నుండి జనరల్ హెడ్‌కు మార్చుటకు అనుమతి కోరడమైనది.

ఈ రివైజ్డ్ DPR పరిపాలనాపరమైన అనుమతి కొరకు APUFIDC తదుపరి రాష్ట్ర ప్రభుత్వము మరియు కేంద్ర ప్రభుత్వముల వారికి పంపవలసియున్నది. ఈ రివైజ్డ్ DPR కేంద్ర ప్రభుత్వము వారికి APUFIDC వారి ద్వారా పంపుటకు కౌన్సిలు వారి అనుమతి కోరడమైనది.

(Rc.CE-11318- F /14)

201/501- కేంద్ర ప్రభుత్వ పథకమైన జవహర్ లాల్ నెహ్రు నేషనల్ అర్బన్ రెన్యూవల్ మిషన్ (JNNURM) ద్వారా ఆర్థిక సహాయము పొందుటకు గాను విజయవాడ పట్టణ అభివృద్ధి ప్రణాళిక (CDP) రూ.7300 కోట్లుకు తయారు చేయబడి కౌన్సిలు వారి ఆమోదం పొందుట జరిగినది. ఈ ప్రణాళిక కేంద్ర ప్రభుత్వము వారిచే ఆమోదించబడినది. ఈ ప్రాజెక్టు నిబంధనల ప్రకారము 50 శాతం నిధులు కేంద్ర ప్రభుత్వ గ్రాంటుగా, 20 శాతము నిధులు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వారి ఋణ సహాయముగా మరియు 30 శాతము నిధులు నగర పాలక సంస్థ భరించవలసియున్నది.

కౌన్సిలు వారు రిజల్యూషన్ నెం.951, తేది.8-3-2006 నందు CDP ఆమోదిస్తూ, రిఫార్మ్‌యాక్షన్ ప్లాన్ అంగీకరిస్తూ కమీషనరుగారు మరియు గౌరవనీయులైన మేయరు గారు కార్పోరేషన్ తరుపున మెమొరాండం ఆఫ్ అగ్రిమెంట్ సంతకము చేయుటకు ఆమోదించుచు, కార్పోరేషన్ భరించు 30 శాతము నిధులను సమకూర్చుకొనుటకు కమీషనరుగారు ఇతర ఆర్థిక సంస్థలతో ఉత్తరప్రత్యుత్తరములు జరిపి కౌన్సిలు ఆమోదంపొందిన తరువాత అమలుచేయుటకు తీర్మానించియున్నారు.

ఇప్పటి వరకు UIG పథకము క్రింద 11 ప్రాజెక్టులు రూ.675.33 కోట్లు మరియు BSUP ప్రాజెక్టుల పథకము క్రింద 8 ప్రాజెక్టులు రూ.743.32 కోట్లు మంజురు కాబడినవి. JNNURM పథకములో మొత్తం 19 ప్రాజెక్టులు రూ.1418.65 కోట్లకు మంజురు కాబడినవి.

UIG పథకము క్రింద శాంక్షన్ కాబడిన ప్రాజెక్టు **Providing Sewerage system in Krishna Lanka area (Sector-8) of Vijayawada City** కు అంచనా విలువ **రూ.7.43 కోట్లు.** ఒరిజినల్ DPR శాంక్షన్ అయిన ఆర్థిక సంవత్సరమునకు, పని జరిగిన సంవత్సరమునకు ఎస్టిమేట్ రివైజ్ చేయడం వలన, పనులు జరిగినపుడు కొన్ని పనులకు సైట్ కండీషన్‌లకు అనుగుణముగా మార్పులు చేయవలసివచ్చినందున మరియు ఒరిజినల్ DPRలో లేని కొన్ని అనుబంధ పనులు చేసియున్నారు. కావున, ఈ ప్రాజెక్టుకు రివైజ్డ్ DPR తయారు చేయవలసి వచ్చినది.

ఈ DPRను రివైజ్ చేయగా దీని యొక్క అంచనా విలువ **రూ.7.56 కోట్లు.** ఒరిజినల్ DPR అంచనా కన్నా మించిన మొత్తమును మునిసిపల్ జనరల్ ఫండ్స్ నుండి చెల్లించవలయును. ఇప్పటికే కొంత మొత్తమును ఖర్చు చేసియున్నట్లయితే ఆ మొత్తమును ఈ ప్రాజెక్టు హెడ్ నుండి జనరల్ హెడ్‌కు మార్చుటకు అనుమతి కోరడమైనది.

ఈ రివైజ్డ్ DPR పరిపాలనాపరమైన అనుమతి కొరకు APUFIDC తదుపరి రాష్ట్ర ప్రభుత్వము మరియు కేంద్ర ప్రభుత్వముల వారికి పంపవలసియున్నది. ఈ రివైజ్డ్ DPR కేంద్ర ప్రభుత్వము వారికి APUFIDC వారి ద్వారా పంపుటకు కౌన్సిలు వారి అనుమతి కోరడమైనది.

(Rc.CE-11318-G/14)

202/502- కేంద్ర ప్రభుత్వ పథకమైన జవహర్ లాల్ నెహ్రు నేషనల్ అర్బన్ రెన్యూవల్ మిషన్ (JNNURM) ద్వారా ఆర్థిక సహాయము పొందుటకు గాను విజయవాడ పట్టణ అభివృద్ధి ప్రణాళిక (CDP) రూ.7300 కోట్లుకు తయారు చేయబడి కౌన్సిలు వారి ఆమోదం పొందుట జరిగినది. ఈ ప్రణాళిక కేంద్ర ప్రభుత్వము వారిచే ఆమోదించబడినది. ఈ ప్రాజెక్టు నిబంధనల ప్రకారము 50 శాతం నిధులు కేంద్ర ప్రభుత్వ గ్రాంటుగా, 20 శాతము నిధులు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వారి ఋణ సహాయముగా మరియు 30 శాతము నిధులు నగర పాలక సంస్థ భరించవలసియున్నది.

కౌన్సిలు వారు రిజల్యూషన్ నెం.951, తేది.8-3-2006 నందు CDP ఆమోదిస్తూ, రిఫార్మ్‌యాక్షన్ ప్లాన్ అంగీకరిస్తూ కమీషనరుగారు మరియు గౌరవనీయులైన మేయరు గారు కార్పోరేషన్ తరుపున మెమొరాండం ఆఫ్ అగ్రిమెంట్ సంతకము చేయుటకు ఆమోదించుచు, కార్పోరేషన్ భరించు 30 శాతము

నిధులను సమకూర్చుకొనుటకు కమీషనరుగారు ఇతర ఆర్థిక సంస్థలతో ఉత్తరప్రత్యుత్తరములు జరిపి కౌన్సిలు ఆమోదంపొందిన తరువాత అమలుచేయుటకు తీర్మానించియున్నారు.

ఇప్పటి వరకు UIG పథకము క్రింద 11 ప్రాజెక్టులు రూ.675.33 కోట్లు మరియు BSUP ప్రాజెక్టుల పథకము క్రింద 8 ప్రాజెక్టులు రూ.743.32 కోట్లు మంజురు కాబడినవి. JNNURM పథకములో మొత్తం 19 ప్రాజెక్టులు రూ.1418.65 కోట్లకు మంజురు కాబడినవి.

UIG పథకము క్రింద శాంక్షన్ కాబడిన ప్రాజెక్టు **Providing Water Supply facilities in un-served areas of Vijayawada City** కు అంచనా విలువ **రూ.35.48 కోట్లు.** ఒరిజినల్ DPR శాంక్షన్ అయిన ఆర్థిక సంవత్సరమునకు, పని జరిగిన సంవత్సరమునకు ఎస్టిమేట్ రివైజ్ చేయడం వలన, పనులు జరిగినపుడు కొన్ని పనులకు సైట్ కండీషన్‌లకు అనుగుణముగా మార్పులు చేయవలసివచ్చినందున మరియు ఒరిజినల్ DPRలో లేని కొన్ని అనుబంధ పనులు చేసియున్నారు. కావున, ఈ ప్రాజెక్టుకు రివైజ్డ్ DPR తయారు చేయవలసి వచ్చినది.

ఈ DPRను రివైజ్ చేయగా దీని యొక్క అంచనా విలువ **రూ.30.16 కోట్లు.** ఇప్పటికే ఈ ప్రాజెక్టు క్రింద ఖర్చు చేసియున్నట్లయితే ఆ మొత్తమును ఈ ప్రాజెక్టు హెడ్ నుండి జనరల్ హెడ్‌కు మార్చుటకు అనుమతి కోరడమైనది.

ఈ రివైజ్డ్ DPR పరిపాలనాపరమైన అనుమతి కొరకు APUFIDC తదుపరి రాష్ట్ర ప్రభుత్వము మరియు కేంద్ర ప్రభుత్వముల వారికి పంపవలసియున్నది. ఈ రివైజ్డ్ DPR కేంద్ర ప్రభుత్వము వారికి APUFIDC వారి ద్వారా పంపుటకు కౌన్సిలు వారి అనుమతి కోరడమైనది.
(Rc.CE-11318-H / 14)

203/503- కేంద్ర ప్రభుత్వ పథకమైన జవహర్ లాల్ నెహ్రూ నేషనల్ అర్బన్ రెన్యూవల్ మిషన్ (JNNURM) ద్వారా ఆర్థిక సహాయము పొందుటకు గాను విజయవాడ పట్టణ అభివృద్ధి ప్రణాళిక (CDP) రూ.7300 కోట్లుకు తయారు చేయబడి కౌన్సిలు వారి ఆమోదం పొందుట జరిగినది. ఈ ప్రణాళిక కేంద్ర ప్రభుత్వము వారిచే ఆమోదించబడినది. ఈ ప్రాజెక్టు నిబంధనల ప్రకారము 50 శాతం నిధులు కేంద్ర ప్రభుత్వ గ్రాంటుగా, 20 శాతము నిధులు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వారి ఋణ సహాయముగా మరియు 30 శాతము నిధులు నగర పాలక సంస్థ భరించవలసియున్నది.

కౌన్సిలు వారు రిజల్యూషన్ నెం.951, తేది.8-3-2006 నందు CDP ఆమోదిస్తూ, రిఫార్మ్యాక్షన్ ప్లాన్ అంగీకరిస్తూ కమీషనరుగారు మరియు గౌరవనీయులైన మేయరు గారు కార్పోరేషన్ తరుపున మెమొరాండం ఆఫ్ అగ్రిమెంట్ సంతకము చేయుటకు ఆమోదించుచు, కార్పోరేషన్ భరించు 30 శాతము నిధులను సమకూర్చుకొనుటకు కమీషనరుగారు ఇతర ఆర్థిక సంస్థలతో ఉత్తరప్రత్యుత్తరములు జరిపి కౌన్సిలు ఆమోదంపొందిన తరువాత అమలుచేయుటకు తీర్మానించియున్నారు.

ఇప్పటి వరకు UIG పథకము క్రింద 11 ప్రాజెక్టులు రూ.675.33 కోట్లు మరియు BSUP ప్రాజెక్టుల పథకము క్రింద 8 ప్రాజెక్టులు రూ.743.32 కోట్లు మంజురు కాబడినవి. JNNURM పథకములో మొత్తం 19 ప్రాజెక్టులు రూ.1418.65 కోట్లకు మంజురు కాబడినవి.

UIG పథకము క్రింద శాంక్షన్ కాబడిన ప్రాజెక్టు **Providing Storm Water Drainage system for uncovered areas in Circle-I, II & III and M.G.Road** కు అంచనా విలువ **రూ.49.12 కోట్లు.** ఒరిజినల్ DPR శాంక్షన్ అయిన ఆర్థిక సంవత్సరమునకు, పని జరిగిన సంవత్సరమునకు ఎస్టిమేట్ రివైజ్ చేయడం వలన, పనులు జరిగినపుడు కొన్ని పనులకు సైట్ కండీషన్‌లకు అనుగుణముగా మార్పులు చేయవలసివచ్చినందున మరియు ఒరిజినల్ DPRలో లేని కొన్ని అనుబంధ పనులు చేసియున్నారు. కావున, ఈ ప్రాజెక్టుకు రివైజ్డ్ DPR తయారు చేయవలసి వచ్చినది.

ఈ DPRను రివైజ్ చేయగా దీని యొక్క అంచనా విలువ **రూ.49.23 కోట్లు.** ఒరిజినల్ DPR అంచనా కన్నా మించిన మొత్తమును మునిసిపల్ జనరల్ ఫండ్స్ నుండి చెల్లించవలయును. ఇప్పటికే కొంత మొత్తమును ఖర్చు చేసియున్నట్లయితే ఆ మొత్తమును ఈ ప్రాజెక్టు హెడ్ నుండి జనరల్ హెడ్‌కు మార్చుటకు అనుమతి కోరడమైనది.

ఈ రివైజ్డ్ DPR పరిపాలనాపరమైన అనుమతి కొరకు APUFIDC తదుపరి రాష్ట్ర ప్రభుత్వము మరియు కేంద్ర ప్రభుత్వముల వారికి పంపవలసియున్నది. ఈ రివైజ్డ్ DPR కేంద్ర ప్రభుత్వము వారికి APUFIDC వారి ద్వారా పంపుటకు కౌన్సిలు వారి అనుమతి కోరడమైనది.
(Rc.CE-11318- I /14)

204/504- కేంద్ర ప్రభుత్వ పథకమైన జవహర్ లాల్ నెహ్రూ నేషనల్ అర్బన్ రెన్యూవల్ మిషన్ (JNNURM) ద్వారా ఆర్ధిక సహాయము పొందుటకు గాను విజయవాడ పట్టణ అభివృద్ధి ప్రణాళిక (CDP) రూ.7300 కోట్లుకు తయారు చేయబడి కౌన్సిలు వారి ఆమోదం పొందుట జరిగినది. ఈ ప్రణాళిక కేంద్ర ప్రభుత్వము వారిచే ఆమోదించబడినది. ఈ ప్రాజెక్టు నిబంధనల ప్రకారము 50 శాతం నిధులు కేంద్ర ప్రభుత్వ గ్రాంటుగా, 20 శాతము నిధులు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వారి ఋణ సహాయముగా మరియు 30 శాతము నిధులు నగర పాలక సంస్థ భరించవలసియున్నది.

కౌన్సిలు వారు రిజల్యూషన్ నెం.951, తేది.8-3-2006 నందు CDP ఆమోదిస్తూ, రిఫార్మ్యాక్షన్ ప్లాన్ అంగీకరిస్తూ కమీషనరుగారు మరియు గౌరవనీయులైన మేయరు గారు కార్పోరేషన్ తరుపున మెమెరాండం ఆఫ్ అగ్రిమెంట్ సంతకము చేయుటకు ఆమోదించుచు, కార్పోరేషన్ భరించు 30 శాతము నిధులను సమకూర్చుకొనుటకు కమీషనరుగారు ఇతర ఆర్ధిక సంస్థలతో ఉత్తరప్రత్యుత్తరములు జరిపి కౌన్సిలు ఆమోదంపొందిన తరువాత అమలుచేయుటకు తీర్మనించియున్నారు.

ఇప్పటి వరకు UIG పథకము క్రింద 11 ప్రాజెక్టులు రూ.675.33 కోట్లు మరియు BSUP ప్రాజెక్టుల పథకము క్రింద 8 ప్రాజెక్టులు రూ.743.32 కోట్లు మంజురు కాబడినవి. JNNURM పథకములో మొత్తం 19 ప్రాజెక్టులు రూ.1418.65 కోట్లకు మంజురు కాబడినవి.

UIG పథకము క్రింద శాంక్షన్ కాబడిన ప్రాజెక్టు **Providing Under Ground Drainage facilities in un-served areas of Vijayawada City** కు అంచనా విలువ **రూ.56.56 కోట్లు**. ఒరిజినల్ DPR శాంక్షన్ అయిన ఆర్ధిక సంవత్సరమునకు, పని జరిగిన సంవత్సరమునకు ఎస్టిమేట్ రివైజ్ చేయడం వలన, పనులు జరిగినపుడు కొన్ని పనులకు సైట్ కండీషన్‌లకు అనుగుణముగా మార్పులు చేయవలసివచ్చినందున మరియు ఒరిజినల్ DPRలో లేని కొన్ని అనుబంధ పనులు చేసియున్నారు. కావున, ఈ ప్రాజెక్టుకు రివైజ్డ్ DPR తయారు చేయవలసి వచ్చినది.

ఈ DPRను రివైజ్ చేయగా దీని యొక్క అంచనా విలువ **రూ.57.15 కోట్లు**. ఒరిజినల్ DPR అంచనా కన్నా మించిన మొత్తమును మునిసిపల్ జనరల్ ఫండ్స్ నుండి చెల్లించవలయును. ఇప్పటికే కొంత మొత్తమును ఖర్చు చేసియున్నట్లయితే ఆ మొత్తమును ఈ ప్రాజెక్టు హెడ్ నుండి జనరల్ హెడ్‌కు మార్చుటకు అనుమతి కోరడమైనది.

ఈ రివైజ్డ్ DPR పరిపాలనాపరమైన అనుమతి కొరకు APUFIDC తదుపరి రాష్ట్ర ప్రభుత్వము మరియు కేంద్ర ప్రభుత్వముల వారికి పంపవలసియున్నది. ఈ రివైజ్డ్ DPR కేంద్ర ప్రభుత్వము వారికి APUFIDC వారి ద్వారా పంపుటకు కౌన్సిలు వారి అనుమతి కోరడమైనది.
(Rc.CE-11318- J /14)

205/505- కేంద్ర ప్రభుత్వ పథకమైన జవహర్ లాల్ నెహ్రూ నేషనల్ అర్బన్ రెన్యూవల్ మిషన్ (JNNURM) ద్వారా ఆర్ధిక సహాయము పొందుటకు గాను విజయవాడ పట్టణ అభివృద్ధి ప్రణాళిక (CDP) రూ.7300 కోట్లుకు తయారు చేయబడి కౌన్సిలు వారి ఆమోదం పొందుట జరిగినది. ఈ ప్రణాళిక కేంద్ర ప్రభుత్వము వారిచే ఆమోదించబడినది. ఈ ప్రాజెక్టు నిబంధనల ప్రకారము 50 శాతం నిధులు కేంద్ర ప్రభుత్వ గ్రాంటుగా, 20 శాతము నిధులు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వారి ఋణ సహాయముగా మరియు 30 శాతము నిధులు నగర పాలక సంస్థ భరించవలసియున్నది.

కౌన్సిలు వారు రిజల్యూషన్ నెం.951, తేది.8-3-2006 నందు CDP ఆమోదిస్తూ, రిఫార్మ్యాక్షన్ ప్లాన్ అంగీకరిస్తూ కమీషనరుగారు మరియు గౌరవనీయులైన మేయరు గారు కార్పోరేషన్ తరుపున మెమెరాండం ఆఫ్ అగ్రిమెంట్ సంతకము చేయుటకు ఆమోదించుచు, కార్పోరేషన్ భరించు 30 శాతము నిధులను సమకూర్చుకొనుటకు కమీషనరుగారు ఇతర ఆర్ధిక సంస్థలతో ఉత్తరప్రత్యుత్తరములు జరిపి కౌన్సిలు ఆమోదంపొందిన తరువాత అమలుచేయుటకు తీర్మనించియున్నారు.

ఇప్పటి వరకు UIG పథకము క్రింద 11 ప్రాజెక్టులు రూ.675.33 కోట్లు మరియు BSUP ప్రాజెక్టుల పథకము క్రింద 8 ప్రాజెక్టులు రూ.743.32 కోట్లు మంజురు కాబడినవి. JNNURM పథకములో మొత్తం 19 ప్రాజెక్టులు రూ.1418.65 కోట్లకు మంజురు కాబడినవి.

UIG పథకము క్రింద శాంక్షన్ కాబడిన ప్రాజెక్టు **Restoration of Roads damaged due to laying of Sewer lines in Vijayawada City** కు అంచనా విలువ **రూ.36.25 కోట్లు**. ఒరిజినల్ DPR శాంక్షన్ అయిన ఆర్ధిక సంవత్సరమునకు, పని జరిగిన సంవత్సరమునకు ఎస్టిమేట్ రివైజ్ చేయడం వలన, పనులు జరిగినపుడు కొన్ని పనులకు సైట్ కండీషన్‌లకు అనుగుణముగా మార్పులు చేయవలసివచ్చినందున

మరియు ఒరిజినల్ DPRలో లేని కొన్ని అనుబంధ పనులు చేసియున్నారు. కావున, ఈ ప్రాజెక్టుకు రివైజ్డ్ DPR తయారు చేయవలసి వచ్చినది.

ఈ DPRను రివైజ్ చేయగా దీని యొక్క అంచనా విలువ **రూ.46.44 కోట్లు.** ఒరిజినల్ DPR కన్నా, రివైజ్డ్ DPR అంచనా విలువ రూ.10.19 కోట్లు అధికముగా అయి ఉన్నది. ఈ అధిక అంచనా విలువను మునిసిపల్ జనరల్ ఫండ్స్ నుండి చెల్లించవలయును. ఇప్పటికే కొంత మొత్తమును ఖర్చు చేసియున్నట్లయితే ఆ మొత్తమును ఈ ప్రాజెక్టు హెడ్ నుండి జనరల్ హెడ్‌కు మార్చుటకు అనుమతి కోరడమైనది.

ఈ రివైజ్డ్ DPR పరిపాలనాపరమైన అనుమతి కొరకు APUFIDC తదుపరి రాష్ట్ర ప్రభుత్వము మరియు కేంద్ర ప్రభుత్వముల వారికి పంపవలసియున్నది. ఈ రివైజ్డ్ DPR కేంద్ర ప్రభుత్వము వారికి APUFIDC వారి ద్వారా పంపుటకు కౌన్సిలు వారి అనుమతి కోరడమైనది.
(Rc.CE-11318- K /14)

206/506- కేంద్ర ప్రభుత్వ పథకమైన జవహర్ లాల్ నెహ్రూ నేషనల్ అర్బన్ రెన్యూవల్ మిషన్ (JNNURM) ద్వారా ఆర్ధిక సహాయము పొందుటకు గాను విజయవాడ పట్టణ అభివృద్ధి ప్రణాళిక (CDP) రూ.7300 కోట్లుకు తయారు చేయబడి కౌన్సిలు వారి ఆమోదం పొందుట జరిగినది. ఈ ప్రణాళిక కేంద్ర ప్రభుత్వము వారిచే ఆమోదించబడినది. ఈ ప్రాజెక్టు నిబంధనల ప్రకారము 50 శాతం నిధులు కేంద్ర ప్రభుత్వ గ్రాంటుగా, 20 శాతము నిధులు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వారి ఋణ సహాయముగా మరియు 30 శాతము నిధులు నగర పాలక సంస్థ భరించవలసియున్నది.

కౌన్సిలు వారు రిజల్యూషన్ నెం.951, తేది.8-3-2006 నందు CDP ఆమోదిస్తూ, రిఫార్మ్‌యాక్షన్ ప్లాన్ అంగీకరిస్తూ కమీషనరుగారు మరియు గౌరవనీయులైన మేయరు గారు కార్పోరేషన్ తరుపున మెమోరాండం ఆఫ్ అగ్రిమెంట్ సంతకము చేయుటకు ఆమోదించుచు, కార్పోరేషన్ భరించు 30 శాతము నిధులను సమకూర్చుకొనుటకు కమీషనరుగారు ఇతర ఆర్ధిక సంస్థలతో ఉత్తరప్రత్యుత్తరములు జరిపి కౌన్సిలు ఆమోదంపొందిన తరువాత అమలుచేయుటకు తీర్మానించియున్నారు.

ఇప్పటి వరకు UIG పథకము క్రింద 11 ప్రాజెక్టులు రూ.675.33 కోట్లు మరియు BSUP ప్రాజెక్టుల పథకము క్రింద 8 ప్రాజెక్టులు రూ.743.32 కోట్లు మంజురు కాబడినవి. JNNURM పథకములో మొత్తం 19 ప్రాజెక్టులు రూ.1418.65 కోట్లకు మంజురు కాబడినవి.

UIG పథకము క్రింద శాంక్షన్ కాబడిన ప్రాజెక్టు **Detailed Designs and Estimations for Basic Services to Urban Poor (BSUP) (Circle-II & III area)** కు అంచనా విలువ **రూ.26.48 కోట్లు.** ఒరిజినల్ DPR శాంక్షన్ అయిన ఆర్ధిక సంవత్సరమునకు, పని జరిగిన సంవత్సరమునకు ఎస్టిమేట్ రివైజ్ చేయడం వలన, పనులు జరిగినపుడు కొన్ని పనులకు సైట్ కండీషన్‌లకు అనుగుణముగా మార్పులు చేయవలసివచ్చినందున మరియు ఒరిజినల్ DPRలో లేని కొన్ని అనుబంధ పనులు చేసియున్నారు. కావున, ఈ ప్రాజెక్టుకు రివైజ్డ్ DPR తయారు చేయవలసి వచ్చినది.

ఈ DPRను రివైజ్ చేయగా దీని యొక్క అంచనా విలువ **రూ.20.73 కోట్లు.** ఒరిజినల్ DPR అంచనా కన్నా మించిన మొత్తమును మునిసిపల్ జనరల్ ఫండ్స్ నుండి చెల్లించవలయును. ఇప్పటికే కొంత మొత్తమును ఖర్చు చేసియున్నట్లయితే ఆ మొత్తమును ఈ ప్రాజెక్టు హెడ్ నుండి జనరల్ హెడ్‌కు మార్చుటకు అనుమతి కోరడమైనది.

ఈ రివైజ్డ్ DPR పరిపాలనాపరమైన అనుమతి కొరకు APUFIDC తదుపరి రాష్ట్ర ప్రభుత్వము మరియు కేంద్ర ప్రభుత్వముల వారికి పంపవలసియున్నది. ఈ రివైజ్డ్ DPR కేంద్ర ప్రభుత్వము వారికి APUFIDC వారి ద్వారా పంపుటకు కౌన్సిలు వారి అనుమతి కోరడమైనది.
(Rc.CE-11318-L / 14)

207/507- కేంద్ర ప్రభుత్వ పథకమైన జవహర్ లాల్ నెహ్రూ నేషనల్ అర్బన్ రెన్యూవల్ మిషన్ (JNNURM) ద్వారా ఆర్ధిక సహాయము పొందుటకు గాను విజయవాడ పట్టణ అభివృద్ధి ప్రణాళిక (CDP) రూ.7300 కోట్లుకు తయారు చేయబడి కౌన్సిలు వారి ఆమోదం పొందుట జరిగినది. ఈ ప్రణాళిక కేంద్ర ప్రభుత్వము వారిచే ఆమోదించబడినది. ఈ ప్రాజెక్టు నిబంధనల ప్రకారము 50 శాతం నిధులు కేంద్ర ప్రభుత్వ గ్రాంటుగా, 20 శాతము నిధులు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వారి ఋణ సహాయముగా మరియు 30 శాతము నిధులు నగరపాలక సంస్థ భరించవలసియున్నది.

కౌన్సిలు వారు రిజల్యూషన్ నెం.951, తేది.8-3-2006 నందు CDP ఆమోదిస్తూ, రిఫార్మ్యాక్షన్ ప్లాన్ అంగీకరిస్తూ కమీషనరుగారు మరియు గౌరవనీయులైన మేయరు గారు కార్పోరేషన్ తరుపున మెమోరాండం ఆఫ్ అగ్రిమెంట్ సంతకము చేయుటకు ఆమోదించుచు, కార్పోరేషన్ భరించు 30 శాతము నిధులను సమకూర్చుకొనుటకు కమీషనరుగారు ఇతర ఆర్ధిక సంస్థలతో ఉత్తరప్రత్యుత్తరములు జరిపి కౌన్సిలు ఆమోదంపొందిన తరువాత అమలుచేయుటకు తీర్మనించియున్నారు.

ఇప్పటి వరకు UIG పథకము క్రింద 11 ప్రాజెక్టులు రూ.675.33 కోట్లు మరియు BSUP ప్రాజెక్టుల పథకము క్రింద 8 ప్రాజెక్టులు రూ.743.32 కోట్లు మంజురు కాబడినవి. JNNURM పథకములో మొత్తం 19 ప్రాజెక్టులు రూ.1418.65 కోట్లకు మంజురు కాబడినవి.

UIG పథకము క్రింద శాంక్షన్ కాబడిన ప్రాజెక్టు **Providing Municipal Solid Waste Management in Vijayawada City** కు అంచనా విలువ **రూ.58.05 కోట్లు**. ఒరిజినల్ DPR శాంక్షన్ అయిన ఆర్ధిక సంవత్సరమునకు, పని జరిగిన సంవత్సరమునకు ఎస్టిమేట్ రివైజ్ చేయడం వలన, పనులు జరిగినపుడు కొన్ని పనులకు సైట్ కండీషన్‌లకు అనుగుణముగా మార్పులు చేయవలసివచ్చినందున మరియు ఒరిజినల్ DPRలో లేని కొన్ని అనుబంధ పనులు చేసియున్నారు. కావున, ఈ ప్రాజెక్టుకు రివైజ్‌డ్ DPR తయారు చేయవలసి వచ్చినది.

ఈ DPRను రివైజ్ చేయగా దీని యొక్క అంచనా విలువ **రూ.58.05 కోట్లు**. ఇప్పటికే ఈ ప్రాజెక్టు క్రింద ఖర్చు చేసియున్నట్లయితే ఆ మొత్తమును ఈ ప్రాజెక్టు హెడ్ నుండి జనరల్ హెడ్‌కు మార్చుటకు అనుమతి కోరడమైనది.

ఈ రివైజ్‌డ్ DPR పరిపాలనాపరమైన అనుమతి కొరకు APUFIDC తదుపరి రాష్ట్ర ప్రభుత్వము మరియు కేంద్ర ప్రభుత్వముల వారికి పంపవలసియున్నది. ఈ రివైజ్‌డ్ DPR కేంద్ర ప్రభుత్వము వారికి APUFIDC వారి ద్వారా పంపుటకు కౌన్సిలు వారి అనుమతి కోరడమైనది.
(Rc.CE-11318- M / 14)

208/508- 13వ ఫైనాన్స్ గ్రాంట్ నిధులతో 2012-13వ సంవత్సరమునకుగాను విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో "గ్రీన్‌ల్యాండ్స్ బోరుల నుండి మొగల్‌రాజపురం రక్షిత మంచినీటి రిజర్వాయరునకు నీటి సరఫరా నిమిత్తము 250 ఎమ్.ఎమ్. డయా డి.ఐ. పంపింగ్ మెయిన్ వేయుటకు" రూ.199.50 లక్షలను గవర్నమెంటు ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారు ఉత్తర్వుల నెం.6267/2010/RJY/H3 తేది.29-9-2014 ద్వారా Annual Development Plan మంజూరు చేసియున్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారిచే 2012-13వ సంవత్సరమునకు Annual Development Plan నందు 13వ ఫైనాన్స్ క్రింద మంజూరు కాబడిన పైన తెలిపిన పనిని మంజూరు కోరుతూ, ప్రజలకు నీటి అవసరం తీర్చుటకు సదరు పనికి ముందస్తు అనుమతి గౌరవ మేయరు గారు ది.1-11-2014న యిచ్చియున్నారు. కనుక, సదరు పనికి ముందస్తు అనుమతిని ర్యాటిఫికేషను కోరుచూ టెండర్లు పిలుచుట కొరకు కౌన్సిలువారి ముందు ఉంచడమైనది. (Rc.E3-153956/2014).

209/509- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన లబ్బీపేట బృందావన కాలనీలోని A Block నందు 1532 చ. గ. స్థలములో గల ఆఫీసర్స్ క్వార్టర్స్ నిరుపయోగముగా వుండి ఏ విధమెన ఆదాయము లేక నివాసయోగ్యముగా లేకపోవుట వలన సదరు క్వార్టర్సు స్థానములో రెసిడెన్షియల్ అపార్టుమెంట్లను, బిల్డ్ మరియు షేర్, PPP విధానములో నిర్మించు ప్రతిపాదన ది: 1-10-2007వ తేది గల జి.ఒ. ఆర్.టి. నెం.1202 నందు ప్రభుత్వము వారిచే ఆమోదించబడినది. పై స్థలములో నిర్మించబడిన మొత్తము 30 రెసిడెన్షియల్ అపార్టుమెంట్ ప్లాట్స్‌లో 50% నగరపాలక సంస్థకు మిగిలిన 50% బిల్డర్ స్వాధీ పరచుకొని విక్రయించుకొనే ప్రతిపాదనతో విశాఖ ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ వారిచే అపార్టుమెంట్లు నిర్మాణము చేయుట జరిగినది.

## ప్రాజెక్ట్ వివరములు

1) యన్.టి.యస్. నెం.75, బృందవన కాలనీ, రెవిన్యూ, వార్డు నెం.11, బ్లాక్ నెం.4, డోర్ నెం.40-15/1-19/3, 19/4, 19/5
2) స్థల విస్తీర్ణము 1566 చ.గ
3) ప్రాజెక్ట్ కాంట్రాక్టరు M/s. విశాఖ ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్, విశాఖపట్నం.
4) ప్రాజెక్ట్ అంచనా రూ.3 కోట్లు
5) ప్రాజెక్ట్ ఆమోదపు జి.ఓ.ఆర్.టి.నెం.1202, తేది.01-10-2007
6) మొత్తము బిల్ట్‌అప్ ఏరియా 36,000 చ.అ. మొత్తము ఫ్లాట్లు=30, **(50:50 పార్టనర్ షిప్)**
7) కార్పోరేషన్ వాటా 15 ఫ్లాట్లు (2 బెడ్ రూమ్స్ 4, 3 బెడ్ రూమ్స్ 11)
8) మొత్తము కార్పోరేషన్ వాటకు వచ్చిన బిల్ట్‌అప్ ఏరియా 15,830.97 + కామన్ ఏరియా 6017 = 21,847 చ.అ.లు.
9) కార్పోరేషన్ కు అందజేసిన తేది.05-05-2012

బిల్డర్ వాటా 15 రెసిడెన్షియల్ అపార్టుమెంట్ ఫ్లాట్స్ బిల్డర్‌చే విక్రయించబడినవి. సదరు మిగిలిన 15 ఫ్లాట్స్‌ను నగరపాలక సంస్థ వివిధ శాఖలకు చెందిన అధిపతులకు అద్దె ప్రాతిపదికన కేటాయించుటకు నిర్ణయించబడినవి అయితే వాటిని అద్దెకు తీసికొనుటకు అధికారులు ఎవ్వరు ముందుకు రానందున ఖాళీగా నిరుపయోగముగా వున్నవి. సదరు అపార్టుమెంటులను ఏక మొత్తముగా నెల అద్దె ప్రాతిపదికపై బ్యాంకు / L.I.C. ఎంప్లాయీస్ వారికి క్వార్టర్సుగా వినియోగించుకొను నిమిత్తము టెండరు-కం-బహిరంగ వేలము నోటీసు ది.11-6-2013న జారీ చేయగా ఎవ్వరునూ టెండర్లు కొనుగోలు చేసియుండలేదు. కనుక అద్దెకిచ్చు విషయములో స్పందన లేనందున సదరు ఫ్లాట్లను విక్రయించుటకుగాను ప్రతిపాదనను కౌన్సిల్ వారి ముందు ఉంచటమైనది. సదరు ప్రతిపాదన పై కౌన్సిల్ వారు వారి తీర్మానము నెం.9/150, తేది.08-02-2013 ద్వారా తిరస్కరించుటకు తీర్మానించియున్నారు.

బృందావన్ ఫ్లాట్సును నెల అద్దె చెల్లించు పద్ధతిపై తీసుకొనుటకు ఎవ్వరూ ముందుకు రానందున అవి ప్రస్తుతము ఖాళీగా నిరుపయోగముగా ఉండి సదరు ఫ్లాట్స్ వలన నగరపాలక సంస్థ ఆదాయము కోల్పోవుట జరుగుచున్నది. అంతేకాక సదరు ఫ్లాట్లను వినియోగంలో లేనందున ఫ్లోరింగులు వగైరాలలు శిధిలమై ఆస్థికి మరింత నష్టము వాటిల్లే అవకాశము ఉన్నది. రెసిడెన్షియల్ ఫ్లాట్ గా బయటవారికి అద్దెకు ఇచ్చి వాటిని నిర్వహించుటలో వాస్తవికముగా ఇబ్బందులు ఉండటమే కాక సదరు ఫ్లాట్‌లకు అద్దె, డిపాజిట్లు నిర్ణయించే విషయములో కూడా అమలులో నిబంధనలు ఏవి లేవు. కనుక మరింత జాప్యము అయ్యేకొద్ది ఆర్ధిక నష్టము వాటిల్లే అవకాశము ఉన్నందున సదరు 15 ఫ్లాట్స్‌ను (3 బెడ్ రూమ్స్ ఫ్లాట్స్ నెం.11, 2 బెడ్ రూమ్స్ ఫ్లాట్స్ నెం. 4) ప్రస్థుత మార్కెట్ విలువను అనుసరించి టెండరు-కం-బహిరంగ వేలము ద్వారా విక్రయించినట్లయితే విక్రయించుట వలన వచ్చు ఆదాయము (షుమారుగా రూ.11 కోట్లు) నగరపాలక సంస్థకు అవసరమైన ఆర్ధిక వనరులను పెంపొందించుటకు ఉపయోగించు కొనవచ్చును.

ఇట్టి పరిస్థితులలో శ్రీయుత కమీషనరు కస్టమ్స్ & సెంట్రల్ ఎక్సైజ్ వారి నుండి సదరు ఫ్లాట్ లను కొనుగోల్లుకై వాకబ్ చేస్తూ ది.19-07-2013న లేఖ వ్రాసిన మీదట వారికి ఫ్లాట్ ల యొక్క పూర్తి వివరములను తెలియజేయుట జరిగినది. సదరు ఫ్లాట్లను విక్రయించుటకుగాను ది.1-8-2013న గల యింజనీరింగ్ సెక్షన్ వారి రిమార్కుల ద్వారా చ.అ.నకు రూ.5000/-లుగా రేటును నిర్ణయించుటకు సిఫార్సు చేసియున్నారు. తదుపరి సదరు ఫ్లాట్‌ల కొనుగోలు గురించి సెంట్రల్ ఎక్సైజ్ డిపార్టుమెంటు వారు వారి పై అధికారుల వద్ద సదరు విషయము పరిశీలనలో

ఉన్నందున తదుపరి సమాచారము కొరకు నిరీక్షించవలసినదిగా కోరియున్నారు. కానీ వారి నుండి ఏవిధమైన స్పష్టమైన కొనుగోలు ప్రతిపాదన నేటి వరకు వచ్చియుండలేదు.

హైదారాబాద్ నగరపాలక సంస్థ చట్టము నందలి సెక్షన్ 148 (3) ననుసరించి ఏదైనా ఆస్థిని విక్రయించవలెనన్న కార్పోరేషన్ మరియు ప్రభుత్వము వారి ఉత్తర్వుల ప్రకారము చేయవలసియున్నందున సదరు లబ్బీపేట బృందావన్ కాలనీలో గల 15 అపార్టుమెంట్ ప్లాట్స్‌ను టెండరు-కం-బహిరంగ వేలము పద్ధతి ద్వారా విక్రయించుటకుగాను ప్రభుత్వము వారి అనుమతి కోరుటకు తగిన నిర్ణయము తీసుకొనుటకుగాను ప్రతిపాదించుచున్న ఆఫీసు సూచన చదవటమైనది.

(Rc.N5-44842/2005)

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

**<u>ది.13-11-2014 గురువారము ఉదయము గం.10.30 ని.లకు జరుగు</u>**
**<u>సాధారణ సర్వ సభ్య సమావేశములో కమీషనరు గారిచే ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు</u>**

**<u>(ది.06-08-2014న జరిగిన సమావేశము నందు</u>**
**<u>ఆఫీసు రిమార్కులతో తీర్మానించబడిన అంశములపై ప్రవేశపెట్టబడిన అంశములు)</u>**

210/510- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోగల వివిధ కర్మల భవనములు, కళ్యాణ మండపములను ప్రైవేటు వ్యక్తులకు అప్పగిస్తూ తీసుకొన్న నిర్ణయాలపై శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్, 14వ వార్డు మెంబరు గారిచే పెట్టబడిన ప్రతిపాదన మరియు కర్మలభవనములను విజయవాడ నగరపాలక సంస్థ అజామాయిషీతో ఉండే విధముగా తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరుతూ ఉన్న శ్రీ పల్లెం రవికుమార్, 22వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలపై, ఆఫీసు రిమార్కులతో తదుపరి సమావేశము నందు ఉంచవలసినదిగా ది.06-08-2014న తీర్మానించిన, కౌన్సిల్ వారి తీర్మానము నెం.4 మరియు 68 లను చదవడమైనది.

సదరు విషయమై తెలియజేయునది ఏమనగా విజయవాడ నగరపాలక సంస్థ ఆధీనములో ఉన్న యిందుతోపాటు జతచేయబడిన జాబితా ప్రకారము 12 కళ్యాణమండపములు, 8 కమ్యూనిటీ హాల్సు మరియు 9 కర్మల భవనములు కలవు. ఆయా సౌకర్యాల నిర్వహణకు అయ్యే ఖర్చులు మరియు నగరపాలక సంస్థ ఆధీనములో నిర్వహించునప్పుడు వచ్చు ఆదాయము, ప్రైవేటు వ్యక్తుల నిర్వహణలో వచ్చు ఆదాయ వివరములను ఈ క్రింది విధముగా తెలియజేయడమైనది.

| క్రమ సంఖ్య | వివరము | సం.నకు మొత్తము నిర్వహణ ఖర్చు రూ. | నగరపాలక సంస్థ నిర్వహణలో వచ్చు ఆదాయము రూ. | లోటు రూ. | ప్రైవేటు కాంట్రాక్టర్లు చెల్లించే లీజు అద్దె రూ. | మొత్తము లాభము రూ. |
|---|---|---|---|---|---|---|
| **1** | **2** | **3** | **4** | **3-4 = 5** | **6** | **5+6 = 7** |
| 1 | కళ్యాణమండపములు -12 | 1,68,00,000 | 53,80,000 | 1,14,20,000 | 50,73,989 | 1,64,93,989 |
| 2 | కమ్యూనిటీ హాల్సు -8 | 61,60,000 | 22,00,000 | 39,60,000 | 26,04,423 | 65,64,423 |
| 3 | కర్మల భవనములు-9 | 69,30,000 | 9,00,000 | 60,30,000 | 17,23,500 | 77,53,500 |
| **మొత్తము రూ.** | | **2,98,90,000** | **84,80,000** | **2,14,10,000** | **94,01,912** | **3,08,11,912** |

కనుక సదరు విషయమై తగు నిర్ణయము చేయుటకుగాను, కోరుతూ ఉన్న ఆఫీసు వారి సూచన చదవడమైనది. (C.R.No.4 & 68 of Aug.2014)
(Rc.N4-152539/2014)

**<u>16వ డివిజన్ కార్పోరేటర్ గారైన శ్రీ మద్దా శివశంకర్ గారి ప్రతిపాదనపై ఆఫీసు రిమార్కులు</u>**:

211/511- 16వ డివిజన్‌లో గ్రంధాలయములలో రోజువారి న్యూస్ పేపర్లు వచ్చే విధముగా చర్యలు తీసుకొనవలసినదిగా ప్రతిపాదించడమైనది.

పై ప్రతిపాదన పై కౌన్సిల్ వారి తీర్మానము నెం.86ను ది:06-08-2014న పూర్తి సమాచారముతో, తదుపరి సమావేశము నందు ఉంచవలసినదిగా తీర్మానించినారు.

కౌన్సిల్ వారి తీర్మానము మేరకు ఈ దిగువ ఆఫీసు సమాచారమును పొందుపరచడమైనది.

16వ డివిజన్ ఏరియాలో రెండు రీడింగ్ రూమ్‌లు కలవు.

1960వ సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ చట్టంలోని 20వ సెక్షన్ ప్రకారము స్థానిక సంస్థలు అనగా, నగరపాలక సంస్థ, పురపాలక సంస్థలు, గ్రామ పంచాయితీలు వసూళ్ళు చేసే ఆస్తి లేక ఇండ్ల పన్నులు రూపాయికి 0.08 పైసలు చొప్పున గ్రంధాలయ సెస్సును జిల్లా గ్రంధాలయ సంస్థకి జమ చేయబడుచున్నది.

సదరు గ్రంథాలయ సెస్సును, విజయవాడ నగరపాలక సంస్థకు ఈ సేవా కేంద్రాల ద్వారా వసూళ్లు కాబడుచున్న ఇంటి పన్నుల నుండి, గ్రంథాలయ సెస్సును విడగొట్టి ఎప్పటికప్పుడు చెక్కు రూపములో ఈ సేవా కేంద్రాల ద్వారా జిల్లా గ్రంథాలయ సంస్థకు జమ చేయవలసినదిగా ఆదేశిస్తూ ప్రభుత్వము వారు జి.ఓ.యమ్.యస్. నెం.122, విద్యా శాఖ, తేది:26-10-2009 ద్వారా ఉత్తర్వులు జారీ చేసినారు. ప్రభుత్వ ఉత్తర్వులు ప్రకారము గ్రంథాలయ సెస్సును ఈ సేవా కేంద్రాలు ద్వారా నేరుగా గ్రంథాలయ సంస్థకు జమ అగుచున్నవి.

ఇటువంటి పరిస్థితులలో గ్రంథాలయ సెస్సును గ్రంథాలయ సంస్థకు జమ అగుచున్నందున, విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో నిర్వహించే రీడింగ్ రూముల నిర్వహణ ఆర్థికభారముగా ఉన్నది. విజయవాడ నగరపాలక సంస్థ ఆర్థిక ఇబ్బందులలో ఉండుల వలన మరియు గతములో పని చేసిన కమీషనరు గార్ల మౌఖిక ఉత్తర్వులు మేరకు గత రెండు సంవత్సరముల నుండి అన్ని పేపర్లును 16వ డివిజన్‌లోని రీడింగ్ రూములకు నిలుపుదల చేయడమైనదని వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్‌సి.సి3-146776/2014) (C.R.No.86/Aug.2014)

212/512- శ్రీ ముప్పా వెంకటేశ్వరరావు, 42వ డివిజను వార్డు మెంబరు గారు డివిజను నందు గల నిరాశ్రయుల ఆవాసగృహము నందు అసాంఘిక శక్తులకు నిలయంగా మారినందున చుట్టుప్రక్కల ప్రజలకు ఇబ్బందిగావున్నందున ఈ ఆవాసగృహమును ఆపివేసి దానిని కార్పోరేషన్ అవసరాల నిమిత్తం వాడుకొనవలసినదిగా ప్రతిపాదించినారు.

దీనిపై కౌన్సిలు వారు ఆఫీసు రిమార్కులు కోరుచూ తీర్మానించడమైనది. సదరు తీర్మానముపై రిమార్కులు ఇవ్వవలసినదిగా Livelihood Specialist వారికి పంపడమైనది. Livelihood Specialist గారు నిరాశ్రయుల ఆవాస గృహముపై ఈక్రింది విధముగా రిమార్కులు తెలిపినారు.

విజయవాడ నగరపాలక సంస్థలో 42వడివిజనులో 24-08-1998న హనుమాన్‌పేటలో నిరాశ్రయుల ఆవాస గృహముపై (Night Shelter)ను ప్రారంభించటం జరిగినది. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి విజయవాడకు ఉపాధికొరకు ఎంతోమంది వచ్చుచున్నారు. అలా వచ్చినవారు చాలామంది హోటల్‌లోని కార్మికులుగా రోజువారీకూలీపని చేసుకొనేవారుగా చిత్తు కాగితాలు ఏరుకొనేవారుగా ఆసుపత్రులలో చికిత్స పొందుతున్నవారిని పరామర్శించటానికి వచ్చినవారుగా, ఇల్లు వదలి వచ్చినవారుగా మొదలైనవారందరు ప్రతిరోజు 70 నుండి 100 మంది వరకు నామమాత్రపు ఎంట్రీ ఫీజు రూ.2/-లు చెల్లించి రాత్రులందు హనుమాన్‌పేటలోని నిరాశ్రయుల ఆశ్రయములో సేదదీర్చుకోవటం జరుగుచున్నది.

పైన తెలిపిన వారందరూ రోడ్లమీద లేక ఫుట్‌పాత్‌ల మీద ఖాళీ ప్రదేశాలలో మరియు పార్కులలో రాత్రులయందు సేదదీర్చుకోవటం జరుగుచున్నది. పైన తెలిపిన వారందరికి ఎండ, చలి, వర్షం మరియు ప్రమాదాలకు లోనుకాకుండా హనుమాన్‌పేటలోని నిరాశ్రయుల ఆవాసగృహము (Night Shelter) రక్షణ కల్పించబడుచున్నది.

హనుమాన్‌పేటలోని నిరాశ్రయుల ఆవాస గృహము యొక్క నిర్వహణ మరియు సౌకర్యాలు కల్పించుట కొరకు నగరపాలక సంస్థ వారు ఇద్దరు ఉద్యోగస్తులను నియమించుటం జరిగినది. వీరు ఉదయం మరియు రాత్రి రెండు పూటల విధులు నిర్వహించుచున్నారు. అదేవిధంగా ఈనిరాశ్రయుల ఆవాసగృహము యందు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా మరియు అసాంఘిక శక్తులకు నిలయంగా మారకుండా చూడటానికి ప్రతిరోజు రాత్రులయందు పోలీసువారు సందర్శించి బీటు పుస్తకంలో సంతకం చేయటం జరుగుచున్నది. అదేవిధంగా హనుమాన్‌పేటలోని నిరాశ్రయుల ఆవాస గృహము నందు ఆశ్రయం పొందుతున్నవారినుండి ఇబ్బందిగా వున్నదని, దానిని తొలగించమని చుట్టు ప్రక్కల నివశిస్తున్న స్థానికుల నుండి ఎటువంటి ఫిర్యాదులు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో నమోదు కాలేదని అదేవిధంగా నగరపాలక సంస్థకు కూడా వారినుండి ఎటువంటి ఫిర్యాదులు అందలేదని తెలియచేస్తూ నిరాశ్రయుల ఆవాస గృహము నిర్వహించుటకు గాను కౌన్సిల్ వారు ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది
(Rc.U3-148954 /14)

213/513- శ్రీమతి కె.నాగ వెంకట శేషారాణి, 5వ వార్డు మెంబరు గారు, 5వ డివిజను మాచవరం డౌనులో స్మశాన వాటిక ఉన్నది. ఆ స్థలము నందు హిందువులకు, క్రిష్టియన్స్‌కు ఉపయోగపడుచున్నది. కాకపోతే హిందువులు దహనం చేస్తారు. క్రిష్టియన్స్ సమాధులు నిర్మించుట జరుగుచున్నది. సమాధి నిర్మించుట వలన అక్కడ ఉన్న స్థలము చాలా తక్కువ అవుతున్నది. దీని వలన హిందువులకు ఇబ్బందికరముగా యున్నది. కావున వారు ఎవరి స్థలము వారికి విభజించి, అలాగే క్రొత్త సమాధులు నిర్మించకుండా చూడవలసినదిగాను మరియు స్మశాన వాటికకు కావలసిన కనీస సౌకర్యములు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించియున్నారు.

సదరు స్మశాన వాటిక షుమారుగా ఎ.1.40 సెంట్లుగా యున్నది. సదరు స్మశానమునకు నాలుగు వైపుల కాంపౌండు వాలు కట్టబడియున్నది. ఇందులో హిందువులు మరియు క్రిష్టియన్స్ ఇరువురును ఉపయోగించుకొనుచున్నారు. సదరు స్మశానమునకు ఉత్తరము BRTS రోడ్డు, దక్షిణమున ఏలూరు రోడ్డు, తూర్పు క్యాన్సర్ హాస్పటల్, పడమర వైపు నివాసములు కలవు. సదరు స్మశానమున క్రిష్టియన్ మతము వారు సమాధులు ఒక వైపునకు కాక, అక్కడక్కడా షుమారు 50 శాతము పైననే ఏర్పరచుకొన్నారు. కావున దీనిని విభజన చేయుటకు అనువుగా లేదు. కావున ఏలూరు రోడ్డు వైపు నైరుతీ మూల పాత షెడ్డు ఉపయోగములో లేనందున దాని చుట్టూ ఉన్న జంగిల్ క్లియర్‌చేసి అక్కడే హిందువులకు క్రొత్తగా షెడ్డు మరియు ఇతర సౌకర్యములు ఏర్పరచుకొనవచ్చును. ఇందుపై కౌన్సిలు వారి నిర్ణయము కోరుచూ వ్రాయబడిన ఆఫీసు సూచనను చదవడమైనది.
(ఆర్.సి.జి5-154067/2014)

214/514- విజయవాడ నగరపాలక సంస్థ 48వ డివిజన్ పరిధిలోని ఖుద్దూస్‌నగర్ 3వ క్రాస్ రోడ్డు ఎత్తు పెంచి కొత్త రోడ్డు నిర్మించి ముంపు సమస్యను పరిష్కరించే దిశగా ప్రతిపాదించియున్నారు.

కౌన్సిల్ వారి తీర్మానము నెం.32, తేది 06.08.14 నందు ఆఫీసు రిమార్కులతో తదుపరి సమావేశము నందు ఉంచవలసినదిగా తీర్మానించియున్నారు. ఖుద్దూస్‌నగర్ నందు గల 3వ క్రాస్ రోడ్డు మిగిలిన రోడ్ల కంటే లోతులో ఉండుటవలన ముంపు సమస్య ఉన్నది. సదరు 45 మీటర్ల పొడవు, 2 మీటర్ల వెడల్పు తో ఉన్న రోడ్డును ఎత్తు పెంచి నిర్మించుటకు సుమారు రూ. 1.00 లక్ష ఖర్చు అగును. సదరు విషయము కౌన్సిల్ పరిశీలన కొరకు, కౌన్సిల్ వారి ముందుంచడమైనది. (C.R.No.32/Aug.2014)

215/515- విజయవాడ నగరపాలక సంస్థ 48వ డివిజన్ పరిధిలో తొలగింపబడినటువంటి పాత రైల్వేట్రాక్ వద్ద రహదారి అడ్డంగా (రైల్వే) గోడను నిర్మించడం జరిగింది. ఆ గోడలు తొలగించి ట్రాఫిక్ సమస్యను పరిష్కరించే విధముగా ప్రతిపాదించియున్నారు. కౌన్సిల్ వారి తీర్మానము నెం.35, తేది:06.08.14 నందు ఆఫీసు రిమార్కులతో తదుపరి సమావేశము నందు ఉంచవలసినదిగా తీర్మానించియున్నారు.

BRTS ప్రాజెక్టు నందు మీసాల రాజారావు బ్రిడ్జి నుండి రైల్వే డి.ఆర్.యం. కార్యాలయము మీదుగా మరియు రైల్వే స్టేషను మీదుగా పోలీసు కంట్రోలు రూము వరకు అభివృద్ధి పరచుటకు చర్యలు చేపట్టగా, రైల్వే డిపార్టుమెంటుకు అనుమతిని నిరాకరించుటమే కాక పాత రైల్వే ట్రాక్ వద్ద రైల్వే డిపార్టుమెంటు వారు వారి సరిహద్దు వద్ద గోడను నిర్మించి యున్నారు. సదరు విషయము కౌన్సిల్ పరిశీలన కొరకు కౌన్సిలువారి ముందుంచటమైనది.(C.R.No.35/Aug.2014)

216/516- 26వ డివిజన్ కార్పొరేటరు శ్రీ జి. హరిబాబు గారు, 26వ డివిజన్ పరిధిలోని ముఖ్య వీధులలోని కల్వర్టులు లేకపోవుట వలన అనేక ఇబ్బందులు పడుతున్నారు మరియు వర్షా కాలం ప్రభావంతో మురుగు నీరు రోడ్లు మరియు ఇళ్ళలోకి ప్రవేశించుట వలన ప్రజలు అనేక ఇబ్బందులు మరియు వ్యాధులకు గురౌతున్నారు.

ముఖ్యముగా అండమాని బ్రహ్మయ్య వీధి, పార్ధసారధి రోడ్డు, ఆంజనేయ స్వామి గుడి రోడ్డు, సంజయ్ గాంధీ కాలనీ రోడ్లు ఇబ్బందులకు గురౌతున్నాయి. కావున సదరు రోడ్డులకు కల్వర్టుల ఏర్పాటు అనగా నిర్మాణము చేయవలసినదిగా ప్రతిపాదించినారు.

కౌన్సిల్ తీర్మానం నెం.38, తేది. 06-08-14లలో అంచనాలు రూపొందించి తదుపరి సమావేశమునకు సమర్పించవలసినదిగా తీర్మానించారు.

26వ డివిజన్‌లో అండమాని బ్రహ్మయ్యవీది, పార్దసారది రోడ్డు, అంజనేయస్వామి గుడి వీధి, సంజయ్ గాంధీ కాలనీ రోడ్లులోని కల్వర్టులు లోతులో వున్నందున డ్రైనులలో చెత్తు అడ్డుపడి మురుగునీరు పారక స్థానిక ప్రజలకు అసౌకర్యం కలుగుచున్నది. డ్రైనులలో మురుగు సరిగా పారుదల కొరకు ఎత్తు పెంచవలసివున్నది. పైతెలిపిన వీధులలోని కల్వర్టుల మరమత్తులు చేయుటకు రూ.3.40 లక్షలతో అంచనాలు రూపొందించడమైనది. కావున కౌన్సిల్ వారికి సమాచారం మరియు నిర్ణయం కొరకు సమర్పించడమైనది. (C.R.No.38/Aug.2014)

217/517- విజయవాడ నగరపాలక సంస్థ 19 వ డివిజన్‌లోని కొన్ని ప్రాంతాలలో త్రాగునీరు సరిగా రాక నివసించుచున్నవారు బ్బంది పడుచున్నారు. బ్రహ్మానందరెడ్డి నగర్, నిమ్మతోట సెంటర్ కొండపైన, కడియాలవారి వీధి, అంబేద్కర్ కాని (ఎత్తుమీద) సరిగా నీరు రాదు. వచ్చినా రెండు మూడు రోజులకు ఒకసారి అర్ధరాత్రి వేళల్లో వదులుతున్నారు. కావున ఈ సమస్యను పరిశీలించి త్వరగా వారికి మంచి నీటి సదుపాయం కలిగించవలసినదిగా ప్రతిపాదన చేయడమైనది.

కౌన్సిల్ వారి తీర్మానము నెం.54, తేది 06.08.14 నందు ఆఫీసు రిమార్కులతో తదుపరి సమావేశము నందుంచవలసినదిగా తీర్మానించడమైనది.

19వ డివిజను నందు నిమ్మతోట బ్రహ్మానంద రెడ్డి నగర్ రెండు రోడ్లకు, కొండ ప్రాంతము వారికి మొగల్‌రాజపురం వాటర్ ట్యాంక్ ద్వారా మంచినీరు సప్లై చేయుట జరుగుచున్నది. కొండప్రాంతమయినందున తెల్లవారు ఝామున నుండి అర్ధరాత్రి వరకు వివిధ ఏరియాలలో అరగంట ఇచ్చుట జరుగుచున్నది. మొగల్‌రాజపురంనకు గ్రీన్‌ల్యాండ్స్ బోరుల నుండి వచ్చే పైపులైను ఎప్పుడైనా రిపేరు వచ్చిన యెడల మాత్రమే ఇబ్బంది కలుగును మరియు గ్రీన్‌ల్యాండ్స్ బోరుల నుండి వచ్చు పాత ఎ.సి. పైపు లైను మార్చుటకు, క్రొత్త డి.ఐ పంపింగ్ మెయిన్ వేయుటకు రూ.199.50 లక్షలను గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఉత్తర్వుల నెం.6267/2010/ఆర్.జె.వై/హెచ్.3 తేది.29.09.2014 ద్వారా యాన్యువల్ డవలప్‌మెంటు ప్లాన్ మంజూరు చేసియున్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారిచే 2012-13 వ సంవత్సరమునకు యాన్యువల్ డెవలప్‌మెంటు ప్లాన్ నందు 13వ ఫైనాన్స్ క్రింద మంజూరు కాబడిన పైన తెలిపిన పనిని మంజూరు కోరుతూ, ప్రజలకు నీటి అవసరం తీర్చుటకు సదరు పనికి ముందస్తు అనమతితో గౌరవమేయరు గారు ది.01.11.2014 న ఇచ్చియున్నారు. కనుక సదరు పనికి ముందస్తు అనుమతిని రాటిఫికేషన్ కోరుచూ టెండర్లు పిలుచుట కొరకు మరియు బ్రహ్మానందరెడ్డి నగర్, కడియాల వారి వీధులకు గులాంమొహిద్దీన్ నగర్ 750 కె.యల్ రిజర్వాయరు పూర్తి అయిన వెంటనే రెండు పూటలా ఇచ్చుట జరుగునని తెలిజేయుచూ సమాచార నిమిత్త కౌన్సిలు వారి ముందు ఉంచడమైనది. (C.R.No.54/Aug.2014)

218/518- విజయవాడ నగరపాలక సంస్థ 19వ డివిజన్‌లోని అండర్ గ్రౌండ్ డ్రైనేజీల వలన చాలా ఇబ్బందిగా ఉంది. డ్రైన్ బ్లాక్ అయిన తర్వాత సిబ్బంది వచ్చి క్లీన్ చేసిన మరుసటి రోజు గానీ ఆ తరువాత గానీ మరలా సిల్ట్ అడ్డుపడి బ్లాక్ అవుతున్నాయి. కొన్ని చోట్ల లైనులు సరిగా లేదు. విజయవాడ నగరపాలక సంస్థ కాలనీ, అంబేద్కర్ కాలనీ రోడ్డు, బ్రహ్మానందరెడ్డి నగర్, గాంధీ బొమ్మల సెంటర్, చలమల వారి వీధి నందు ఈ సమస్య బాగా వున్నది. త్వరితంగా పరిష్కరించాలని ప్రతిపాదించడమైనది.

కౌన్సిల్ వారి తీర్మానము నెం.56, తేది 06.08.14 నందు ఆఫీసు రిమార్కులతో తదుపరి సమావేశము నందుంచవలసినదిగా తీర్మానించడమైనది.

19వ డివిజను నందు అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు ఏరియాలు, బ్లాక్‌లు వచ్చుట వలన, మరియు సీతారాంపురం డ్రైనేజీ పంపింగ్ స్టేషన్ నందు 125 హెచ్.పి, 50 హెచ్.పి మోటార్లు రిపేరు వలన సమస్యయున్నది. మోటార్లు పూర్తి అయిన తరువాత ఓవర్‌ఫ్లోలు తగ్గును మరియు ప్రస్తుతము ఓవర్‌ఫ్లోలు, బ్లాక్‌లు అయిన వెంటనే సిబ్బందిని పంపించి ఎయిర్‌టెక్ మిషన్లతోను, మాన్యువల్‌గాను చేయించుట జరుగుచున్నది. మరియు కొండ ప్రాంతము నుండి వచ్చు అండర్ గ్రౌండ్ డ్రైనేజి వలన తరచుగా బ్లాక్‌లు వచ్చుటకు అవకాశము యున్నది. అందువలన కొండ ప్రాంతముల నుండి క్రిందకు వచ్చు అండర్ గ్రౌండ్ డ్రైనేజి పారుదలను వేరు చేసి డైరెక్ట్‌గా డి.పి స్టేషన్ సంప్‌నకు కలిపిన సమస్య పరిష్కారము జరుగును. అందుకు గాను రూ.30.00 లక్షలు ఖర్చు అగును. మరియు సీతారాంపురం నందు క్రొత్త మోటార్లు బిగించుటకు రూ.35,00,000/- ను గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారు ఉత్తర్వుల

నెం.6267/2010/ఆర్.జె.వై/హెచ్.3 తేది.29.09.2014 ద్వారా యాన్యువల్ డవలప్‌మెంటు ప్లాన్ మంజూరు చేసియున్నారు అని తెలియజేయుచూ తగు సమాచార నిమిత్తము కౌన్సిలు వారి ఆమోదము కొరకు కౌన్సిలు వారి ముందు ఉంచడమైనది.(C.R.No.56/Aug.2014)

219/519- విజయవాడ నగరపాలక సంస్థ 22వ డివిజన్‌లోని ప్రతి వీధి నందు అండర్‌గ్రౌండ్ డ్రైనేజి మ్యాన్‌హోల్స్ పొంగి రోడ్లన్నీ జలమయమవుతున్నందున తక్షణం యు.జి.డి లైనులలో వున్న సిల్టును తొలగించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

కౌన్సిల్ వారి తీర్మానము నెం.61, తేది 06.08.14 నందు ఆఫీసు రిమార్కులతో తదుపరి సమావేశము నందుంచవలసినదిగా తీర్మానించడమైనది.

22వ డివిజనుకు సంబంధించిన డి.పి.స్టేషన్ నందు సిల్టు తొలగించి మోటార్లు బిగించిన పిదప ఈ డివిజను నందు మ్యాన్‌హోల్స్ ఓవర్‌ఫ్లోస్ తగ్గినవి ఇంకను మ్యాన్‌హోల్స్ నందు గల సిల్ట్ తీయుటకు మరియు రిపేర్లు చేయుటకు విడిగా లేబరు కావలసియున్నందున యుద్ధ ప్రాతికత పై సిల్ట్ తీయుటకు రూ.2.00 లక్షలు ఖర్చు అగును. ఓవర్‌ఫ్లో ఫిర్యాదు వచ్చిన వెంటనే సిబ్బంది హాజరయి బ్లాకులు, ఓవర్‌ఫ్లోలు అరికడుతున్నాము. కావున తగు సమాచార నిమిత్తము కౌన్సిలు వారి ముందు ఉంచడమైనది. (C.R. No.61/Aug.2014).

220/520- విజయవాడ నగరపాలక సంస్థ 22వ డివిజన్‌లోని రణధీర్ నగర్ గృహవాసులకు మంచినీటి సౌకర్యము కొరకు వాటర్ లైన్లు వేసి ప్రతి గృహమునకు మంచినీరు అందించే విధంగా తగు చర్యలు తీసుకొనవలసినదిగా ప్రతిపాదించడమైనది.

కౌన్సిల్ వారి తీర్మానము నెం.67, తేది 06.08.14 నందు ఆఫీసు రిమార్కులతో తదుపరి సమావేశము నందుంచవలసినదిగా తీర్మానించడమైనది.

22వ డివిజనులోని రణదీవ్ నగర్ గృహాలు కృష్ణానది ఒడ్డున వున్నందున మరియు వారి □ళ్లకు □ంటి పన్ను సౌకర్యము లేనందున ఇంటి కనెక్షన్స్ ఇవ్వడం లేదు. వారికి మంచినీటి సౌకర్యము కోసము పబ్లిక్ ట్యాప్స్ కట్టక్రింద మరియు కొన్ని కట్ట పైన ఏర్పాటు చేయడమైనది. కావున తగు సమాచార నిమిత్తము కౌన్సిలు వారి ముందు ఉంచడమైనది.

విజయవాడ నగరపాలక సంస్థ 17వ డివిజన్‌లో ఉన్నటువంటి (గ్రీన్‌ల్యాండ్ వెనుక) ఫకీరుగూడెం వాసులు మంచినీటి కోసం చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఫకీర్‌గూడెంలో ప్రజల ఇళ్లకు మంచినీటి కనెక్షన్లు ఇచ్చారు కాని నీటి సరఫరా లేదు. కాబట్టి వెంటనే మంచినీటిని ఇచ్చే విధంగా చర్యలు తీసుకొనవలెనని ప్రతిపాదించడమైనది.(C.R. No.67/Aug.2014).

221/521- విజయవాడ నగరపాలక సంస్థ 15 వ డివిజన్‌లో తారకరామా నగర్ గృహవాసులకు మంచినీటి సౌకర్యము కొరకు వాటర్ పైపు లైన్లు వేసి ప్రతి గృహమునకు మంచినీరు అందించే విధంగా తగు చర్యలు తీసుకొనవలసినదిగాప్రతిపాదించడమైనది.

కౌన్సిల్ వారి తీర్మానము నెం.71, తేది 06.08.14 నందు ఆఫీసు రిమార్కులతో తదుపరి సమావేశము నందుంచవలసినదిగా తీర్మానించడమైనది.

15 వ డివిజనులోని తారక రామా నగర్ గృహాలు కృష్ణానది ఒడ్డున వున్నందున మరియు వారి ఇళ్లకు ఇంటి పన్ను సౌకర్యము లేనందున ఇంటి కనెక్షన్స్ ఇవ్వడం లేదు. వారికి మంచినీటి సౌకర్యము కోసము పబ్లిక్ ట్యాప్స్ కట్టక్రింద మరియు కొన్ని కట్ట పైన ఏర్పాటు చేయడమైనది. కావున తగు సమాచార నిమిత్తము కౌన్సిలు వారి ముందు ఉంచడమైనది. (C.R.No.71/Aug.2014)

222/522- విజయవాడ నగరపాలక సంస్థ 15 వ డివిజన్‌లోని యు.జి.డి మ్యాన్‌హోల్స్ నందు ప్రతిరోజు మురుగు నీరు పొంగి ప్రవహించడం వలన రోడ్లన్నీ మురుగు నీటితో నిండి గృహములలో కూడా చేరుచున్నందున తక్షణం తగు చర్యలు తీసుకొనవలసినదిగా ప్రతిపాదించడమైనది.

కౌన్సిల్ వారి తీర్మానము నెం.73, తేది 06.08.14 నందు ఆఫీసు రిమార్కులతో తదుపరి సమావేశము నందుంచవలసినదిగా తీర్మానించడమైనది.

15 వ డివిజనులోని కొన్ని వీధులలో మ్యాన్‌హోల్స్ పొంగుచున్నవి. ఆ డివిజన్‌లోని వీధులు చాలా యిరుకుగా వుండుట వలన రోడ్లు లోపలికి ఎయిర్‌టెక్ పోవుటకు కూడా వీలు లేకుండా వున్నవి. కావున మ్యాన్యువల్‌గా చేయడము వలన తరచుగా పొంగుచున్నవి. క్రొత్తజెట్ 60.00 మీ పొడవు యున్నందున

మెయిన్ రోడ్ వద్ద పెట్టి బ్లాక్‌లు క్లియర్ చేయుట జరుగుచున్నది. మ్యాన్‌హోల్స్ నందు సిల్ట్ తీయవలసియున్నది. సిల్ట్ తీయుటకు మరియు రిపేరు చేయుటకు విడిగా లేబరు కావలసియున్నందున యుద్ధ ప్రాతికత పై సిల్ట్ తీయుటకు రూ.3.00 లక్షలు ఖర్చు అగును. ఓవర్‌ఫ్లో ఫిర్యాదు వచ్చిన వెంటనే సిబ్బంది హాజరయి బ్లాకులు, ఓవర్‌ఫ్లోలు అరికడుతున్నాము. కావున తగు సమాచార నిమిత్తము కౌన్సిలు వారి ముందు ఉంచడమైనది. (C.R.No.73/Aug.2014)

223/523- విజయవాడ నగరపాలక సంస్థ 46వ డివిజన్ శ్రీనగర్ ‘O’ లైన్ లో త్రాగు నీటిలో డ్రేనేజి వాటరు కలుషితం అవుతుంది దాని వలన ఆనారోగ్యంపాలు అవడం జరుగుతుంది. అందువలన కొత్తగా డ్రైనేజీ పైపు లైను మరియు రోడ్డు వేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

కౌన్సిల్ వారి తీర్మానము నెం.76, తేది 07.08.14 నందు తీర్మానంచియున్నారు.

46వ డివిజన్ శ్రీనగర్ ‘O’ లైన్ లో త్రాగు నీటిలో డ్రేనేజి వాటరు కలుషితం అవుతుంది కావున ‘O’ లైన్ నందు గల వాటర్ లైను మార్చవలసియున్నది. మరియు ఒక మ్యాన్‌హోల్ పూర్తిగా దెబ్బతిన్నది. దానిని కూడా నిర్మించవలసియున్నది. కావున సదరు వాటర్ లైన్ ను మరియు మ్యాన్‌హోల్ నిర్మాణము కొరకు అంచనాలు రూ. 3.50 లక్షలు ఖర్చు అగును కావున సమాచార నిమిత్తము కౌన్సిల్ వారి ముందు ఉంచడమైనది. (C.R.No.76/Aug.2014)

224/524- విజయవాడ నగరపాలక సంస్థ 46వ డివిజన్ ముత్యాలంపాడు వానపాలవారివీధి నందు త్రాగునీటిలో డ్రేనేజి వాటరు కలుషితం అవడం వలన నీరు రంగు మారిపోయి పై విధముగా ప్రజలకు ఆనారోగ్యంపాలు అవడం జరుగుతుంది. ఈ పైపు లైన్లు 30 సంవత్సరాల క్రితం వేయడం వలన ఈ విధముగా జరుగుట గతంలో కూడా చాలాసార్లు ఈ వీధిలో క్రొత్త వాటర్ పైపు లైన్ వేయాలని ప్రతిపాదన చేయడం జరిగింది. అందువల్ల ఈ సమస్యను పరిష్కార నిమిత్తం వానపాలవారివీధి క్రొత్త వాటర్ పైపు లైన్లు వేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

కౌన్సిల్ వారి తీర్మానము నెం.77, తేది 07.08.14 నందు తీర్మానంచియున్నారు.

46వ డివిజన్ ముత్యాలంపాడు వానపాలవారి వీధి నందు వాటర్ లైన్ చాలా పాతది కావున మంచినీరు కలుషితము అగుచున్నది. ఎన్ని చర్యలు తీసుకొనినను డ్రేనేజి లైన పైన వాటర్ లైన క్రింద వుండం వలన కలుషితమగుచున్నది. కావున సదరు పైపు లైను మార్చుటకు అంచనాలు రూ.5.13 లక్షలు ఖర్చు అగును కావున కౌన్సిల్ వారి ఆమోదము కొరకు కౌన్సిల్ వారి ముందు ఉంచడమైనది.(C.R.No.77/Aug.2014)

225/525- విజయవాడ నగరపాలక సంస్థ 16వ డివిజన్‌లో ప్రతివీధిలోని మ్యాన్‌హోల్స్ పొంగి ప్రవహిస్తున్నందున మ్యాన్‌హోల్స్ పొంగకుండా తగు చర్యలు తీసుకొనవలసినదిగా ప్రతిపాదించడమైనది.

కౌన్సిల్ వారి తీర్మానము నెం.82, తేది 06.08.14 నందు ఆఫీసు రిమార్కులతో తదుపరి సమావేశము నందుంచవలసినదిగా తీర్మానించడమైనది.

16 వ డివిజనులోని కొన్ని వీధులలో మ్యాన్‌హోల్స్ పొంగుచున్నవి. ఆ డివిజన్‌లోని వీధులు చాలా యిరుకుగా వుండుట వలన రోడ్లు లోపలికి ఎయిర్‌టెక్ పోవుటకు కూడా వీలు లేకుండా వున్నవి. కావున మ్యాన్యువల్‌గా చేయడము వలన తరచుగా పొంగుచున్నవి. క్రొత్తజెట్ 60.00 మీ పొడవు యున్నందున మెయిన్ రోడ్ వద్ద పెట్టి బ్లాక్‌లు క్లియర్ చేయుట జరుగుచున్నది. మ్యాన్‌హోల్స్ నందు సిల్ట్ తీయవలసియున్నది. సిల్ట్ తీయుటకు మరియు రిపేరు చేయుటకు విడిగా లేబరు కావలసియున్నందున యుద్ధ ప్రాతికత పై సిల్ట్ తీయుటకు రూ.2.00 లక్షలు ఖర్చు అగును. ఓవర్‌ఫ్లో ఫిర్యాదు వచ్చిన వెంటనే సిబ్బంది హాజరయి బ్లాకులు, ఓవర్‌ఫ్లోలు అరికడుతున్నాము. కావున తగు సమాచార నిమిత్తము కౌన్సిలు వారి ముందు ఉంచడమైనది. (C.R.No.82/Aug.2014)

226/526- విజయవాడ నగరపాలక సంస్థ 16వ డివిజన్‌లో తారకరామా నగర్ గృహముల వారికి మంచినీటి సౌకర్యము కల్పించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

కౌన్సిల్ వారి తీర్మానము నెం.88, తేది 06.08.14 నందు ఆఫీసు రిమార్కులతో తదుపరి సమావేశము నందుంచవలసినదిగా తీర్మానించడమైనది.

16 వ డివిజనులోని తారక రామా నగర్‌కు మంచినీటి సౌకర్యము కొరకు యమ్.ఎల్.ఎ నిధులతో రూ.8.60 లక్షలతో జి.ఐ పైపులైనుకు టెండర్లు పిలుచుట జరిగినది. కావున తగు సమాచార నిమిత్తము కౌన్సిలు వారి ముందు ఉంచడమైనది.(C.R.No.88/Aug.2014)

227/527- శ్రీమతి బట్టిపాటి సంధ్యారాణి, 29వ డివిజన్ కార్పోరేటరు గారు ఊర్మిళా సుబ్బారావు నగర్ నందలి పార్కు అధ్వాన్న స్థితిలో ఉన్నదనియు ప్రతిరోజు సాయంత్రం అల్లరి మూకలు, పేకాట రాయుళ్లు, తాగుబోతులు పార్కులో చేరి అసాంఘిక కార్యక్రమములకు పాల్పడుచున్నారని కావున పార్కును బాగుచేసి, గోడ ఎత్తు పెంచి పార్కుకు వాచ్‌మెన్‌ను నియమించవలసినదిగా ప్రతిపాదించగా అందుపై కౌన్సిలు వారు తీర్మానము తీర్మానము నెం.91, ది.07-08-2014 ప్రకారము తక్షణమే తగు చర్యలు చేపట్టవలసినదిగాను, గోడ నిర్మాణము, పార్కు వాచ్‌మెన్‌ను నియమించుటకు అవసరమగు పూర్తి సమాచారముతో తదుపరి సమావేశము నందు వుంచవలసినదిగా తీర్మానించియున్నారు.

అందుపై సమర్పించునదేమనగా సదరు పార్కు స్థలము పల్లముగా వున్నది మరియు గతములో కమ్యూనిటీ హాలు కట్టునపుడు గోడను పగలగొట్టి యుండగా దాని ద్వారా సాయంత్రం వేళ పిల్లలు క్రికెట్ అడుచున్నారని పరిశీలించడమైనది. కావున పార్కు నందు మట్టినింపి, ప్రహరీ గోడ ఎత్తు పెంచి గోడ కట్టి యింకనూ బోరు, లైటింగ్ తదితర సౌకర్యములు ఏర్పాటు చేయవలసియున్నది. కావున యింజనీరింగ్ విభాగము వారు ఆయా చర్యలు చేపట్టిన ఎడల గ్రీనరీ అభివృద్ధి చేయుటకు వీలుపడును మరియు ప్రస్తుతం ఉద్యానవన శాఖలో గల సిబ్బంది నుండి ఒకరిని వాచ్‌మేన్‌గా ఏర్పాటు చేయవచ్చును

కావున పై విధముగా పూర్తి సమాచారముతో తదుపరి చర్యల నిమిత్తం తగు సూచనలు కోరుతూ కౌన్సిలు వారి ముందు వుంచడమైనది. (C.R.No.91/Aug.2014)
(Rc.H1-145004/14)

228/528- శ్రీమతి బట్టిపాటి సంధ్యారాణి, 29వ వార్డు మెంబర్ గారు తమ ప్రతిపాదన యందు లేబరు కాలనీ యందు గల ప్రసూతి హాస్పిటల్‌లో సరైన వసతులు లేక ప్రజలు చాలా యిబ్బందులు పడుచున్నారనియూ కావున ఒక డ్యూటీ డాక్టరును ఏర్పరచి మందులు, వగైరా సమకూర్చి రోగులకు మెరుగైన సేవలు అందించవలసినదిగా ప్రతిపాదించియున్నారు.

అందుపై కౌన్సిలు వారి తీర్మానము నెం.92, తేది: 7-8-2014 నందు పూర్తి సమాచారముతో తదుపరి సమావేశము నందు ఉంచవలసినదిగా తీర్మానించడమైనది. యిందుమూలముగా తెలియచేయునది ఏమనగా 29వ డివిజన్ లేబరు కాలనీ, రామరాజ్య నగర్ నందు ఒక ప్రసూతి హాస్పిటల్ కలదు. సదరు హాస్పిటల్ నందు ఒక మహిళా ప్రసూతి డాక్టరు గారు ఉదయం 8 గం.ల నుండి మధ్యాహ్నం 2 గం. ల వరకు రోగులను పరీక్షించి మందులిచ్చుట జరుగుచున్నది. సదరు డాక్టరు నార్మల్ డెలివరీలు, యితర పరీక్షలు కూడా చేయుదురు. ప్రతి నిత్యము షుమారుగా 40 నుండి 50 మంది రోగులకు పరీక్షలు జరుపబడును. సదరు హాస్పిటల్ నందు తగినంత సిబ్బంది కూడా ఉన్నారు. సదరు సమాచారమును తెలియచేయడమైనది. (C.R.No.92/Aug.2014)

229/529- 29వ డివిజన్ కార్పొరేటరు శ్రీమతి బి. సంధ్యా రాణి గారు, 29వ వార్డు మెంబర్ డివిజన్ నందు గల సితార సెంటర్ నందు కొండ పైభాగమునకు వెళ్ళే ఇళ్ళు కలిగిన వారికి మెట్లు లేక ప్రజలు చాలా ఇబ్బందిపడుచున్నారు. వారికి మెట్లు మరియు సైడు కాల్వలు నిర్మించి స్థానిక ప్రజలకు మెరుగైన సేవలు అందించవలసినదిగాను, మెట్లు రిపేరు కూడా చేయించవలసినదిగా ప్రతిపాదించినారు.

కౌన్సిల్ తీర్మానం నెం.93, తేది. 07-08-14లలో అంచనాలు రూపొందించి తదుపరి సమావేశమునకు సమర్పించవలసినదిగా తీర్మానించారు. ప్రసూతి

29వ డివజన్‌లో సితార సెంటర్ ఎదురుగా వున్న కొండ ప్రాంతములో సన్న సందుకు మెట్లు, సైడుకాల్వలు లెనందు వలన స్థానిక ప్రజలు అసౌకర్యం కలుగుచున్నది. కావున మెట్లు మరియు డ్రైన్లు నిర్మించుటకు రూ.2.00 లక్షలతో అంచనాలు రూపొందించడమైనది. కావున కౌన్సిల్ వారికి సమాచారం మరియు నిర్ణయం కొరకు సమర్పించడమైనది.
(C.R.No.93/Aug.2014)

230/530- విజయవాడ నగరపాలక సంస్థ 24వ డివిజను నందు అండర్‌గ్రౌండు డ్రైనేజీ వ్యవస్థ అస్థవ్యస్థంగా ఉంది. దానిని పరిశీలించి వెంటనే అండర్‌గ్రౌండు వ్యవస్థను పునర్ పరిశీలించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

కౌన్సిల్ వారి తీర్మానము నెం.94, తేది 07.08.14 నందు ఆఫీసు రిమార్కులతో తదుపరి సమావేశము నందుంచవలసినదిగా తీర్మానించడమైనది.

24వ డివిజనులోని కొన్ని వీధులలో మ్యాన్‌హోల్స్ పొంగుచున్నవి. ఈ డివిజను నందు రోడ్లు 4 అడుగులు 5 అడుగులు రోడ్లు కావడం వలన ఎయిర్‌టెక్ పోవడానికి వీలు లేదు మరియు కొన్ని రోడ్ల నందు మ్యాన్‌హోల్స్ దూరము చాలా ఎక్కువగా ఉన్నందున మరియు కొన్ని మ్యాన్‌హోల్స్ వద్ద దూరం ఉన్నచోట ఇంటర్‌మీడియట్ మ్యాన్‌హోల్స్‌ను ఏర్పాటుచేయుటకు అంచనా విలువ రూ.5,00,000 ఖర్చు అగును. ఓవర్‌ఫ్లో ఫిర్యాదు వచ్చిన వెంటనే సిబ్బంది హాజరయి బ్లాకులు, ఓవర్‌ఫ్లోలు అరికడుతున్నాము. కావున తగు సమాచార నిమిత్తము కౌన్సిలు వారి ముందు ఉంచడమైనది. (C.R.No.94/Aug.2014)

231/531- 24వ డివిజన్ నందు గల దోబీఖానా పూర్తిగా ద్వంసమై నిరుపయోగ స్థితిలో ఉన్నది. కావున దోభిఖానాను పరిశీలించి మరమ్మత్తులు చేయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

కౌన్సిల్ వారి తీర్మానము నెం.96, తేది: 07-08-2014న అంచనాలు రూపొందించి తదుపరి సమావేశము నందు ఉంచవలసినదిగా తీర్మానించటమైనది.

24వ డివిజన్ నందు గల దోబీఖానాను పరి శీలించిన పిదప మరమ్మత్తులు చేయుట కొరకు 2.00 లక్షలు అగునని కౌన్సిల్ వారికి తెలియపర్చటమైనది. (C.R.No.96/Aug.2014)

232/532- 35వ డివిజన్ కార్పొరేటరు శ్రీమతి టి. జమలపూర్ణమ్మ గారు, 35వ డివిజన్ ఎక్కువగా కొండ ప్రాంతంపై ఉన్నది. వర్షా కాలంలో అధిక వర్షాలు పడినప్పుడు కొండపై నుండి రాళ్ళు దొర్లి ప్రజల నివాసంపై నడపంవల్ల ప్రాణ నష్టం జరుగుతుంది. కావున దీనికి శాశ్వత పరిష్కారంగా ఆ ప్రాంతంలో రిటర్నింగ్ వాలు నిర్మించవలసినదిగా కోరుచున్నారు.

కౌన్సిల్ తీర్మానం నెం.102, తేది.07.08.14లో పూర్తి సమాచారంతో తదుపరి సమావేశమునకు సమర్పించవలసినదిగా తీర్మానించారు.

35వ డివిజన్ ఎక్కువ ప్రాంతము కొండపైభాగంలో వున్నది. ఈకొండ ఎర్రమట్టి మరియు పెద్ద బండరాళ్ళతో కలసి ఎర్పడి వుండుటవలన మరియు నివాసముల కొరకు కొండను విచ్చలవిడిగా త్రవ్వివదును చేయుటవలన సహజసిద్దముగా ఏర్పడిన కొండ యెక్క సమతుల్యతకు ఆటకంకలుగుచున్నది. పైపేర్కొన్న కారణముల వలన వర్షాకాలంలో బండరాళ్ళు జారుటకు అవకాశము కలుగుచున్నవి. కావున రక్షణగోడలతో నివారణ ఆచరణ సాధ్యము కాదు. కావున కౌన్సిల్ వారికి సమాచారం నిమిత్తం సమర్పించడమైనది.(C.R.No.102/Aug.2014)

233/533- 35వ డివిజన్ కార్పొరేటరు శ్రీమతి టి. జమలపూర్ణమ్మ గారు, వీధి కుళాయిలు కొత్త వాటిని ఏర్పాటు చేయవలసినదిగా కోరుతున్నాను. కొండ చివరి భాగంలో వున్న ప్రజలకు నీరు సరిగా అందటం లేదు. మరియు నీరు అందించే సమయం సరిపోవటం లేదు, ప్రజలకు నీరు అందుబాటులో ఉంచవలసినదిగా కోరుచున్నారు.

కౌన్సిల్ తీర్మానం నెం.108, తేది.07.08.14లో పూర్తిస్థాయి సమాచారంతో తదుపరి సమావేశమునకు సమర్పించవలసినదిగా తీర్మానించారు.

35వ డివిజన్‌లో ప్రసుత్తం 66 వీది కుళాయిలు వున్నవి. కావున కొత్తవి అవసరలేదు. సదరు ప్రతి యింటికి మంచినీటి కుళాయి ఏర్పాటు చేసుకొనుటకు ప్రభుత్వము పేదప్రజలకు రూ.200.00 లకు మంజూరు చేయుట జరుగుచున్నది. కొండప్రాంతములో ఎక్కువ శాతం సొంత యింటి యజమానులు కుళాయిలు ఏర్పాటు చేసుకొనకుండా యింటిని అద్దెకు యిచ్చుట జరుగుచున్నది. వారికి కుళాయిలు ఏర్పాటు చేసుకొనుటకు నోటిసులు యిచ్చుట జరుగుచున్నది. గొల్లపాలెం కొండ ఎగువ ప్రాంతములకు బూస్టర్లు ద్వారా మంచినీటి సరఫరా చేయుట జరుగుచున్నది. బూస్టరు కమాండ్ ఏరియా అంతకు సమయం సర్దుబాటు చేయుట జరిగినది అని కౌన్సిల్ వారికి సమాచారం కొరకు సమర్పించడమైనది. (C.R.No.108/Aug.2014)

234/534- విజయవాడ నగరపాలక సంస్థ 18వ డివిజన్ నందు గల అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లైన్లను పెద్ద పైపులు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను. దీని వలన స్థానిక ప్రజలు యిబ్బందులు పడుచున్నారు. రోడ్లు పై బాగా నీరు పొంగిపారుచున్నవి, కావున త్వరితగతిన పనులు ప్రారంభించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

కౌన్సిల్ వారి తీర్మానము నెం.114, తేది 07.08.14 నందు ఆఫీసు రిమార్కులతో తదుపరి సమావేశము నందుంచవలసినదిగా తీర్మానించడమైనది.

18 వ డివిజను నందు అండర్ గ్రౌండ్ డ్రైనేజి పైపు లైనులు పెద్దవి వేయుటకు ప్రస్తుతమున్న 200 యమ్‌యమ్ డయా (8") సరిపోవును అంతకు మించి పెంచుటకు అవకాశము లేదు. డి.పి స్టేషన్ మోటార్లు రిపేర్లు అయిన తదుపరి ఒకసారి ఎయిర్‌టెక్‌తో బ్లాక్‌లు క్లియర్ చేసిన సరిపోవును. అని కౌన్సిల్ వారికి తెలియపర్చడమైనది. (C.R.No.114/Aug.2014)

235/535- 33వ డివిజన్ కార్పొరేటరు శ్రీ వి. హరనాధ స్వామి గారు, 33వ డివిజను పరిధిలోని నాగేంద్రనగర్‌కు వెళ్లేదారికి సంబంధిత వడ్డెర వీధిలో 8 మెట్లు మరియు సైడు కాలువలు పూర్తిగా దెబ్బ తిన్నవి. మురుగు నీరు పరిసర ప్రాంత జనవాస ఇళ్లల్లోకి చేరి అనేక ఇబ్బందులు మరియు రోగాల బారిన పడుతున్నారు. కావున సదరు నిర్మాణ మరియు మరమ్మత్తులు త్వరితగతిన పునరుద్ధరించుటకు ప్రతిపాదించినారు.

కౌన్సిల్ తీర్మానం నెం.119, తేది. 07.08.14లో అంచనాలు రూపొందించి తదుపరి సమావేశమునకు సమర్పించవలసినదిగా తీర్మానించారు.

33వ డివిజన్‌లోని నాగేంద్రనగర్‌లో వడ్డెరవీదిలో మెట్లు సైడు డ్రైనులు పని రూ.3.50 లక్షలతో అక్టోబరు నెలలో S.F.C నిధుల నుండి పూర్తి కాబడినది. కావున కౌన్సిల్ వారికి సమాచారం కొరకు సమర్పించడమైనది.(C.R.No.119/Aug.2014)

236/536- విజయవాడ నగరపాలక సంస్థ 17వ డివిజన్‌లో ఉన్నటువంటి (గ్రీన్‌ల్యాండ్ వెనుక) ఫకీరుగూడెం వాసులు మంచినీటి కోసం చాలా యిబ్బందులు పడుతున్నారు. ఫకీరుగూడెంలో ప్రజల ఇళ్లకు మంచినీటి కనెక్షన్లు ఇచ్చారు. కానీ నీటి సరఫరా లేదు. కాబట్టి వెంటనే మంచినీటిని ఇచ్చే విధంగా చర్యలు తీసుకొనవలెనని ప్రతిపాదించడమైనది.

కౌన్సిల్ వారి తీర్మానము నెం.127, తేది 07.08.14 నందు ఆఫీసు రిమార్కులతో తదుపరి సమావేశము నందుంచవలసినదిగా తీర్మానించడమైనది.

వై.వి.రావు హాస్పిటల్ రోడ్డు నుండి (గ్రీన్‌ల్యాండ్ వెనుక) ఫకీరుగూడెంకు మంచినీటి కోసం హెచ్.డి.పి.యి పైపులు యస్.డి.యఫ్ నిధులతో టెండర్లు పిలుచుట జరిగినది. కాంట్రాక్టరు పైపులు సరఫరా చేసియున్నారు. ప్రభుత్వము వారు యస్.డి.యఫ్ నిధులతో చేపట్టిన పనులు నిలుపదల చేయమని ఆదేశించియున్నందున పని నిలుపుదల చేయుట జరిగినది. తిరిగి పనులు ప్రారంభించమని ఆదేశించినారు, కాంట్రాక్టరుకు నోటీసు ద్వారా పని ప్రారంభించమని తెలియపరుచుట జరిగినది. కావున తగు సమాచార నిమిత్తము కౌన్సిలు వారి ముందు ఉంచడమైనది. (C.R.No.127/Aug.2014)

237/537- శ్రీమతి చోడిశెట్టి సుజాత, 17 వడివిజన్ కార్పోరేటరు గారు వై.వి. రావు అసుపత్రి చివర బందరు కాలువ ఒడ్డున వున్న పార్కుని అభివృద్ధి చెయ్యవలెనని, వాచ్‌మెన్ లేరనియు క్లీనింగ్ చేయుటలేదనియు మరియు వాకింగ్ చేయుటకు వీలుగా లేదనియు తెలియచేయుచూ పార్కును అభివృద్ధి చేయవలెనని ప్రతిపాదించగా అందుపై కౌన్సిలు వారు తీర్మానము నెం.129, ది.07-08-2014 ప్రకారము ఆఫీసు రిమార్కులతో తదుపరి సమావేశము నందు వుంచవలసినదిగా తీర్మానించియున్నారు.

అందుపై సదరు పార్కులందలి పిచ్చి మొక్కలు తీయించి పార్కును ఊడ్చుటకు సిబ్బందిని నియమించడమైనదని తెలియచేయడమైనది. తదుపరి ఎర్రమట్టి మరియు వాకింగ్ ట్రాక్ నిమిత్తము యింజినీరింగ్ విభాగము వారు తగు చర్యలు తీసుకొనవలసియున్నది

కావున పై విధముగా రిమార్కులను సమర్పించుచూ తదుపరి చర్యల నిమిత్తం తగు సూచనల నిమిత్తం కౌన్సిలు వారి ముందుంచడమైనది (C.R.No.129/Aug.2014)
(Rc.H1-144997/14)

238/538- ది. 6.8.2014న జరిగిన సాధారణ సర్వ సభ్య సమావేశములో గౌరవనీయులైన 8వ డివిజను వార్డు మెంబరు గారైన శ్రీ జాస్తి సాంబశివరావు గారు అంశము నెం.137/137లో నూతనముగా ఎన్నికైనటువంటి కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి బడ్జెట్ నందు భారతదేశములో నూతనముగా 100 స్మార్ట్ సిటీలను ఏర్పాటు చేయుటకు, అభివృద్ధి చేయుటకు నిర్ణయించినట్లు పొందుపరచడం జరిగినది. సదరు100 స్మార్ట్ సిటీలయందు విజయవాడ నగరము ఉండునట్లుగా రాష్ట్రప్రభుత్వం ద్వారా కృషి చేయవలసినదిగా, అందులకు అవసరమైనచర్యలు చేపట్టుటకు తగు ప్రతిపాదన చేయగా సదరు కౌన్సిల్ వారు విధి విధానములను పరిశీలించి తదుపరి కౌన్సిల్ సమావేశము నందుంచవలసినదిగా తీర్మానము చేసియున్నారు.

సదరు కౌన్సిల్ వారు చేసిన తీర్మానము ననుసరించి ఆఫీసు వారు పరిశీలన జరిపిన విధి విధానములతో ఈ క్రింది సమాచారమును కౌన్సిల్ వారి ముందుంచడమైనది.

విజయవాడ నగరమును స్మార్ట్ సిటీగా అభివృద్ధి చేయుటకు ప్రస్తుతమున్న కనీస సౌకర్యములను మరియు సేవలను ఆధునిక సాంకేతిక పద్ధతుల ద్వారా మెరుగైన జీవన విధానము మరియు నగరము స్వయం ప్రతిపత్తితో ఆర్థికాభివృద్ధి సాధించుటకు సంబంధించిన సమస్యలను అధికమించుటకు అవసరమైన చోట్ల రోడ్లు వెడల్పు చేయుట, రోడ్డు ఓవర్ బ్రిడ్జిలను నిర్మించుట (R.O.B.), కాలవగట్లను సుందరీకరించుట ప్రస్తుతమున్న లైట్ల స్థానములో ఎల్.ఇ.డి.లైట్లను అమర్చుట మరియు సోలార్ సిస్టమ్స్ ఏర్పాటు చేయుట ద్వారా విద్యుత్ బిల్లులు తగ్గించుట. ఈ విధముగా అన్ని రంగములలో అభివృద్ధి సాధించుటకు కొరకు అవసరమైన నిధులను కేంద్ర ప్రభుత్వము నుండి రాబట్టుటకు గాను స్మార్ట్ సిటీగా విజయవాడ నగరమును చేర్చు ప్రతిపాదన రాష్ట్ర ప్రభుత్వము వారి ఆమోదమునకు పంపవచ్చును.. (C.R.No.137/Aug.2014) (ఆర్.సి.జి2-154224/2014).

239/539- విజయవాడ నగరపాలక సంస్థ 8వ డివిజన్‌లోని మునిసిపల్ కాలని యందు నిర్మించినటువంటి వాటర్ ట్యాంక్ ప్రారంభించినప్పటికి యిప్పటి వరకు ఉపయోగంలోనికి తీసుకురాలేదు. సదరు వాటరు ట్యాక్‌కు మోటార్లు గాని ఇన్‌లెట్ అవుట్‌లెట్ కనెక్షన్లు గాని ఇవ్వలేదు. ఈ వాటక్ ట్యాంక్‌ను ఉపయోగములోనికి తీసుకు వస్తే కొన్ని ప్రాంతాలకు సక్రమమైన మంచినీటి సరఫరా చేయగలుగుతాము. కనుక వెంటనే వాటరు ట్యాంకు పనిచేయుటకు అవసరమయిన పనులు యుద్ధప్రాతిపదిక మీద చేసి వినియోగములోనికి తీసుకు వచ్చి గాయత్రినగర్ ప్రాంతానికి కూడా సదరు వాటరు ట్యాంకు నుండి మంచినీటి సరఫరా అందించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

కౌన్సిల్ వారి తీర్మానము నెం.138, తేది 07.08.14 నందు ఆఫీసు రిమార్కులతో తదుపరి సమావేశము నందుంచవలసినదిగా తీర్మానించడమైనది.

గుప్తా కళ్యాణమండపము రిజర్వాయరుకు ఇన్‌లెట్, అవుట్‌లెట్ కనెక్షన్ల పని పూర్తి అయినది. ఈ రిజర్వాయరునకు హెడ్ వాటర్ వర్క్సు నుండి 16 యమ్.జి.డి నుండి బందరు రోడ్‌లో పంపింగ్ మెయిన్ ద్వారా మంచినీటి సరఫరా జరుగుచున్నది. గాయత్రినగర్ బ్యాంక్ కాలని-1 మరియు 2, సిద్దార్థ నగర్, రామాచంద్ర నగర్‌లలో జైన్ ఇరిగేషన్ వారు హెచ్.డి.పి.యి పైపులైనులు వేసియున్నారు. ఈ లైనులలోనికి నీరు విడుదల చేయగా కొన్నిచోట్ల లీకులు వచ్చుచున్నవి. అందువలన ఆ లీకులను అరికట్టి పైన తెలిపిన కాలని వాసులకు వాటరు ట్యాంకు నుండి మంచినీటి సరఫరా జరుపబడును. కావున తగు సమాచార నిమిత్తము కౌన్సిలు వారి ముందు ఉంచడమైనది.(C.R.No.138/Aug.2014)

240/540- శ్రీ జాస్తి సాంబశివరావు, 8వ డివిజను కార్పోరేటరు గారు ది.28-08-2014లో నేషనల్ హైవే నుండి ఆటోనగరుకు వెళ్లు గురునానక్ రోడ్డు ప్రారంభములో చాలా ఇరుకుగా ఉన్నది మరియు రోడ్డు పూర్తిగా ధ్వంసము అయియున్నది. రాకపోకలకు చాలా ఇబ్బందిగా ఉన్నది. కావున గురునానక్ రోడ్డు వెడల్పుచేసి పున: నిర్మించవలసినదిగా ప్రతిపాదించియున్నారు.

సదరు ప్రతిపాదనను పురస్కరించుకొని కౌన్సిలు వారి తీర్మానము నెంబరు: 139/2014, తేది: 07-08-2014 న గల తీర్మానములో పూర్తి స్థాయి సమాచారముతో ఆఫీసు రిమార్కులు కోరుచూ తదుపరి సమావేశము నందు ఉంచవలసినదిగా తీర్మానించడమైనది.

అందుపై ప్రస్తుతము అమలులో ఉన్న ఆమోదిత జోనల్ డెవలప్‌మెంటు ప్లాను ప్రకారము ప్రతిపాదిత రోడ్డు ఎన్.హెచ్-5 నుండి ఆటోనగర్ వరకు 80'-00" రోడ్డుగా జి.వో.యం.యస్.674, తేది: 29-12-2006 నందు ఆమోదించబడినది. ప్రస్తుతము సదరు రోడ్డు ఎన్.హెచ్-5 జంక్షన్ వద్ద దక్షిణము వైపున గల 7 స్థలములు 80'-00"లుగా వెడల్పు చేయుటకు షుమారు 25'-00" మేరకు భూసేకరణ చేయవలసియున్నది. ప్రస్తుతము ఎన్.హెచ్-5 కూడలి వద్ద 55'-00" వెడల్పు మాత్రమే ఉన్నది. దక్షిణము వైపు ఉన్న స్థల యజమానికి రోడ్డు వెడల్పు నిమిత్తము స్థలము కొరకు సంప్రదింపులు జరుపగా ఆ స్థలమునకు సంబంధించి, నగరపాలక సంస్థకు ప్లాను దాఖలు చేస్తున్నాని, రిలాక్సేషన్‌ను పొంది, రోడ్డు వెడల్పునకు కావలసిన స్థలము ఇచ్చుటకు అంగీకరించుచున్నారని, మిగిలిన స్థల యజమానులు నుండి భూసేకరణ ద్వారా స్థలము పొంది రోడ్డు వెడల్పు చేయగలమని తగు ఆమోదము కొరకు కౌన్సిలు వారి ముందుంచడమైనది.

ఇదే విషయము కౌన్సిలు వారికి సమాచారము నిమిత్తము తెలుపుచూ ఉంచిన ఆఫీసు సూచనను చదవడమైనది. (C.R.No.139/Aug.2014)
(ఆర్.సి.జి2-141525/2014)

241/541- విజయవాడ నగరపాలక సంస్థ స్థానిక 50 వ డివిజను నందు పంపింగ్ స్టేషన్ నందు 3 మోటార్లు కలవు. వాటిలో ఒకటి మాత్రమే పనిచేస్తున్నది. మిగిలిన రెండు మోటార్లు పని చేయడము లేదు. దాని వలన అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు పొంగి రోడ్లపైకి వస్తున్నాయి. దాని వలన ప్రజలు చాలా ఇబ్బంది పడుచున్నారు. కావున పంపింగ్ స్టేషన్ నందు ఉన్న మోటార్లు కెపాసిటీని పెంచవలసినదిగాను, ఇప్పుడు ప్రస్తుతము 10 HP పవర్ గల మెటారు ఉన్నది. అ ప్రదేశములో 15 HP గాని 20 HP మోటార్స్ బిగించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

కౌన్సిల్ వారి తీర్మానము నెం.142, తేది 07.08.14 నందు ఆఫీసు రిమార్కుల కొరకు తీర్మానంచియున్నారు.

స్థానిక 50 వ డివిజను నందు డ్రైనేజి పంపింగ్ స్టేషన్ నందు 13వ ఆర్థిక కమీషన్ నందు రూ.50.00 లక్షలతో 6 మోటార్లు బిగించుటకు టెండర్లు అయి శ్రీ సి.హెచ్. రమణ, కాంట్రాక్టర్ కు వర్కు ఆర్డరు ఇచ్చినారు కావున త్వరలో పని పూర్తి చేయబడును, కావున కౌన్సిల్ వారికి సమాచార నిమిత్తము కౌన్సిల్ వారి ముందు ఉంచడమైనది. (C.R.No.142/Aug.2014)

242/542- విజయవాడ నగరపాలక సంస్థ 3వ డివిజను గుణదల దగ్గర మైత్రి నగర్ వాటర్ ట్యాంక్ నుండి వచ్చే త్రాగు నీరు అపరిశుభ్రంగా ఉండటం వల్ల ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు. ఈ విషయమై విచారించగా వాటర్ ట్యాంక్ మరమ్మత్తులు చేయవలసిన అవసరమున్నదని కావున సదరు వాటర్ ట్యాంకునకు అవసరమైన మరమ్మత్తుల పనులు తక్షణమే చేసి ప్రజలకు రక్షిత మంచినీటిని సరఫరా చేయునట్లు ప్రతిపాదించడమైనది.

కౌన్సిల్ వారి తీర్మానము నెం148, తేది 07.08.14 నందు ఆఫీసు రిమార్కులతో తదుపరి సమావేశము నందుంచవలసినదిగా తీర్మానించడమైనది.

3వ డివిజను గుణదల దగ్గర మైత్రి నగర్ వాటర్ ట్యాంక్ నందు క్రింద ఫ్లోరింగ్ కంటె డెలివరి పైపులు, స్కవర్ పైపులు ట్యాంక్ క్లీనింగ్ చేయగా మురికి నీరు బయటకు పోవుటకు పెట్టిన పైపులు పైకి యున్నవి. ట్యాంక్ ప్రతి 15 రోజులకు క్లీనింగ్ చేసి ఆ నీటిని బయటకు తీసివేయుట జరుగుచున్నది. ట్యాంక్ అడుగు భాగము రిపేరు చేసి ఫ్లోరింగ్ ఎత్తు పెంచుటకు రూ.6,00,000 ఖర్చు అగును. కావున కౌన్సిలు వారి నిర్ణయము కొరకు కౌన్సిలు వారి ముందు ఉంచడమైనది. (C.R.No.148/Aug.2014)

243/543- విజయవాడ నగరపాలక సంస్థ 49వ డివిజను పాత రాజరాజేశ్వరిపేటలో కీ.శే.చంద్ర రాజేశ్వరరావు స్మారక నగరపాలక సంస్థ కమ్యూనిటీ హాలును రూ.12 లక్షలతో ఎమ్.ఎల్.ఏ. నాజర్‌వలి గారి ACDP నిధులు మరియు విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ నిధులతో నిర్మించి ది.05-10-2010న ప్రారంభోత్సవము జరిగియున్నది. కాని వంటశాలను నిర్మించలేదు. వంటశాలను నిర్మించితే పాత రాజరాజేశ్వరిపేట, కంసాలిపేట ప్రజలు శుభకార్యములు చేసుకొనుటకు యితర ప్రాంతములకు వెళ్లకుండా కమ్యూనిటీ హాలు అందుబాటులో ఉంటుంది. మరియు కార్పోరేషన్‌కు ఆదాయము కూడా వస్తుంది. కావున వంటశాలను నిర్మాణము చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

కౌన్సిల్ వారి తీర్మానము నెం.152, తేది 07.08.14 నందు ఆఫీసు రిమార్కుల కొరకు తీర్మానంచియున్నారు.

49వ డివిజన్ నందు గల ఉర్దూ పాఠశాల పైన కట్టిన కమ్యూనిటి హాలునకు వంటశాల లేదు. కావున వంటశాల నిర్మాణం కొరకు అంచనాలు రూ.2.59 లక్షలు ఖర్చు అగును అని కౌన్సిల్ వారికి సమాచార నిమిత్తము కౌన్సిల్ వారి ముందు ఉంచడమైనది. (C.R.No.152/Aug.2014)

244/544- విజయవాడ నగరపాలక సంస్థ 51వ డివిజన్‌లో ఆయోధ్య నగర్ మధ్యకట్ట పున:నిర్మాణానికి సంబంధించిన పనులు త్వరగా మొదలు పెట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది.

కౌన్సిల్ వారి తీర్మానము నెం.154, తేది 07.08.14 నందు ఆఫీసు రిమార్కులతో తదుపరి సమావేశము నందు ఉంచవలసినదిగా తీర్మానంచియున్నారు. ఆయోధ్య నగర్ మధ్యకట్ట పున:నిర్మాణానికి సంబంధించిన పనులు ఇరిగేషన్ డిపార్టుమెంటు వారి పరిధిలోనివి. ఇరిగేషన్ డిపార్టుమెంటు వారిని సంప్రదించగా కోర్టు కేసు వలన సదరు పనిని ప్రారంబించలేదని తెలియచేసియున్నారు. సదరు విషయము కౌన్సిల్ పరిశీలన కొరకు, కౌన్సిల్ వారి ముందుంచడమైనది. (C.R.No.154/Aug.2014)

245/545- విజయవాడ నగరపాలక సంస్థ 7 వ డివిజను పటమట వారి వీధిలో పాత అండర్ గ్రౌండ్ డ్రైనేజి తీసి క్రొత్త లైను వేయవలసినదిగా ప్రతిపాదన చేయడం జరిగినది. అందువల్ల ఈ సమస్య పరిష్కార నిమిత్తం 7వ డివిజనులో క్రొత్త డ్రైనేజి లైను వేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

కౌన్సిల్ వారి తీర్మానము నెం.160, తేది 07.08.14 నందు ఆఫీసు రిమార్కులతో తదుపరి సమావేశము నందుంచవలసినదిగా తీర్మానించడమైనది.

7వ డివిజను పటమట వారి వీధిలో పాత అండర్‌గ్రౌండ్ డ్రైనేజి పైపు లైను తీసి క్రొత్తవి వేయుటకు రోడ్ నందు ఉన్న మ్యాన్‌హోల్స్ రిపేరు చేయుటకు అనువుగా లేనందున 70 మీటర్లు పొడవు, 3 నెం. మ్యాన్‌హోల్స్ క్రొత్తవి నిర్మించుటకు రూ .1,30,000/- లు ఖర్చు అగును. కావున కౌన్సిలు వారి నిర్ణయము కొరకు కౌన్సిలు వారి ముందు ఉంచడమైనది.(C.R.No.160/Aug.2014)

246/546- విజయవాడ నగరపాలక సంస్థ 43వ డివిజన్ కార్పోరేటర్ వారు "43వ డివిజన్‌లో పొట్టి శ్రీరాములు పార్కునందు కమ్యూనిటిహాలు నిర్మాణం ఆగినది. అంతకు ముందు పాత బిల్డింగ్‌లో ఉన్న మున్సిఫల్ ఆఫీసులు, ఇంజినీరింగ్ విభాగము, మున్సిఫల్ హెల్త్ హాస్పటల్‌ను కమ్యూనిటిహాలు కాకుండా ఈ ఆఫీసులను టి.వి.ఆర్. స్కూలునందు కాక మరల అచ్చటకే మార్చులని దానిలోనే ఈ సేవా కేంద్రము కూడా ఏర్పాటు చేయాలని ప్రతిపాదించియున్నారు.

కౌన్సిల్ వారి తీర్మానము నెం.162, తేది 07.08.14 నందు ఆఫీసు రిమార్కులతో తదుపరి సమావేశము నందు ఉంచవలసినదిగా తీర్మానంచియున్నారు. పొట్టి శ్రీరాములు పార్కునందు గల కమ్యూనిటి హాలు నిర్మాణము పూర్తి అయిన పిదప టి.వి.ఆర్. మున్సిఫల్ స్కూలు నందు వివిధ విభాగాల ఆఫీసులను తిరిగి కమ్యూనిటి హాలునకు మార్చబడును. మరియు కార్పోరేటర్ గారు పొట్టి శ్రీరాములు పార్కునందు గల కమ్యూనిటిహాలునందు ఈ సేవ కేంద్రము ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించియున్నారు. కాని దగ్గరలోని సత్యనారాయణపురం నందు ఈ సేవ కేంద్రము ఉన్నది, కాబట్టి మరియొక ఈ సేవ కేంద్రము అవసరము లేదని భావించడమైనది. సదరు విషయము కౌన్సిల్ పరిశీలన కొరకు, కౌన్సిల్ వారి ముందుంచడమైనది. (C.R.No.162/Aug.2014)

247/547- విజయవాడ నగరపాలక సంస్థ 43వ డివిజన్ కార్పోరేటర్ వారు 43వ డివిజన్ సాంబమూర్తి రోడ్డులో దుర్గాపురం బిల్డర్స్ అసోసియేషన్ హాలు ఎదురుగా దోభీఖానా నిర్మాంచాలని ప్రతిపాదించియున్నారు.

కౌన్సిల్ వారి తీర్మానము నెం.163, తేది 07.08.14 నందు ఆఫీసు రిమార్కులతో తదుపరి సమావేశము నందు ఉంచవలసినదిగా తీర్మానంచియున్నారు. కార్పోరేటర్ గారు ప్రతిపాదించిన స్థలము ఇరిగేషన్ డిపార్టుమెంటు వారికి చెందినది. కావున సదరు ప్రదేశములో దోభీఖానా నిర్మించుటకు ఇరిగేషన్ డిపార్టుమెంటు వారి అనుమతి అవసరమైయున్నది. మరియు సదరు ప్రదేశములో దోభీఖానా యుండియున్నది. సదరు దోభీఖానాను పూర్తి స్థాయిలో వినియోగించుకొన్నచో మరియొక దోభీఖానా అవసరము లేదు. (C.R.No.163/Aug.2014)

248/548- 31వ డివిజన్ కార్పొరేటరు శ్రీమతి నాగోతి నాగమణి గారు, 31వ డివిజన్ లో కలరా హాస్పిటల్ ఎదురు సందులో పుచ్చల పల్లి లాలా సుందరయ్యా స్కూల్ రోడ్డు కంటే స్కూలు పల్లముగా ఉండుటవలన వర్షపు నీరు నిలిచి పోవుచున్నది. స్కూల్ నందు రేకుల షెడ్డు ఉన్నది. ఆ రేకుల షెడ్డు వర్షము వస్తే నీరు కారిపోవుచున్నది. దీని వల్ల స్కూలు పిల్లలుకు బాగా ఇబ్బందిగా ఉన్నది. కావున స్కూల్ గ్రౌండ్ లెవెల్ ను ఎత్తు పెంచి మరియు రేకుల షెడ్డుకు తొలగించి శ్లాబుతో గదులు నిర్మించవలసినదిగా ప్రతిపాదించినారు.

కౌన్సిల్ తీర్మానం నెం.166, తేది.07.08.14లో అంచనాలు రూపొందించి తదుపరి సమావేశమునకు సమర్పించవలసినదిగా తీర్మానించారు.

పుచ్చలపల్లి లీలా సుందరయ్య మున్సిపల్ ఎలిమెంటరీ స్కూల్ గ్రౌండును మెరక చేయు నిమిత్తం రూ. 0.95 లక్షలతో మున్సిపల్ సాధరణ నిధుల నుండి చేపట్టుటకు కమీషనరు గారు ఆమోదించుట జరిగినది మరియు టెండర్లు పిలుచుట జరిగినది. కావున కౌన్సిల్ వారికి సమాచారం కొరకు సమర్పించడమైనది.(C.R.No.166/Aug.2014)

249/549- శ్రీ ఆత్కూరి రవికుమార్, 45వ డివిజను కార్పోరేటరు గారు మధురానగర్, ఏలూరు కాలవగట్టు మీద పెండింగులో ఉన్న ఇళ్లను పూర్తిగా తొలగించి, ఏలూరు కాలవ గట్టు వి.వి.నరసరాజును నిర్మాణము చేయగలరని ప్రతిపాదన కౌన్సిలు యందు కౌన్సిలు తీర్మానము నెంబరు: 173, తేది: 07-08-2014 నందు తగు చర్యలు చేపట్టవలసినదిగా ప్రతిపాదన ఆమోదించడమైనది.

అందుపై సదరు స్థలమును పరిశీలించగా, సదరు రోడ్డు మాస్టరు ప్లాను ప్రకారము 80'-0" వెడల్పు రోడ్డుగా యున్నది. సదరు రోడ్డు వైడెనింగ్‌నకు మార్కింగు చేసి, ఆక్రమణలను గుర్తించి, జాబితాను హౌసింగు సెక్షను వారికి అప్పగించడమైనది. వారిని ఖాళీ చేయు విషయమును హౌసింగు సెక్షను వారు నిర్ణయము చేసిన పిదప సదరు రోడ్డును ఇంజనీరింగు సెక్షను వారు వి.వి.నరసరాజు రోడ్డు నిర్మాణము చేయవలసియున్నది.

ఇదే విషయము కౌన్సిలు వారికి సమాచారము నిమిత్తము తెలుపుచూ ఉంచిన ఆఫీసు సూచనను చదవడమైనది. (C.R.No.173/Aug.2014)
(ఆర్.సి.జి1-140630/2014)

250/550- విజయవాడ నగరపాలక సంస్థ 45వ డివిజన్ కార్పోరేటర్ వారు "మధురానగర్ పప్పులమిల్లు దగ్గర శివాలయం ప్రక్కన రైవస్ కాల్వ దగ్గర కర్మల భవనము వెంటనే ఏర్పాటు చేయగలరని ప్రతిపాదించియున్నారు.

కౌన్సిల్ వారి తీర్మానము నెం.178, తేది 07.08.14 నందు ఆఫీసు రిమార్కులతో తదుపరి సమావేశము నందు ఉంచవలసినదిగా తీర్మానంచియున్నారు. రైవస్ కాల్వ దగ్గర కర్మల భవనము ఏర్పాటు చేయుటకు ప్రతిపాదించిన స్థలము ఇరిగేషన్ డిపార్టుమెంటు వారికి చెందినది. కర్మల భవనం నిర్మాణమునకు అనుమతి కొరకు ఇరిగేషన్ డిపార్ట్మెంటు వారిని సంప్రదించగా, కాలువలను ఆధునీకీకరణ పనులనకు చేపట్టుచున్నాము అని సదరు ఆధునీకీకరణ పనులు పూర్తి అయిన పిదప, స్థలము కేటాయించు విషయము పరిశీలించగలము అని తెలియపరచియున్నారు. సదరు విషయము కౌన్సిల్ పరిశీలన కొరకు, కౌన్సిల్ వారి ముందుంచడమైనది. (C.R.No.178/Aug.2014)

251/551- 28వ డివిజన్ కార్పొరేటరు శ్రీ వై. రామయ్య గారు, 28వ డివిజన్ పరిధిలో ప్రజల అవసరముల కొరకు ఏర్పాటు చేసినటువంటి కమ్యూనిటీ హాలును పోలీసు స్టేషన్‌కు అప్పగించినందున, ప్రజల అవసరార్థము తక్షణమే ఒక కమ్యూనిటీ హాలు నిర్మాణము చేయాలని ప్రతిపాదించినారు.

కౌన్సిల్ తీర్మానం నెం.182, తేది.07-08-14లలో ఆఫీసువారి రిమార్కులు కోరుట జరిగినది.

28వ డివజన్‌లో హెచ్.బి. కాలనీ హెచ్.ఐ.జి ప్రాంతములో యస్.డి.యఫ్ నిధులలో నూతనంగా ఫిబ్రవరి 2014లో కమ్యూనిటి హల్ నిర్మించుట జరిగినది. కావున కౌన్సిల్ వారికి సమాచారం నిమిత్తం సమర్పించడమైనది.(C.R.No.182/Aug.2014)

252/552- 28వ డివిజన్ కార్పొరేటరు శ్రీ వై. రామయ్య గారు, 28వ డివిజన్ పరిధిలో చాలా వరకు అండర్ గ్రౌండు కనెక్షన్స్ ఇవ్వకుండా, పన్ను నోటీసులలో డ్రైనేజీ ట్యాక్స్‌ను వసూలు చేయుచున్నారు. కావున తక్షణమే అండర్ గ్రౌండు డ్రైనేజి కనెక్షన్స్ పూర్తి చేసి, ఇంత వరకు కనెక్షన్స్ ఇవ్వకుండా వసూలు చేసిన ట్యాక్స్‌లను రద్దుపరచవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

కౌన్సిల్ తీర్మానం నెం.183, తేది. 07-08-14లలో పూర్తి సమాచారంతో తదుపరి సమావేశమునకు సమర్పించవలసినదిగా తీర్మానించారు.

సర్కిల్-1 పరిధిలో యు.జి.డి నెట్‌వర్కు పనులు దాదాపుగా పూర్తికావచ్చినవి. కాని జక్కంపూడిలో యస్.టి.పి నిర్మాణం పూర్తి కానందున యు.జి.డి కనెక్షన్స్ యివ్వలేదు, మరియు ఎవ్వరి నుండి కూడా డ్రైనేజి చార్జీలు వసూలుచేయటలేదు. కాని సర్కిల్-1 పరిధిలో హౌసింగ్ బోర్డు మరియు లేబరు కాలనీలో గత 20 సంవత్సరములు నుండి వారికి యు.జి.డి సదుపాయం కలిగివున్నవి. ఈరెండు ప్రాంతాలలో మాత్రమే యు.జి.డి నిర్వహణకు సాలీనా రూ.12.00 లక్షలు ఖర్చు చేయుచున్నందున, కమీషనర్ గారి ఉత్తర్వుల ప్రకారం యు.జి.డి చార్జీలు 2013 నుండి వసూలు చేయుట జరుగుచున్నది. కావున కౌన్సిల్ వారికి సమాచారం నిమిత్తం సమర్పించడమైనది.
(C.R.No.183/Aug.2014)

253/553- శ్రీ యేదుపాటి రామయ్య, 28 వడివిజన్ కార్పోరేటరు గారు వారి వార్డు పరిధిలో పార్కుల నిమిత్తము వదలబడిన స్థలాలు చాలా వరకు ప్రహరీ గోడలు లేక అన్యాక్రాంతము అవుతున్నందున మరియు సంఘ వ్యతిరేక చర్యలకు కూడా నిలయాలుగా వున్నందున ఆయా పార్కు స్థలములకు ప్రహరీగోడ నిర్మాణము, పచ్చదనము వాకింగ్ ట్రాక్ మరియు వాటి సంరక్షణ కొరకు కమిటీలను ఏర్పాటుచేసి నగరపాలక సంస్థ జీతములతో వాచ్‌మెన్‌లను ఎర్పాటుచేసి నగర పాలకసంస్థ జీతములతో వాచ్‌మెన్‌లను ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించగా అందుపై కౌన్సిలు వారు తీర్మానము నెం.187, ది.07-08-2014 ప్రకారము పార్కు స్థలములు అన్యాక్రాంతము కాకుండా తగుచర్యలు చేపట్టవలసినదిగాను, ప్రహరీ గోడ నిర్మాణము చేపట్టుటకు పార్కు వాచ్‌మెన్‌ను నియమించుటకు పూర్తి సమాచారముతో తదుపరి సమావేశము నందు వుంచవలసినదిగా తీర్మానించియున్నారు.

అందుపై ఆయా పార్కులను పరిశీలన చేసి, సదరు పార్కు స్థలములకు ప్రహరీగోడలు లేనందున అన్యాక్రాంతము కాకుండా తగు చర్యలు తీసుకొనవలసినదిగా సిటీప్లానర్ గారిని కోరవచ్చును తదుపరి పార్కు లందు మట్టినింపి మెరకచేసి, ప్రహరీ గోడలు కట్టి యింకనూ బోరు, లైటింగ్ తదితర సౌకర్యములు ఏర్పాటు చేయవలసియున్నదని పేర్కొనినారు. కావున యింజనీరింగ్ విభాగము వారు ఆయా చర్యలు చేపట్టిన ఎడల గ్రీనరీ అభివృద్ధి చేయుటకు వీలుపడును మరియు ప్రస్తుతం ఉద్యానవనశాఖలో గల సిబ్బంది నుండి ఒకరిని వాచ్‌మేన్‌గా ఏర్పాటు చేయవచ్చును ఆయా పార్కులు పూర్తి రూపము సంతరించుకొన్న పిదప పార్కు కమిటీలను ఏర్పాటు చేయవచ్చును. లేదా స్థానికులు కమిటీగా ఎర్పడి ఆయా పార్కుల అభివృద్ధి నిమిత్తము అవసరమైన విరాళములు యిచ్చుటకు ముందుకు వచ్చిన ఎడల ఆయా కమిటీల వారికి పార్కుల నిర్వహణా బాధ్యతను కౌన్సిలు వారి ఆమోదముతో నిబంధనలకు లోబడి యివ్వవచ్చును.

కావున పై విధముగా పూర్తి సమాచారముతో తదుపరి చర్యల నిమిత్తం తగు సూచనలు కోరుతూ కౌన్సిలు వారి ముందు వుంచడమైనది (C.R.No.187/Aug.2014)
(Rc.H1-145005/14)

254/554- 34వ డివిజన్ కార్పొరేటరు శ్రీమతి యస్. సరిత గారు, 34వ డివిజన్‌లోని మంచి నీటి పైపు లైనుల రంధ్రాలు పడి మరియు పైపు లైనులు తుప్పు పట్టి దెబ్బతిని వున్నవి వీటి వలన ఎక్కువ మొత్తంగా మంచినీరు వృధా అవుతుంది. దీనివలన కోండ్లపై భాగం నివసించు ప్రజలకు మంచినీరు అందటం లేదు. అలాగే పైపులైనుల కొంతమేరకు వేయవలసిన అవసరము ఉన్నది. తక్షణమే ఈ పనులను ప్రారంభించవలసిందిగా ప్రతిపాదించినారు.

కౌన్సిల్ తీర్మానం నెం.191, తేది.07.08.14లో మంచినీరు వృధాను అరికట్టులకు క్రొత్త పైపులైనుతో అంచనాలు రూపొందించవలసినదిగా తీర్మానించారు.

34వ డివిజన్‌లోని కొండపైభాగంన మంచినీటి పైపులైనులు తుప్పుపట్టి, దెబ్బతిని మంచినీరు వృదాగా పోవుచున్నది. కావున కొత్తపైపులైన్లు వేయటకు అంచనాలు రూ.1.99 లక్షలతో అంచనాలు రూపొందించడమైనది. కావున కౌన్సిల్ వారికి సమాచారం మరియు నిర్ణయం కొరకు సమర్పించడమైనది. (C.R.No.191/Aug.2014)

255/555- 27వ డివిజన్ కార్పొరేటరు శ్రీ షేక్ హబిబుల్లా గారు, 27వ డివిజన్ పరిధిలో గల లారీ స్టాండ్ నందు గతంలో ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయలని కోరారు. కాని ఇంత వరకు నిర్మాణం జరుగలేదు. లారీ స్టాండ్‌లో గల స్థలంలో వెంటనే ప్రజా వైద్యశాల నిర్మించాలని ప్రతిపాదించారు.

కౌన్సిల్ తీర్మానం నెం.195, తేది. 07-08-14లలో ఆఫీసు రిమార్కులు కోరుతూ తదుపరి సమావేశమునకు సమర్పించవలసినదిగా తీర్మానించారు.

27వ డివిజన్‌లో లారిస్టాండ్, నగరంలో పార్కింగ్ సమస్య దృష్ట్యు ఏర్పాటు చేయుట జరిగినది. లారి పార్కింగ్ ప్రదేశంలో ఆరోగ్యకేంద్రం నిర్మాణం అనువైన ప్రదేశం కాదు. కావున కౌన్సిల్ వారికి సమాచారం నిమిత్తం సమర్పించడమైనది. (C.R.No.195/Aug.2014)

256/556- శ్రీమతి దేవినేని అపర్ణ, 2వ డివిజను కార్పోరేటరు గారు స్థానిక గురునానక్ కాలనీ మెయిన్ రోడ్డును ఎన్.హెచ్-5 నుండి ఆటోనగర్ వరకు 100'-00" రోడ్డుగా విస్తరణ చేయవలసినదిగా ప్రతిపాదించియున్నారు.

సదరు ప్రతిపాదనను పురస్కరించుకొని కౌన్సిలు వారి తీర్మానము నెంబరు: 196/2014, తేది: 07-08-2014న గల తీర్మానములో పూర్తి స్థాయి సమాచారముతో ఆఫీసు రిమార్కులు కోరుచూ తదుపరి సమావేశము నందు ఉంచవలసినదిగా తీర్మానించడమైనది.

అందుపై ప్రస్తుతము అమలులో ఉన్న ఆమోదిత జోనల్ డెవలప్‌మెంటు ప్లాను ప్రకారము ప్రతిపాదిత రోడ్డు ఎన్.హెచ్-5 నుండి ఆటోనగర్ వరకు 80'-00" రోడ్డుగా జి.వో.యం.యస్.674, తేది: 29-12-2006 నందు ఆమోదించబడి ప్రస్తుతము 80'-00" రోడ్డుగా అమలు చేయుట జరుగుచున్నది. సదరు 80'-00" జోనల్ డెవలప్‌మెంటు ప్లాను రోడ్డు ననుసరించి, రోడ్డుకు ఇరువైపుల నిర్మించుచున్న భవనములకు సెట్ బ్యాక్స్ నిర్దేశిస్తూ అనుమతి మంజూరు చేయుట జరుగుచున్నది.

మరియు సదరు రోడ్డు ఎన్.హెచ్-5 జంక్షన్ వద్ద దక్షిణము వైపున గల 7 స్థలములు 80'-00" లుగా వెడల్పు చేయుటకు షుమారు 25'-00" మేరకు భూసేకరణ చేయవలసియున్నది. ప్రస్తుతము సదరు ఎన్.హెచ్-5 కూడలి వద్ద 55'-00" వెడల్పు మాత్రమే ఉన్నది.

కావున కార్పోరేటరు గారి విజ్ఞప్తి మేరకు సదరు రోడ్డును ఎన్.హెచ్-5 నుండి ఆటోనగర్ వరకు ప్రస్తుతము ఉన్న 80'-00" రోడ్డును 100'-00" రోడ్డుగా జోనల్ డెవలప్‌మెంటు ప్లాను నందు మార్పు చేయుటకుగాను గవర్నమెంటు వారి అనుమతి పొందవలసి యున్నందున సదరు ప్రతిపాదన వి.జి.టి.యం.ఉడా వారికి పంపుటకుగాను తగు ఆమోదము కొరకు కౌన్సిలు వారి ముందుంచడమైనది.

ఇదే విషయము కౌన్సిలు వారికి సమాచారము నిమిత్తము తెలుపుచూ ఉంచిన ఆఫీసు సూచనను చదవడమైనది. (C.R.No.196/Aug.2014)
(ఆర్.సి.జి2-141526/2014)

257/557- 25వ డివిజన్ కార్పొరేటరు శ్రీ యు. వేంకటేశ్వర రావు గారు, 25వ డివిజన్ లోని హైడ్ వాటర్ వర్క్సు ఎదురుగా దుర్గ గుడి దగ్గర నుంచి గంగానమ్మ గుడి దగ్గర వరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజి పనులు సగంలో వదిలివేసినారు. వాటిని వెంటనే పూర్తి చేయవలసినదిగా ప్రతిపాదించినారు.

కౌన్సిల్ తీర్మానం నెం.200, తేది.07-08-14లలో అంచనాలు రూపొందించి తదుపరి సమావేశమునకు సమర్పించవలసినదిగా తీర్మానించారు.

25వ డివిజన్‌లో దుర్గ గుడి నుండి గంగానమ్మ గుడి వరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజి పైపులైన్లు వేయుట జరిగినది కాని రోడ్డు రిస్టోరేషను పని పూర్తి కాలేదు. రోడ్డు రిస్టోరేషను పనిని JNNURM నిధుల నుండి చేయుటకు కాంట్రాక్టర్ వహీద్ అండ్ కంపెనీ వారికి అప్పగించుట జరిగినది. కాని వారు 25వ డివిజన్‌లో 80% పూర్తిచేసి మిగిలిన పనిని పూర్తిచేయకుండా నిలిపివేయుట జరిగినది. వారికి పని పూర్తి చేయుటకు నోటీసులు యిచ్చుట జరిగినది, కాని పూర్తి చేయనందున ఫైనల్ నోటిసు జారిచేసి, పనిని రద్దు పరిచి కొత్తగా మిగిలిన పనిని చేయుటకు చర్యలు తీసుకొనబడుచున్నవి. కావున కౌన్సిల్ వారికి సమాచారం నిమిత్తం సమర్పించడమైనది.
(C.R.No.200/Aug.2014)

258/558- 27వ డివిజన్ కార్పొరేటరు శ్రీ షేక్ హబిబుల్లా గారు, 27వ డివిజన్ నందు భోబులి శ్రీరాములు కమిటీ హాల్ మరమత్తులు, పాఠశాల మరుగుదోడ్లు మంచినీటి కుళాయిలు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించినారు.

కౌన్సిల్ తీర్మానం నెం.201, తేది. 07-08-14లలో ప్రతిపాదన ఆమోదించడమైనది.

27వ డివజన్‌లోని బొబ్బిలి శ్రీరాములు కమ్యూనిటీహల్ మరియు స్కూలు మరుగుదోడ్లు పాడైపోయినందున మరమత్తులు మరియు నీటి సరఫరా ఏర్పాటు చేయవలసివున్నది. సదరు మరమత్తులు చేయుటకుగాను రూ. 3.00 లక్షలతో అంచనాలు రూపొందించడమైనది. కావున కౌన్సిల్ వారికి సమాచారం మరియు నిర్ణయం కొరకు సమర్పించడమైనది.
(C.R.No.201/Aug.2014)

259/559- విజయవాడ నగరపాలక సంస్థ 6వ డివిజన్ చుట్టుగుంట లైన్స్‌క్లబ్ రోడ్డు నందు నిర్మించుచున్న వాటర్ ట్యాంక్ నిర్మాణం సగంలో ఆగిపోయి ఉన్నది. ఆ ప్రాంత వాసులు మంచినీటికి □బ్బందులు పడుతున్నారు. ఆ ట్యాంక్ నిర్మాణం పూర్తి అయితే చుట్టు ప్రక్కల ప్రాంతం వారికి మంచినీటి కొరత తీరుతుంది దీనిని దృష్టిలో ఉంచుకొని పనులను వేగవంతం చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

కౌన్సిల్ వారి తీర్మానము నెం.211, తేది 08.08.14 నందు ఆఫీసు రిమార్కులతో తదుపరి సమావేశము నందుంచవలసినదిగా తీర్మానించడమైనది.

6వ డివిజను నందు గతంలో యున్న పాత వాటర్‌ట్యాంక్ కొండ పై భాగమున యున్నప్పుడు ఆట్యాంక్ పై కొండచరియ విరిగిపడి వాటర్ ట్యాంక్ ధ్వంసమయినందున 16 యమ్.జి.డి నుండి వచ్చే మెయిన్ నుండి 6వ వార్డునకు డైరెక్ట్ పంపింగ్ ద్వారా యిచ్చుట జరుగుచున్నది.

13వ ఫైనాన్స్ నందు 750 కెయల్ లీటర్ల కెపాసిటి గల రిజర్వాయరును 128.90 లక్షలతో మంజూరు కాబడి యిప్పటి వరకు 80% పనిపూర్తి అయినది. ట్యాంక్ టాప్‌డూమ్, పైపు లైనులు ఇంటర్ కనెక్షన్‌లు చేయవలసియున్నది. మిగిలిన పనిని మార్చి-2015 కు పూర్తి చేయుట జరుగునని సమాచార నిమిత్తము కౌన్సిలు వారి ముందుంచడమైనది. (C.R.No.211/Aug.2014)

260/560- శ్రీముప్పా వెంకటేశ్వరరావు, 42వ డివిజను కార్పోరేటరు గారు తన ప్రతిపాదనలో 42వ డివిజనులోని జంధ్యాల దక్షిణామూర్తి స్కూలు మొత్తము 1/2 ఎకరము కలదు. దానిని సుమధుర కళానికేతను వారు వారి కార్యకలాపములు నిర్వహించుటకు 250 చ.గ.ల స్థలమును పాత అధికారులు ఇచ్చియున్నారని తెలిసినది. ఆ స్థలము మా రోడ్డులో ఉన్న ఏకైక కమర్షియల్ స్థలము. అటువంటి వాటిలో వార్డు ప్రజలు చిన్న చిన్న పెళ్లిలు, ఫంక్షన్‌లు చేసుకొనుచున్నారు. కావున ఆ స్థలమును ఎవ్వరికి ఇవ్వకుండా మరియు ఇచ్చిన వారికి కూడా రద్దు చేయవలసినదిగా ప్రతిపాదించియున్నారు.

అందుపై పాత రికార్డులు పరిశీలించగా కౌన్సిలు తీర్మానము నెంబరు: 443/2010, తేది: 04-08-2010 గల తీర్మానములో 200 నుండి 300 గజముల స్థలము మిని థియేటరు నిర్మాణము కొరకు సుమధుర కళానికేతన్ ప్రెసిడెంటు కోరిన మేరకు సదరు విస్తీర్ణము జంధ్యాల దక్షిణామూర్తి మునిసిపల్ స్కూలు ఆవరణలో పశ్చిమ భాగమున కొన్ని నిబంధనలకు లోబడి కేటాయించుటకు తీర్మానించియున్నారు. తదుపరి గ్రౌండు మీద పరిశీలించగా సదరు ఆవరణ యందు ఎటువంటి నిర్మాణమును ఇప్పటి వరకు చేసియుండలేదు.

కావున ప్రస్తుతము 42వ డివిజను కార్పొరేటరు శ్రీ ముప్పా వెంకటేశ్వరరావు గారి ప్రతిపాదన మేరకు గతములోని కౌన్సిలు తీర్మానమును రద్దుపరచి పూర్వము ఉన్న మాదిరిగానే స్థలమును ఉంచుటకు సిఫారసు చేస్తూ కౌన్సిలు వారి ఆమోదము కొరకు ఉంచడమైనది.
(ఆర్.సి.జి1-145463/2010) (C.R.No.443/Aug.2010)

261/561- విజయవాడ నగరపాలక సంస్థ 47వ డివిజన్ నందు వర్షపు నీరు అధికముగా నిలిచిపోవడం వలన ప్రజలకు తీవ్ర అంతరాయం కలుగుతుంది. అందుకుగాను సత్యనారాయణపురం నందు పిట్లు నిర్మాణం జరపాల్సిందిగా ప్రతిపాదించియున్నారు.

కౌన్సిల్ వారి తీర్మానము నెం.216, తేది 07.08.14 నందు ఆఫీసు రిమార్కులతో తదుపరి సమావేశము నందు ఉంచవలసినదిగా తీర్మానంచియున్నారు. సదరు ప్రతిపాదించిన పిట్లు నిర్మించి అండర్ గ్రౌండ్ మ్యాన్‌హోల్సునకు అనుసంధానము చేసినచో యు.జి.డి. పైపులైన్లు మట్టితో నిండిపోయి యు.జి.డి. వ్యవస్థ దెబ్బతినును. కావున వర్షపునీరు తొలగించుటకు సైడు డ్రైన్‌లు నిర్మించవలసియున్నది. సదరు విషయము కౌన్సిల్ పరిశీలన కొరకు, కౌన్సిల్ వారి ముందుంచడమైనది. (C.R.No.216/Aug.2014)

262/562- 37వ డివిజన్ కార్పొరేటరు శ్రీమతి జి. అదిలక్ష్మీ గారు, 37వ డివిజన్ గొల్లంపాలెం గట్టు, క్వారీ కొండ భాగంలో ప్రమాదకరంగా వున్న కొండ రాళ్ళను, చెట్లను తొలగించవలసిందిగా ప్రజల ప్రాణాలను, ఇళ్ళను కాపాడవలసినదిగా కోరుతూ ప్రతిపాదించినారు.

కౌన్సిల్ తీర్మానం నెం.229, తేది. 07.08.14లో ఆఫీసు రిమార్కులు కోరడమైనదిగా తీర్మానించారు.

37వ డివిజన్‌లోని గోల్లపాలెం కొండ రెవేన్యూ డిపార్టుమెంట్ వారికి చెందినందున ప్రమాదకరంగా వున్న కొండరాళ్లును, చెట్లును తోలిగించుటకు ఫారెస్టు మరియు రెవెన్యూ డిపార్టుమెంటు వారి అమోదం పొందవలసివున్నది కావున కౌన్సిల్ వారికి సమాచారం కొరకు విశదంగా సమర్పించడమైనది. (C.R.No.229/Aug.2014)

